ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార  నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము,  మార్చి 1,  2006

12 వ శా.స. VI  స. వాల్యూం -- II నంబరు --5

శక సంవత్సరము - 1927,  ఫాల్గుణం - 10

**WEDNESDAY, THE 1st MARCH, 2006**

**12 L.A.  VI S. VOL-- II No. - 5**

**10 - Phalgun , 1927 - S.E.**

#


శాసనసభ  సచివాలయము

పబ్లిక్  గార్డెన్స్

హైదరాబాదు  -  500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము ః పదకొండవరోజు )**

**బుధవారము, మార్చి 1, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

3. సభా కార్యక్రమము

4. తీర్మానము

తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురి గౌ.సభ్యుల సస్పెన్షన్ గురించి

5. 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఆరవరోజు (ఆఖరిరోజు)చర్చ

(కొనసాగింపు)

(ఆర్థిక మంత్రి గారి సమాధానము)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received the following Adjournment Motions today:

1. Adjournment Motion given notice of by Sri Ch. Ayyannapatrudu garu and others regarding gross violation of code of conduct and large scale misuse of Government machinery leading to the cancellation of Visakha-I by-election is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding revival of closed and sick industries in public sector in the Telangana region is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding indifference of .T. representatives in the context of support extended by the Girijan Advisory Board to the submergence of Scheduled areas under Polavaram Project is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Ch. Venkat Reddy garu and others regarding measures to be taken for the welfare of farmers in the context of loss sustained by the farmers on account of Mahico B.T. Seeds in Warangal District is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding cancellation of Visakha-I by-election because of violation of code of conduct and misuse of official machinery is disallowed.

6. Adjournment Motion given notice of by Sri K. Ramulu garu regarding shifting of irumala Engineering College to Metpally or establishing New Engineering College of JNTU at Metpally along with Pulivendula is disallowed.

(తెలుగుదేశం, సి.పి.ఐ, సి.పి.ఐ.(ఎమ్), టి.ఆర్.ఎస్., బి.జె.పి.లకు చెందిన గౌరవసభ్యులు తమతమ స్థానాలనుండి లేచి వాయిదా తీర్మానాలలో ఇచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ చర్చకు తీసుకోవాలని పట్టుపట్టసాగారు.)

(ఈ దశలో తెలుగు దేశం, సి. పి.ఐ., సి.పి.ఐ.(ఎమ్), టి.ఆర్.ఎస్., బి.జె.పి.లకు చెందినగౌరవ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించారు.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః గిరిజన సలహా మండలి ఏమి చేస్తోంది సార్?.......

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః సార్, వరంగల్ జిల్లాలో మహికో కంపెనీ వారు కల్తీ బి టి విత్తనాలు అమ్ముతున్నారు.......

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, వెంకట రెడ్డి గారూ, అయ్యన్నపాత్రుడు గారూ, విజయరామారావు గారూ, రాములు గారూ, కిషన్ రెడ్డి గారూ...... ఈ రోజు బడ్జెట్ రిప్లై వుంది. బడ్జెట్ రిప్లైలో చాలా అంశాలు కవర్ అవుతాయి. ఎందుకంటే ఐదు రోజులపాటు బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ రోజు రిప్లై

వుంది కాబట్టి అందులో అన్ని అంశాలు కవర్ అవుతాయి. ఒకవేళ కవర్ కాకపోతే you can seek clarifications. మీరు ఆర్థిక మంత్రి గారి రిప్లై కొరకు వేచి చూడండి. ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ రిప్లై మీరు వినండి. Most of them are reflected in the Budget. మీ సమయాన్ని అప్పుడు వినియోగించండి. మీరు లేవనెత్తే అన్ని విషయాలకు వారు సమాధానం చెబుతారు. ఆర్థిక మంత్రి గారి రిప్లై కోసం వేచి చూడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా......................... అంతరాయం .........

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "చేయాలి.... చేయాలి.... ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి"..... అంటూగట్టిగా నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు రియాక్ట్ అవుతున్నారు. దానిపై గవర్నమెంట్ రియాక్షన్ ఏమిటో తెలుసుకోండి. గవర్నమెంట్ రియాక్షన్ ఏమిటో కూడా మీకు అవసరం లేదా? No placards.

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు" ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలి" అంటూ నినాదాలు చేస్తూనే వున్నారు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, వారు ఏ మాట కూడా వినడానికి తయారుగా లేరు. మాకు తమరు ఇచ్చిన ఆదేశాన్ని కూడా పాటించేందుకు తయారుగా లేరు. వారికి కావలసింది ముఖ్యమంత్రి గారు రాజీనామా చేయాలి. 40 మందితో వున్న వాళ్లు వచ్చి రాజ్యం ఏలాలి. ఇంతకంటే రెండో మాట లేదు. లోకం ఏమనుకుంటుందన్న బిడియం కూడా లేదు. తమరికి నేను మనవి చేసేది మామూలుగా ఈ రోజు షెడ్యూల్ ప్రకారం వున్న బిజినెస్ అయిపోయిన తరువాత మీరు అనుమతిస్తే. ఇ సి నిర్ణయంపై ఇక్కడ చర్చ చేయవచ్చా లేదా అనే దానిలోకి నేను వెళ్లడం లేదు.

ఉ.8.40

ఈవిషయాన్ని తమరు ఈ సభలో చర్చించాలనుకుంటే, మీరు నిర్ణయిస్తే ఈనాటి ప్రభుత్వ రెగ్యులర్ బిజినెస్ అయిపోయిన తర్వాత , బడ్జెటుపై జరిగిన చర్చకు రిప్లై అయిపోయిన తర్వాత ఏ క్షణంలో మీరు చర్చ చేపట్టినా, ఏ రూపంలో చర్చ పెట్టినా ప్రభుత్వం తయారుగా వుంది. మాకెటువంటి అభ్యంతరమూ లేదు. వారికి సభా కార్యక్రమాలను నిరోధించాలనివుంటే దానికి చెప్పగలిగిందేమీ లేదు. నిన్నటి రోజున ముగింపు చేయవలసిన వారు ఆఖరి నిముషంలో వెళ్లిపోయారు, ఈరోజు వచ్చీ రాగానే సభా కార్యక్రమాలకు అడ్డు తగల డమే పనిగా పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. ఇది మర్యాద కాదు. సభా గౌరవానికి భంగం కల్గిస్తున్నారు. నేను తమరిని అర్థిస్తున్నాను, కంట్రోల్ చేయడానికి మీరు ప్రయత్నం చేయండి, లేని పక్షంలో ఏమి చేయాలో కూడా మమ్ములను ఆదేశిస్తే ఆ ప్రకారమే వ్యవహరిస్తాం .

(ఈదశలో సిపిఐ మరియు సిపిఎం సభ్యులు శ్రీ జె. రంగారెడ్డి, శ్రీ సున్నం రాజయ్య తదితరులు –లిఫ్ట్ పనులు పూర్తి చేయాలి, డ్యాము పనులు ఆపాలి, గిరిజనులను ముంచొద్దు, రాజ్యాంగాన్ని ఉల్లంఘించవద్దు – అని వ్రాసి వున్న ప్లకార్డులను పట్టుకుని ఆ నినాదాలను చేస్తూ పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు. )

MR. SPEAKER : The House is adjourned for ten minutes.

**(The House then adjourned at 8.41 a.m. for ten minutes. )**

(విరామనంతరం సభ తిరిగి ఉదయం 10 గం .14 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ సార్ అంటూ అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: All the questions are postponed to the later date. SNQs are postponed for tomorrow. All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

"A copy in each of the Notifications issued in G.O.Ms.No.416, Agriculture and Co-operation (Co.op.IV), dated 9th November, 2005 and G.O.Ms.No.s521 and 522, Agriculture and Co-operation (Co.op.IV) dated 28th December, 2005 as required under Section 130 (2) of Andhra Pradesh Co-operation Societies Act, 1964.

(Interruptions)

## సభా కార్యక్రమము

If you don't want to wind-up, then I will ask the Minister for Finance to give his reply on the Budget.

ఇప్పుడు బడ్జెట్ పైన వైండింగ్ అప్ ఉంటుంది. దాని తరువాత మినిస్టర్‌గారి రిప్లయ్ ఉంటుంది. మీ తరఫున(తెలుగుదేశం పార్టీనుద్దేశించి ) ఎవరు చేస్తారు?

(అంతరాయం )

అయిదు రోజులపాటు చర్చ జరిగింది. ఈ రోజు వైండింగ్ అప్ మీద మీరే మాట్లాడుతారు. ఆ తరవాత మినిస్టర్‌గారి రిప్లయ్ ఉంటుంది.

(తెలుగుదేశం పక్షం నుండి తీవ్ర అంతరాయం )

డా.ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు ): సార్, ప్రతి సంవత్సరం ....

మిస్టర్ స్పీకర్ : బడ్జెట్‌పైన వైండింగ్ అప్ ఉంటుంది. అది కూడా మీ పార్టీయే చేయాలి. మేయిన్ అపోజిషన్‌గా మీరు వైండింగ్ అప్ చేయాలి. కాబట్టి మీరు మాట్లాడండి. ఆ తరువాత రిప్లయ్ ఉంటుంది. ఆ తరువాత ఎన్నికలపైన చర్చ కొనసాగుతుంది. అప్పుడు మీరు మాట్లాడవచ్చు.

(అంతరాయం )

బడ్జెట్ పైన మీరే ముగింపు ఉపన్యాసం చేయాలి. ఆ తరువాత రిప్లయ్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఆ తరువాత షార్ట్ డిస్కషన్.

(అంతరాయం )

It is not good. మీరు ఒకవేళ వైండింగ్ అప్ చేయకపోతే, then the Minister will reply.

(తెలుగుదేశం నుండి తీవ్ర అంతరాయం )

ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మీరు ముగింపు ఉపన్యాసం చేసే అవకాశం ఉంది. మీరు దానిని ఉపయోగించుకోండి. అందులో మాట్లాడండి. This is not good. I have made it very clear. It is not tolerable. We have to go along with the business.

(అంతరాయం )

these are all the constitutional obligations. రాజ్యాంగపరమైన అవసరాలున్నాయి. ప్రధాన ప్రతిపక్షంగా ముగింపు చేయాలి మీరు. We have to go by the business.

(అంతరాయం )

డా.ఎన్. జనార్ధనరెడ్డి : సార్, నాకు మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీరే initiate చేసి, మీరే ఎట్లా ముగింపు ఉపన్యాసం ఇస్తారు? రెండూ ఎట్లా చేస్తారు? You have to give opportunity to other members also.

(అంతరాయం )

Now, reply by the Minister for Finance.

(అంతరాయం )

మీరు వైండింగ్ అప్ చేయండి. మినిస్టర్‌గారు దాని తరువాత రిప్లయ్ ఇస్తారు.

(అంతరాయం )

మీరు చేయడం లేదు కాబట్టి, then I will ask the Minister to give reply.

(విశాఖ ఎన్నిక మీద చర్చ జరగాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి నినాదాలివ్వసాగారు )

అయిదు రోజుల చర్చ జరిగిన తరువాత ముగింపు ఉపన్యాసం మీదే. అదే విధంగా రిప్లయ్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. That has to be completed.

(అంతరాయం )

మీరు అడిగిన అన్ని అంశాలకు రిప్లయ్ వస్తుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బడ్జెట్ మీద 13 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నుండి జనార్ధనరెడ్డిగారు .......

(విశాఖ ఎన్నిక మీద చర్చ జరగాలంటూ వెల్ దగ్గర నిలబడిన తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఇంకా నినాదాలిస్తూ, అంతరాయం కల్గించసాగారు)

MR.SPEAKER: I have made it very clear. అయిదు రోజుల తరువాత ప్రభుత్వం సమాధానం ఇస్తోంది. నేను ఇందాకే చెప్పాను వైండింగ్ అప్ చేయమని. మీరు ఆ అవకాశం ఉపయోగించుకోలేదు. This is not proper.

(విశాఖ ఎన్నిక మీద చర్చ జరగాలంటూ గౌ.సభ్యులు ఇంకా నినాదాలిస్తూనే ఉన్నారు )

ప్రభుత్వం రిప్లయ్ ఇవ్వకూడదంటే ఎట్లా? మీకు ముగింపు ఉపన్యాసానికి అవకాశం ఇచ్చాను. I request you to please resume your seats.

(అంతరాయం )

Yes Minister garu, you can go ahead.

(అంతరాయం )

otherwise, I have to name the members who are disrupting the proceedings.

## తీర్మానము

## తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురి గౌ.సభ్యుల సస్పెన్షన్ గురించి

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇటువంటి వాతావరణం చూసి, విధి లేక తప్పనిసరి పరిస్థితుల్లో ~~ఈ~~ తీర్మానాన్ని మూవ్ చేయవలసి వస్తోంది. ఇటువంటి వాతావరణాన్ని మేము ఎప్పుడూ కోరుకోలేదు. సంతోషకరమైనది కూడా కాదు. నిన్న కూడా చర్చను 15 నిమిషాల్లో ముగించమని చెప్పితే, చేస్తామని అంగీకరించి, మాట్లాడేదానికి ఏమి లేని కారణంగా అన్ని మర్యాదలు అతిక్రమించి, ~~ఈ~~ విధంగా సభను స్థంభింప చేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఉ. 10.20

Mr. Speaker, Sir, as per sub rule 2 of Rule 300 of the Rules of Procedure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for two days.

S/Sri/Smt. N. Amarnatha Reddy, Padala Aruna, K. Atchannaidu, Ch. Ayyannapatrudu, Ramesh Babu, R.P. Bhanj Deo, T.Devender Goud, M. Govinda Reddy, B.C. Govindappa, N> Janardhan Reddy, G. Jayalakshmamma, T. Jayaprakash, K. Jogulu, K. Kala Venkatarao, P. Keshav, L. Lalitha Kumari, A.S. Manohar, S. Maruthi, K. Mohana Rao, P. Narayanaswami Naidu, V. Narender Reddy, D. Narendra Kumar, Ch. Rajeshwar Rao, Y. Ramakrishnudu, P. Ranganayakulu, Ch. Satyanarayana Murthy, . Sayanna, A. Sridevi, P. Sujatha, G. Syam Sunder Sivaji and D. Uma Maheswara Rao.

MR.SPEAKER: Motion moved. The question is

"that as per sub rule 2 of Rule 300 of the Rules of Procedure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly, the following Members be suspended from the service of the House for two days".

S/Sri/Smt. N. Amarnatha Reddy, Padala Aruna, K. Atchannaidu, Ch. Ayyannapatrudu, Ramesh Babu, R.P. Bhanj Deo, T.Devender Goud, M. Govinda Reddy, B.C. Govindappa, N> Janardhan Reddy, G. Jayalakshmamma, T. Jayaprakash, K. Jogulu, K. Kala Venkatarao, P. Keshav, L. Lalitha Kumari, A.S. Manohar, S. Maruthi, K. Mohana Rao, P. Narayanaswami Naidu, V. Narender Reddy, D. Narendra Kumar, Ch. Rajeshwar Rao, Y. Ramakrishnudu, P. Ranganayakulu, Ch. Satyanarayana Murthy, . Sayanna, A. Sridevi, P. Sujatha, G. Syam Sunder Sivaji and D. Uma Maheswara Rao.

(Pause)

Motion was adopted and the suspended Members are requested to leave the House.

(ఇంటరప్షన్స్)

## 2006-07 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఆరవరోజు (ఆఖరిరోజు)చర్చ (కొనసాగింపు)

**(ఆర్థిక మంత్రి గారి సమాధానము)**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 2006-07 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదన ఫిబ్రవరి, 20వ తేదీన తమరి అనుమతితో శాసన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగింది. దీనిపై 13 మంది సభ్యులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ వైపు నుండి డా.ఎన్. జనార్ధన రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ వైపు నుండి శ్రీ ఎన్. మనోహర్ గారు, శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి గారు, శ్రీ యు. పురుషోత్తం రెడ్డి గారు, శ్రీ పి. జనార్ధన రెడ్డి గారు, టి.ఆర్.ఎస్ పార్టీ నుండి శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి గారు, సి.పి.యం పార్టీ నుండి శ్రీ నోముల నర్సింహయ్య గారు, సి.పి.ఐ పార్టీ నుండి శ్రీ చాడా వెంకటరెడ్డి గారు, బి.జె.పి నుండి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, యం.ఐ.యం పార్టీ నుండి శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు, జనతా పార్టీ నుండి శ్రీ కొమిరెడ్డి రాములు గారు, సామాజ్‌వాది పార్టీ నుండి శ్రీమతి డి.కె. అరుణ గారు, స్వతంత్ర సభ్యులు శ్రీ జె. కృష్ణారావు గారు మాట్లాడారు. సాంప్రదాయబద్ధంగా చూస్తే, చర్చను వైండింగ్ అప్ చేసేటప్పుడు మరలా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ వారు మాట్లాడాలి. నిన్న వైండింగ్ అప్ చేయమంటే, ఇవ్వాళ కాదు, మాకు రేపు ఇవ్వండి అంటే తమరు అంగీకరించడం జరిగింది. ఈరోజు వారు మాట్లాడిన తరువాత నేను జవాబు చెప్పాలి. బహుశ నేను ఊహించింది ఏమిటంటే, 2006-07 బడ్జెట్ పైన మాట్లాడడానికి వారి దగ్గర సమాచారం లేనట్లు ఉంది. మాట్లాడింది కూడా సబ్‌స్టాన్స్ ఉండి మాట్లాడలేదు. ఏదో మాట్లాడాలి కాబట్టి మాట్లాడారు. దాంట్లో సారాంశం కాని సత్తా కాని ఏమి లేవు. ఇవ్వాళ కనీసం వైండింగ్ అప్ చేస్తారనుకున్నాము. కొత్త ఆలోచనలు అందిస్తారనుకున్నాము, సూచనలు ఏవైనా చేస్తారనుకున్నాము. ఈ బడ్జెట్ ఈ విధంగా ఉంది, ఈ దశలో జరగాలని ఆశిస్తున్నాము అని చెబుతారనుకున్నాము. దురదృష్టం ఏమిటంటే, విశాఖపట్నం .1 శాసనసభకు జరిగిన ఎన్నికలను, ఎన్నికల సంఘం పరిశీలకులు వచ్చి చూచి, మార్చి 25 వ తేదీకి తిరిగి ఎన్నిక జరిపించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఎన్నికల కమీషన్ పరిధిని కాని, వారికి ఉన్నటువంటి అధికారాలను గురించి ఈ సభలో చర్చించే ప్రయత్నం చేయడం లేదు. బహుశ అది మర్యాదపూర్వకం కాదని నేను అనుకుంటున్నాను. ఎన్నికల సంస్కరణల గురించి మరొక దాని గురించి మాట్లాడడానికి మా ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని ఇదివరకు ఒకసారి చెప్పాను. ఈరోజు కూడా వారు (తెలుగుదేశం పార్టీ సభ్యులు)

అడ్జర్న్‌మెంట్ మోషన్ మోషన్ ఇచ్చారు. బడ్జెట్ మీద రిప్లై అయిన తరువాత, తమరి అనుమతితో ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ రకమైన చర్చ పెట్టినా సరే మేము సిద్ధంగా ఉన్నాము. విశాఖపట్నం.1 ఎన్నికలు ఎలా జరిగాయి, మంచి చెడు ఏమిటి అవన్నీ మాట్లాడడానికి మాకు అభ్యంతరం లేదని చెప్పాము. మిగతా పార్టీలు కూడా అంగీకరించాయి. అది వాళ్లకు ఇష్టం లేదు. దీనికి కారణం ఒక్కటే! విశాఖపట్నం.1 లో చేసినటువంటి అక్రమాలు, చిట్ట చివర చర్చ జరిగితే బయటకు వస్తుందనే భయం తప్ప మరొకటి కాదు. లేకపోతే, సభలో ఇదేమి ప్రవర్తన?

ఉ 10.30

9 సంవత్సరాలు పరిపాలన చేసిన పరిపాలనా అనుభవం కలిగిన వారు. వారి పార్టీ నాయకులు నిన్నే, మొన్నే చెప్పారు. మా బాబు గారు దేశం మొత్తం కూడా మళ్లీ ఒకసారి చక్రం తిప్పబోతున్నాడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోంది అని. పాపం చక్రం తిప్పబోతున్నాడట. ఇదివరకు తిప్పాడు. ఏమి జరిగిందో చూశాము. మళ్లీ తిప్పే అవకాశం వస్తే ఒక ఆంధ్రుడు ఒక యువకుడు దేశ రాజకీయాలలో ----

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) :- చక్రం తిప్పినప్పుడు మీరు రెండు సార్లు కలసి ఉన్నారు. అప్పుడు.

శ్రీ కె. రోశయ్య:- బహుశా కిషన్ రెడ్డి గారు యువకుడైనా కూడా కొంచెం జ్ఞాపక శక్తి పెంచుకోవాలి. మీతో కొన్నాళ్లు తిప్పాడు. మాతో కొన్నాళ్లు తిప్పాడు. ఎప్పుడు ఎవరితో కలసి తిప్పాలనుకుంటే అటు తిప్పే అవకాశవాది అనే కదా, మీ మాట. వారు చక్రం తిప్పితే ఈ దేశ రాజకీయాలలో చక్రం కాదు - ఒకనాడు బహుశా బిల్‌క్లింటన్ ఇక్కడికి వచ్చిన సందర్భంలో కాబోలు క్లింటన్ మాట్లాడుతూ ఒక మాట అన్నారట. బాబూ నీవు రాష్ట్రానికే పరిమితం కావడం ఇష్టం లేదు. టోని బ్లెయిర్ అమెరికా తరఫున నేను, నీవు మనం ముగ్గురమూ కలసి ప్రపంచం ఏలాలని. నేను సంతోష పడ్డాను. అంత ప్రతిభ మన రాష్ట్రంలోని తెలుగుబిడ్డకు ప్రపంచంలోనే చక్రం తిప్పే అవకాశం వస్తే ఇంతకంటే ఏం కావాలి. పార్టీ రీత్యా వారు తెలుగు దేశం, నేను కాంగ్రెస్ అది వేరే విషయం కానీ తెలుగు వాడు ప్రపంచ రాజకీయాలను శాసించే స్థితికి పెరగడం చూసి సంతోష పడతాను తప్ప ఈర్ష్య పడేవారం కాదు. ఏడ్చేవాళ్లం అంతకంటే కాదు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్ ):- చంద్రబాబును వీరు పొగుడుతున్నారా? క్రిటిసైజ్ చేస్తున్నారా?

శ్రీ కె. రోశయ్య:- కానీ అధ్యక్షా, మన శాసన సభ సమావేశాలు ప్రారంభం అయిన తరువాత ఒకానొక సందర్భంలో ప్రతిపక్ష నాయకులు విశాఖపట్నంలో కాంగ్రెస్ పార్టీ డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెడుతోంది అని చాలా ఆవేదనాపూరితంగా ఉదయం పూట మాట్లాడారు. బహుశా అదే సాయంకాలం మీరు పంపించిన సంచులు అన్నీ కూడా పదివేలు, ఇరవై వేలు, లక్షా, కాదు ఏడున్నర లక్షల రూపాయలు పట్టుకున్నారు. ఇవన్ని మీడియా ప్రసారం చేశాయి.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : What is this Sir? It is not at all concerned with Budget. We want reply on the budget.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– సర్.

SRI K. ROSAIAH: Sorry. I am not yielding. You had your enough of styles. అన్నీ విన్న తరువాత మాట్లాడుదురు. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– బి.ఏ.సి లో జరిగింది చెబుతున్నారు.

MR.SPEAKER: What has led for their suspension is being informed by him.

శ్రీ కె.. రోశయ్య:– కిషన్ రెడ్డి గారూ దయచేసి నేను మాట్లాడిన తరువాత ఏమైనా ఉంటే మీరు మాట్లాడుదురు.

మిస్టర్ స్పీకర్:– క్లారిఫికేషన్స్‌లో మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– బి.ఏ.సి లో మాట్లాడిన మాట చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– అది నిర్ణయం చేశాము. క్లారిఫిక్టేషన్స్‌లో you will get an opportunity.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– బి.ఏ.సి లో విశాఖపట్నం పైన చర్చిస్తాము అన్నప్పుడు మీరు చర్చ చేద్దాము అన్నప్పుడు అది ఇప్పుడు ఇక్కడ మాట్లాడడం సమంజసమా? విశాఖపట్నం గురించి ఇప్పుడెందుకు సర్?

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– కిషన్ రెడ్డి గారూ వారు బయటకు వెళుతూ, వెళుతూ నిన్ను ఇక్కడ కూర్చోబెట్టారా? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– బిఏసిలో మాట చెబుతున్నారని చెబుతున్నాను.

MR.SPEAKER: After the reply by the Minister for Finance, everybody will be given an opportunity to seek clarifications. క్లారిఫికేషన్స్‌లో మీరు మాట్లాడండి. ఆ అంశాన్ని పూర్తిగా మాట్లాడే అవకాశం ఉంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ఒక్క నిముషం సర్.

SRI AKBARUDDIN OWAISI: Is it necessary to seek clarifications on this also.

శ్రీ కె. రోశయ్య:– బహుశా కిషన్ రెడ్డి గారు ––

SRI AKBARUDDIN OWAISI: Then we may also be given an opportunity to seek clarifcation.

శ్రీ కె. రోశయ్య:- కిషన్ రెడ్డి గారికి నేను ఏదో బిఏసిలో మాట్లాడినది ఇక్కడ చెప్పాను అన్న భావం కలిగినట్లు ఉంది. నేను ఎక్కడా అని చెప్పలేదు. వారు ఆవేదనా పూరితంగా మాట్లాడారు. గుండెలు బాదుకుంటూ డబ్బు పంపిణీయా, ఈ ఎన్నికలు ఏమిటీ అంటే నేను కూడా నిజంగా అనుకున్నాను. చాలా బుద్ధిమంతుడు. ఆయన ఎప్పుడూ వాడినట్లు లేదు అన్న భావన కలిగింది. ఆ సాయంకాలం వార్తలు వచ్చాయి. రు.7.50 లక్షలు, ఫారిన్ మద్యం దొరికి చాలా గందరగోళం అయింది. నేను ఆ వివరాలలోకి వెళ్లడం లేదు. కాంగ్రెస్ తరఫున పని చేస్తున్న వారిలో ఒకాయన దగ్గర రు.7500 లో లేక 7200 లో దొరికింది. అది లెక్కలు చూపించారట. నేను మెరిట్స్ డీ మెరిట్స్ కాదు. నా పాయింట్ ఒక్కటే.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- రివాల్వర్స్ పెట్టారు.

శ్రీ కె. రోశయ్య:- కిషన్ రెడ్డి గారు ఇది పద్ధతి కాదు. మీరు మాట్లాడినప్పుడు నేను ఇంటరప్ట్ చేయలేదు. నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. నేను వద్దనను. ఏదైనా సందర్భం ఉండాలి. ఇలా ప్రతి నిముషానికి లేచి అడ్డు తగలడం మీలాంటి యువకులు ఇంకా భవిష్యత్తు బాగా ఉండాలని కోరుతున్నవాడిగా నేను హితవు చెబుతున్నాను. మంచి పద్ధతి కాదు.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారి రిప్లయ్ అయిన తరువాత time will be given to seek clarification. వారు మాట్లాడిన తరువాత you can seek clarification. We have already decided certain issues during the course of the Floor Leaders meeting. You are well aware of the rules of procedure of this House.

శ్రీ కె. రోశయ్య:- ఈ రోజు సభ సమావేశం కాగానే మామూలుగా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇవ్వడం జరిగింది. తమరు డిజలౌ చేశారు. నేను గవర్నమెంట్ వైపు నుంచి సభా నాయకులతో మాట్లాడిన తరువాత కూడా వారు చెప్పారు. నేను ఒక మాట చెప్పాను సభకు. ఈ చర్చ మనం ముగింపు చేసుకుందాము. మీరు కన్‌క్లూడ్ చేయండి. రిప్లయ్ నేను చెబుతాను. ఇది అయిపోయిన తరువాత స్పీకర్‌గా తమరు ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు ఏ సమయాన్ని నిర్దేశిస్తే ఆ సమయంలో చర్చించుకుందాము తప్పు ఏమీ లేదు అన్న మాట కూడా మేము అంగీకరిస్తాము అన్న మాట కూడా పెడచెవిన పెట్టి అది ఏదీ కాదని చెప్పి ఎంత ప్రయత్నం చేసినా వారి ధోరణిలో మార్పు లేదు. వారి ధోరణి అలాగే ఉంది. ఈ రాష్ట్ర ప్రగతి విషయంలో విభిన్న మైన ఆలోచనలు కలిగినటువంటి వారు మాట్లాడిన మాటలు వీటిని గురించి చర్చించుకోవడం సభలో ఇవన్నీ కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత అయిదు రోజులు చర్చ జరగడం ఆరవ రోజు రిప్లయ్ జరగడం కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్‌ను కూడా విస్మరించి అబ్బే ఇవేమీ కాదు మేము చెప్పిన మాటలనే మాట్లాడాలన్న ధోరణిలో రావడం చాలా విచారకరమైన విషయం. కాబట్టి మేము చెప్పినదే వేదం అదే ధోరణిలో రావడం చాలా విచారకరమైన మాట. వారి వెనుక అంతా యువకులు వారు ముందుకు పరుగెత్తుకుంటూ వస్తుంటే చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడు రాజకీయాలలో మంచి పాత్ర నిర్వహించిన మనిషి, అనుభవం కలిగిన వారుగా వారికి సర్ది చెప్పి మీరు వెనుకకు రండి అని, ఇది

పద్ధతి కాదని చెబుతారేమో అనుకున్నాను. వారు అలా కాకుండా ముందు కూర్చుని ఇలా ఇలా అని చూపిస్తున్నారు. ఇది పద్ధతి కాదు. మా ప్రభుత్వం రాజశేఖర రెడ్డి గారి నాయకత్వాన 14 మే 2004 న బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి ఈ రాష్ట్రంలో కొన్ని ప్రాధాన్యతలు ఇచ్చి కొన్ని కార్యక్రమురాలు చేపట్టాము. ప్రాధాన్యతలు అందరికీ ఉంటాయి. ఏ రాజకీయ పార్టీకి ఉండే ఆలోచనలు వారికి ఉంటాయి. అందరి లక్ష్యం కూడా రాష్ట్రాభివృద్ధే. కానీ అభివృద్ధి సాధించుకునే దానికి మనం అనుసరించే పద్ధతులు, భిన్నమైన మార్గాలు ఉంటాయి. కాకపోతే ఒక్కక్కరి ధోరణి ఒక రకంగా, ఒక్కక్కరి ఆలోచన ఒక రకంగా ఉంటుంది. మన సమాజంలో ఇక్కడ ఉన్న వారిలో అందరికీ కూడా జిహ్వకో రుచి ఉంటుంది. ఒకరికి తీపి ఇష్టం. మరొకరికి వగరు, కారం, పులుసు ఇలా ఇష్టాలు రకరకాలుగా ఉంటాయి. రాజకీయ పార్టీలలో కూడా అలాగే ఉంటాయి. మా ప్రభుత్వం రాజశే రరెడ్డి గారి నాయకత్వం చేపట్టిన దగ్గర నుంచి ఎన్నికల ముందు ఏ మాటలు చెబుతూ వచ్చామో వాటిని తుచ తప్పకుండా అమలు చేసే దిశలో స్థిర సంకల్పంతో ఆరు నూరైనా, నూరు ఆరైనా ఏ మాటైతే భావించామో ప్రజలకు చెప్పి ప్రజల విశ్వాసం పొందామో, ఆ విశ్వాసానికి తగినట్లుగా వ్యవహరించాలని భావించి కొన్ని చర్యలు తీసుకున్నాము.

ఉ.10.40

ఏ రాష్ట్ర ప్రగతికి అయినా ఆర్థిక రంగం సవ్యంగా ఉండాలి. ఆర్థిక రంగం ఛిన్నాభిన్నంగా ఉంటే మన కుటుంబాలు, ప్రభుత్వాలు, సంస్థలు, వ్యవస్థలు ఏవి కూడా సక్రమంగా నడువవని తమకు తెలుసు, అందరికి తెలుసు. ఛిన్నాభిన్నమైన ఆర్థిక దుస్థితిని దారి తప్పిన పరిస్థితులను చక్కదిద్దాలని ఒక ధృడ సంకల్పంతో ఉన్నాము. అందువల్ల ముందు క్రమ శిక్షణ అనేది ఆర్థిక రంగం మీద ఆధారపడి ఉందని దాని మీద దృష్టి పెట్టి ఆ రంగాన్ని సరి చేయడానికి ప్రయత్నం చేశాము. తొలుత నేను కూడా అనుకున్నాము. భిన్నమైన, అనూహ్యమైన పరిస్థితులకు పోయాము. వీటిని వెనువెంటనే చక్కదిద్దగలుగుతామా? ఈ పరిస్థితులు 2004-05లోకి మార్చి నాటికి తేగలమా? దీనిని మార్చడానికి బహుశా 1,2 సంవత్సరాలు పడుతుందనుకొని భయపడ్డ రోజులు ఉన్నాయి. కాని మా నాయకులు, మా అధికార యంత్రాంగం కూడా చేసిన శ్రమ నిరంతరం పడిన కష్టం, కృషి ఫలితంగా ఆర్థికరంగంలో ఒక మంచి క్రమశిక్షణను తీసుకురాగలిగామని మాట తెలియచేయడానికి చాలా సంతోషిస్తున్నాను. ఈ దేశంలో కర్నాటక చాలా పరిపుష్టంగా ఉంది. జనాభాలో మనకంటే తక్కువ . అయినప్పటికీ రెవిన్యూ రాబడి బాగుంది. వ్యవస్థ బాగుంది. కాని మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో ఈ రోజు ఒక్క రోజు కూడా అప్పుకు వెళ్లకుండా ఉన్నాము. రిజర్వ్ బ్యాంకు వద్దకు వెళ్లలేదంటే గౌరవసభ్యులు సంతోషిస్తారని అనుకున్నాను. కాని గౌరవనీయులు నర్సింహయ్యగారు కూడా ఒక మాట అన్నారు. అప్పు తేవక పోవడం విశేషమా? అని అన్నారు. నర్సింహయ్యగారు తన స్వంతానికి అప్పు తెచ్చి ఉంటాడని అనుకోను. ఆయనకు ఉన్నది తింటాడు. ఆడంబరాలకు పోడు. నిరాడంబరంగా ఉంటాడు. గుట్టుగా, గోప్యంగా సంసారం నడుపుకుంటాడు. ఆడంబరాలకు పోయే విధంగా నేను చేయలేదు. ఇదివరకే చెప్పాను. తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకుడు బాధ్యత గల నాయకుడు ఒ.డి.కి వెళ్లలేదని, వేస్ అండ్ మీన్స్ వాడుకోలేదని రోశయ్యగారు చెబుతున్నాడని అన్నారు. అది అతని చేతకాని తనమని, రిజర్వ్ బ్యాంకు వాడుకోమని చెప్పిందని మేమలా కాదు, కంప్లీట్‌గా వాడుకున్నామని ఆయన అన్నారు. బాబు నువ్వు ఎక్కడ నుండి వచ్చావో తెలియదు. నేను పల్లెటూరి నుండి వచ్చాను. భారతదేశంలో గ్రామం అంటూ ఉంటే దానికి ఒక శ్మశాన వాటిక ఉంటుంది. ఎందుకంటే వయోవృద్ధులు అనారోగ్యంతో కాని ప్రమాదంలో కాని ఏ కారణాల వల్ల ఎవరైనా మరణించిన తరువాత శ్మశానవాటికకు ప్రావిజన్ ఉంటుంది. ప్రావిజన్ ఉంది కాబట్టి 40 ఏళ్లనాడే అక్కడ ప్రావిజన్ ఉంది కాబట్టి నేను వెళతానని ఎవడైనా అంటాడా? ఇదే

మి పద్ధతి అధ్యక్షా? రిజర్వ్ బ్యాంకు వద్దకు వెళ్లి చేయి చాచి డబ్బు తెచ్చుకోవడమంటే అది మన గౌరవాన్ని పెంచే వ్యవహారంగా అనుకోవడం లేదు. పిండి కొలది రొట్టె. మన దగ్గర ఎంత ఉంది? అభివృద్ధి చెందుతున్న మన రాష్ట్రం లాంటి రాష్ట్రాలు అప్పు తేకుండా నిర్వహించగలుగుతున్నామని మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ, ప్రభుత్వంలో ఉన్నప్పుడూ చెప్పలేదు. ఇవ్వాళ చెప్పలేదు, రేపు చెప్పను. అభివృద్ధి చెందే దేశాలు కాని రాష్ట్రంలో అప్పు తెచ్చుకొనకతప్పదు. తెచ్చిన అప్పును ఎలా ఖర్చు చేస్తున్నామనేది ప్రధానం . 1989 నుండి 94 వరకు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసింది. అప్పుడు కూడా అప్పులు తెచ్చాము. తెచ్చిన అప్పును సద్వినియోగం చేసి, ప్రతి రూపాయి ఉత్పాదకతకు దోహదపడే కార్యక్రమాలకు ఖర్చు పెట్టాము. 1990 మే 10 వ తేదిన రెండు రోజులూ మన రాష్ట్రంలో దుర్దినాలు. కోస్తా తీరం తుఫాను తాకిడికి అంతా నానా భీభత్సం అయిపోయింది. ఇరిగేషన్ సిస్టమ్ బద్దలు బద్దలుగా అయి సముద్రంలో కలిసిపోయింది. డ్రెయినేజి సిస్టమ్ కంటికి కనిపించకుండా పోయింది. రోడ్సు, కమ్యూనికేషన్సు తీవ్రంగా ఛిన్నాభిన్నం అయిపోయాయి. ఎలక్ట్రిక్ లైన్సు, టవర్సు, సబ్‌స్టేషన్సు పడిపోయాయి. వ్యవసాయం కుంటుపడిపోయింది. పండ్ల తోటలు పాడైపోయాయి. అప్పుడు కేంద్రంలో వి.పి. సింగ్ ప్రధానమంత్రిగా, ఇక్కడ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కోస్తా తీరంలో తిరిగి మానవ సంచారం జరుగుతుందా? అని భయపడ్డాము. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయగలమా? అని బాధపడ్డరోజులున్నాయి. ఆనాడు డా. చెన్నారెడ్డిగారు ప్రపంచబ్యాంకు అప్పటికి ప్రకృతి భీభత్సాలు వచ్చిన సందర్భాలలో వరల్డ్ బ్యాంకు సహాయం చేసిన సందర్భం తప్ప ఎక్సెప్ట్ వన్ మరొకటి లేదు. ఆయనకు ఉన్న అనుభవం ఇక్కడున్న పరిస్థితి అర్థం చేసుకొని వరల్డ్ బ్యాంకుతో మాట్లాడి రు.713 కోట్లు రుణం తెస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి తెలుగుదేశం మిత్రులు రుణం తేవడం కూడా గొప్పేనా అని అన్నారు. ఆ తరువాత వారేమి చేశారో తరువాత చెబుతాను. మరల కాటన్ మహా ప్రభువు వచ్చి ఇరిగేషన్ సిస్టమ్ చేశాడా? అన్నంతగా ఇరిగేషన్‌ను చేయగలిగాము. డ్రెయినేజ్ చేయగలిగాము. ఎలక్ట్రిసిటీకి రు.161.54 కోట్లు ఖర్చు పెట్టి టవర్సు లైన్సు, సబ్‌స్టేషన్స్‌ను , వ్యవస్థను పునరుద్ధరించగలిగాము. రోడ్సు, కమ్యూనికేషన్సు చేయగలిగాము. రెండు సంవత్సరాలలోనే పర్ యాకర్ ఐదారు బస్తాలు పంట దిగుబడి పెరిగిందని ఈ వ్యవస్థను బాగుచేశాము. ఈ వాస్తవాన్ని గుర్తు తెచ్చుకోవాలి. ఆ అప్పు తెచ్చి ఏమి చేస్తున్నాము? అప్పు తెచ్చి పప్పుకూడు తింటామనేది పాత సామెత . అప్పు తెచ్చి కొంతమంది సరదా చేసుకుంటారు. మంచి పౌడరు, సిల్క్ షర్టు, మెడలో మంచి చైను, 3-5 సిగరెట్ ఇవన్నీ పెట్టుకునే వాళ్లు కొంతమంది ఉంటారు. అవి వాళ్ల ఆలోచనలను బట్టి ఉంటుంది. మా ప్రభుత్వానికి అది కాదు. మనం నిత్య కృత్య కార్యక్రమాల కోసం అప్పుల మీద ఆధారపడకూడదు. మనం జీవనం గడపడానికి కావలసిన దానిని మనం సంపాదించుకోవాలి. అప్పు తెస్తే ఆ అప్పును ఇన్‌వెస్టిమెంట్ క్రింద పెట్టి అసెట్సు పెంచుకోవాలి. సంపద పెరగాలని విశ్వాసంతో పనిచేసే ప్రభుత్వం మాది. ఆ ఆలోచనతో ఉన్నాము. మొన్నటి 2004 మే 13 వరకు ప్రతిపక్షంలో ఉన్నాము. వారు అప్పు తెస్తుంటే చెప్పాము, అప్పు తేవడం తప్పని మేము మాట్లాడడం లేదు. కాని తెచ్చిన అప్పును ఎలా ఖర్చు పెడుతున్నారో ఆలోచించండి. ఉత్పాదకతకు దోహదపడడం లేదు. అనుత్పాదకత కార్యక్రమాల్లో ఆడంబరాలకు ఖర్చు పెడుతున్నారు. ఆదరణ, చేయూత, ముందడుగు, వెనుకడుగు, గోపాలమిత్ర, బాలమిత్ర, సుబ్బలక్ష్మి మిత్ర లాంటి ఎన్నో కార్యక్రమాలు అధ్యక్షా. వాటి మీద వేల కోట్ల రూపాయలు పెట్టారు. ఏమి అయింది? అసెట్ పెరిగిందా? ఆర్థికంగా వ్యవస్థ పెరిగిందా? ప్రకృతి కరుణించి రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వర్షాలు పడితే దానికి కూడా చంద్రబాబుగారు మేము త్రవ్వించిన ఇంకుడుగుంతల వల్ల వర్షాలు పడ్డాయని అన్నారు. ఎక్కడైనా ఇంకుడు గుంతల వల్ల వర్షాలు పడతాయా? నాకు తెలియదు. వృధా కాకుండా ఉండడానికి అనేక మైన స్టడీస్ లో ఇంకుడు గుంతల కార్యక్రమం ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసిన తరువాత ఆంధ్ర ప్రదేశ్‌లో గ్రౌండ్ వాటర్ లెవెల్

పెంచాలని నిపుణులైన వారు చేసిన స్టడీస్ ఎన్నో ఉన్నాయి. వాటిని విస్మరించి వర్షాలు పడితే కూడా నేను త్రవ్విన గుంటల వల్ల పడ్డాయనే కాడికి వచ్చారు. ఆయనకు ఒక అలవాటు ఉంది. మంచి జరిగితే అది నావల్లనే, ఎక్కడైనా చెడు జరిగితే అది మీవల్లనే అనే ఒక రకమైన మైండ్ సెట్‌లో ఆయన ఉండిపోయారు. అది మార్చుకోవడం కష్టం . మొదట్లోనే ఏర్పడుతుంది. ఏర్పడిన మానసికమైన ధోరణి మార్చుకోవడం కష్టం . మొన్న ఏదో అంటే ఆగ్రహించారు.

ఉ. 1050

ఈ రాష్ట్రంలో మేము ఆర్థికరంగంలో క్రమశిక్షణ తీసుకురావడంతోబాటుగా మేజర్ సెక్టార్ అయిన యిరిగేషన్‌కు ఎక్కువ ఖర్చు పెట్టవలసి వుంది. ఈ రాష్ట్రంలో యిరిగేషన్ ప్రాజెక్టులు చాలాకాలంగా విస్మరించబడినాయి. విస్మరించబడిన యిరిగేషన్ రంగాన్ని పెద్ద ఎత్తున చేపట్టి మా ముఖ్యమంత్రిగారు రాష్ట్రం మొత్తం సశ్యశ్యామలం చేయ సంకల్పించారు. ఇప్పటివరకు రమారమి వ్యవసాయికంగా సాగు అవుతున్న భూములు 70 లక్షల ఎకరాలు వుంటే, రాబోయే ఐదేళ్ల కాలంలో మరొక 70 లక్షల ఎకరాలకు తగ్గకుండా భూమిని సాగులోకి తీసుకురావాలనే దీక్షతో ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం కార్యక్రమాన్ని చేపట్టారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

దీనికి యిష్టం వున్న వారు ఆనందించారు. అవతలి వారు బయటకు పోయారు. ‘ జలయజ్ఞం కాదు ధనయజ్ఞం’ అన్నారు. దానిలో అనుభవం కలిగిన వారు, ఆరితేరిన వారు కనుక వారికి అలాగే కనబడుతుంది.

అధ్యక్షా, భగీరథుడిని గురించి మనం పురాణాల్లో విన్నాము. భగీరథుని పూర్వీకులు మృతి చెంది, వారి అస్థికలు చెల్లాచెదురుగా భూమి మీద పడి వుంటే, వారికి ముక్తి కలగాలంటే వారి అస్థికలను సేకరించి, ఆకాశంలో వున్న గంగలో కలపవలసి వుంటుంది. ఆ విధంగా గంగలో కలిపితేనే చనిపోయిన వారికి ముక్తికలుగుతుందనేది వారి విశ్వాసం . ఆ అస్థికలనన్నింటినీ పోగు చేసి ఆకాశంలోకి పోవడం కాకుండా, ‘ ఓ గంగా, నువ్వే దిగిరా’ అన్నాడు భగీరథుడు. ‘ఆకాశం నుండి హిమాలయ పర్వతాల మీదికి, అక్కడి నుండి భూమి మీదికి రా. మా పూర్వీకులు మరణించగా వారి అస్థికలు ఏవయితే వున్నాయో, వాటిని తడిపి ముక్తిని ప్రసాదించు ’ అన్నాడు. ఆ కార్యసాధన కోసం ఘోరమైన తపస్సు చేసి గంగను భూమి మీదకు తీసుకువచ్చినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. పురాణాలను ఆధారం చేసుకుంటూ ఏదయినా గట్టి ప్రయత్నం చేసే వారిని, ఇది సాధ్యం కాదని అందరూ అనుకునే దాన్ని సుసాధ్యం చేయ తలపెట్టే వారిని గూర్చి భగీరథ ప్రయత్నం అంటూ వుంటారు. రాజశేఖర రెడ్డి అపర భగీరథుని వలె ఏది ఏమయినా సరే ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలి అని సంకల్పించారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మిగిలిన వాటికి యివ్వవలసిన ప్రయారిటీ యిస్తూనే కొంత అదుపు చేయడం జరిగింది. 2006-07 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ఎక్కడా ఏ సెక్టార్‌కు తగ్గించడం కాదు, యింకా పెంచాలని, పెంచుతే మంచిదని అనేకమంది మిత్రులు సలహాలు యిచ్చారు. వారి సలహాలను మనస్సులో పెట్టుకుంటున్నాము. అవకాశం దొరికినప్పుడు, అదనపు వనరులను సమకూర్చుకున్నప్పుడు, ఆర్థిక స్తోమత పెరిగినప్పుడు మీరిచ్చిన ప్రతి సూచనను దృష్టిలో పెట్టుకొని ఇతర సెక్టార్స్‌కు అదనపు కేటాయింపులు యివ్వడానికి ప్రయత్నం చేస్తాము. మనకు వున్న మొత్తం ఎంత? కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత వస్తుంది? ఇవన్నీ లెక్కవేసుకోవలసి వుంటుంది. అధ్యక్షా, తమకు

తెలుసు, యఫ్ఆర్బియం పాస్ చేసుకున్న తరువాత లోన్స్ రెయిజ్ చేయడానికి కూడా లిమిట్స్, సీలింగ్ వున్నాయి. వెనుకటిలాగా కాదు. ఏ లోన్ రెయిజ్ చేయాలన్నా, గవర్నమెంట్ ఒక సంస్థకు గ్యారంటీ యిచ్చి లబ్దిదారులకు లోన్ రెయిజ్ చేసే ఫెసిలిటీ కల్పించినా, ఆలోన్ రెయిజ్ చేసిన టోటల్లో కలుపుతున్నారు. యఫ్ఆర్ బియం తరువాత , లోన్స్ రెయిజ్ చేయడానికి లిమిట్స్ పెట్టుకున్న తరువాత క్రమక్రమంగా రెవిన్యూ రిసీట్స్ తగ్గించడం చేస్తూ వచ్చాము. ఫిస్కల్ డెఫిసిట్ 2009 మార్చ్ 31 నాటికి జియస్డిపిలో 3 శాతం మించకుండా చేసే ఆంక్షను మనం పెట్టుకున్న తరువాత వీటన్నింటికి లోబడి యించుమించు యిరిగేషన్కు పెద్ద పీట వేయడం అంత సులభం కాదు. కానీ గట్టిగా ఎక్సర్సైజ్ చేసి ఎక్కడ రూపాయి మిగల్చగలమో అక్కడ మిగిల్చి రు. 10 వేల కోట్లతో 2006-07 సంవత్సరంలో యిరిగేషన్ కోసం ఖర్చు చేయడానికి బడ్జెట్లో ప్రతిపాదించాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, 2004-05, 2005-06లో యిరిగేషన్కు పెద్ద పీట వేశాము అప్పట్లో. ఆ పీట సైజును యింకా పెంచే ప్రయత్నం చేస్తున్నాము. 2007-08 బడ్జెట్ను సభలో ప్రవేశపెట్టే నాటికి రు. 10 వేల కోట్ల మోతాదును మరికొంత పెంచి ఈ రాష్ట్రంలోని యిరిగేషన్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తిచేయడం కోసం గట్టి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి ఒక మాట చెప్పాలి. ఇవన్నీ అవుతాయా అని కొన్నిసార్లు, అవవు పెట్టవు అని కొన్నిసార్లు, క్లియరెన్సులు రావు అని కొన్నిసార్లు వారు మాట్లాడుతున్నారు. అధ్యక్షా, 2004 మే 14 నుండి 2006 మార్చ్ ఎండ్ వరకు వున్న క్లియరెన్సెస్, నిన్న మొన్న వచ్చిన క్లియరెన్సులు కూడా కలిపి మనవి చేస్తాను. సిడబ్ల్యుసి యిన్ ప్రిన్సిపల్ 1994 నుండి 2004 వరకు 10 సంవత్సరాల తెలుగుదేశం పదవీ కాలంలో ఒకే ఒక క్లియరెన్స్ యిచ్చింది. 1994 నుండి 2004 వరకు పది సంవత్సరాల కాలంలో కేవలం ఒకే ఒక ప్రాజెక్టుకు క్లియరెన్స్ యిచ్చింది. రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాకుండానే మేము 6 క్లియరెన్సులు పొందగలిగాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అదేవిధంగా సైట్ క్లియరెన్సులు పదేళ్ల కాలంలో వారు రెండు తీసుకురాగలిగారు. మేము 12 తీసుకురాగలిగాము. ఎన్విరాన్మెంటల్ క్లియరెన్సులు పదేళ్ల కాలంలో వారు 5 తీసుకురాగలిగారు. మేము రెండేళ్లు కూడా నిండకుండానే 8 క్లియరెన్సులు తీసుకురాగలిగాము.ఆర్ అండ్ ఆర్ క్లియరెన్సులు వారు పదేళ్లలో రెండు తీసుకువస్తే మేము రెండేళ్లలో రెండు తెచ్చాము అధ్యక్షా. ఫారెస్ట్ క్లియరెన్సులు వారు పదేళ్ల కాలంలో ఒకటే తెచ్చారు. మేము రెండు క్లియరెన్సులు తీసుకురాగలిగాము. కొన్ని క్లియరెన్సులు తీసుకురావడంలో మేము గట్టి కృషి చేసి త్వరితగతిన క్లియరెన్సులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. అంతే కాకుండా మిగిలిన ప్రాజెక్టులకు కూడా ఫారెస్ట్ క్లియరెన్సులు, ఎన్విరాన్మెంటల్ క్లియరెన్సులు, సిడబ్ల్యుసి క్లియరెన్సులు తీసుకురావడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం కూడా మా పట్ల సంపూర్ణ సానుభూతిని ప్రదర్శిస్తూ వుంది. ప్రధానమంత్రిగారు, యుపిఎ ఛైర్పర్సన్ సోనియా గాంధీ గారు, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు అహ్లూవాలియా , మన రాష్ట్రంలో ప్రాజెక్టులు చేపట్టిన ధోరణిని చూసి పర్సనల్ విజిట్స్ చేసి ప్రాజెక్టు ఏరియాస్ సందర్శించి తృప్తిపడ్డారు. అంతేకాదు కొంతమంది అన్నారు ' వరల్డ్ బ్యాంక్ వారు ఈ ప్రాజెక్టులను అన్నింటిని యిష్టపడడం లేదు. మీ రాష్ట్రానికి వరల్డ్ బ్యాంక్ సహాయం ఆగుతుంది' అని చెప్పిన రోజులు వున్నాయి. మేము ఒకటే చెప్పాము, మేము వరల్డ్ బ్యాంక్ వాళ్ల మీద, వారి యిచ్చకాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపడానికి తయారుగా లేము. మా ప్రయారిటీస్, మా ధోరణి మాకు వున్నాయి. మా ధోరణి నచ్చిన వారు సహాయం చేస్తే స్వీకరిస్తాము, అంగీకరిస్తాము. మా విశ్వాసం మున్ముందు నుండి ఒకటే. మనం డబ్బు సహాయం కావాలని అడుగుతే , రుణదాత అంటే డబ్బు యిచ్చే వ్యక్తి, ఆయనే సర్వస్వం, ఆయన

డిక్టేషన్‌కు లోబడి వుండాలనేది మేము అంగీకరించము. వరల్డ్ బ్యాంక్ యిరిగేషన్ ప్రాజెక్ట్స్ పురోగతిని చూసి , పవర్ సెక్టార్ మేనేజ్‌మెంట్ చూసి ముందుకు వచ్చింది. రాజశేఖరరెడ్డి ఫ్రీ పవర్ యివ్వడం చూసి రాష్ట్ర రైతాంగం హర్షాతిరేకతలు వ్యక్తం చేసి మాటలు నిలబెట్టుకునే చేతల మనిషి అని కొనియాడడం జరిగింది. కొంతమంది మేధావులు, నిపుణులు , ఫ్రీ పవర్ యివ్వడం మంచిది కాదు అని చెప్పినవారు వున్నారు. దీనివల్ల మొత్తం విద్యుత్ రంగం చిన్నాభిన్నం అవుతుందని భయపడిన వారు, సహాయం చేయము అన్న వారు వున్నారు. సహాయం చేయడం యిష్టం లేని వారి సహాయం మేము ఎప్పుడూ కోరలేదు. వారే జరుగుతున్న తీరు చూసి విద్యుత్ రంగానికి సహాయం కావాలంటే యిన్ ప్రిన్సిపల్ సహాయం చేయడానికి అంగీకరిస్తాము అన్నారు. కావాలంటే యిరిగేషన్ ప్రాజెక్టులకు మేము ఆసరా యిస్తాము అంటున్నారు. ఎక్కడెక్కడి నుండో ఎంక్వయిరీస్ వచ్చాయి. చాలామంది డబ్బు యిస్తాము అంటున్నారు. డబ్బు బ్యాంకులో ఎక్కడ పెట్టారో లెక్కలు చెప్పండి అని కొందరు అడిగారు. సమర్థవంతమైన రీతిలో కుటుంబాన్ని నిర్వహించే కుటుంబ యజమాని లేదా ఒక వ్యవస్థకు సంబంధించిన అధ్యక్షుడు లేదా ఒక సంస్థలో బాధ్యత కలిగిన పాత్రను నిర్వహించే వ్యక్తి , ప్రభుత్వం ఎవరూ డబ్బును ముందుగా తెచ్చి బీరువాలోనో, బ్యాంకులోనో దాచుకోరు. ప్రభుత్వంలో డబ్బు ఎంత కావాలనేది అంచనా వేసుకొని , అవసరం వచ్చినంత తీసుకుంటామేతప్ప ఎవరో అప్పు యిస్తారని అప్పుతెచ్చి బ్యాంకులో పెట్టి వడ్డీ కడుతూ ఏడాది తరువాత వాడుకోవడానికి చూస్తే అది దివాలాకోరు ప్రభుత్వం అవుతుంది తప్ప సమర్థమైన ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కాదు.

ఉ.11.00

అందువల్ల ఎంక్వయిరీస్ వస్తున్నాయి. చాలమంది ముందుకు వస్తున్నారు. అయితే ముందుకు వచ్చిన వాళ్ల దగ్గర అప్పులు తీసుకుని, ఆ భారం మోసే పరిస్థితి లేదు. అవసరమూ లేదని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మా ప్రయారిటీస్‌లో ఇరిగేషను తర్వాత పవర్ సెక్టారుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. అధ్యక్షా, మీరు కూడా ఉన్నారు మొన్న. మీ సమక్షంలో జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకులుగా, అనుభవశాలిగా ఒక మాటన్నారు. నేను మొదలు పెట్టిన రిఫారమ్స్ అన్నారు. రిఫారమ్స్ 1991లో ఈ దేశం యాక్సెప్ట్ చేసింది. అలా యాక్సెప్ట్ చేయించడంలో ప్రధానమైన పాత్ర నిర్వహించింది మన తెలుగు బిడ్డ పి.వి. నరసింహారావు గారు. వారు ప్రధానిగా ఉంటూ మైనారిటీ ప్రభుత్వానికి అధినేతగా ఢిల్లీలో రాజ్యం చేస్తూ లెఫ్ట్, మిగిలిన పక్షాల వారి సహకారంతో అందరి ఆమోదంతో రిఫారమ్స్ ఎడాప్ట్ చేశారు. ప్రపంచంలో 80లలోనే ఆమోదించినప్పటికీ మనం 10 ఏళ్ల తర్వాత ఆమోదించాము రిఫారమ్స్‌ని. అలా తెచ్చాక, చంద్రబాబునాయుడు గారు నేను తెచ్చిన రిఫారమ్స్ ఫలితాల నిస్తున్నాయి, అందువల్ల మీరు ట్రాన్స్‌కోకి ఇస్తున్న సబ్సిడీ గత సంవత్సరం అనగా 2005-06లో రూ.1600 కోట్లు ఉంటే 2006-07లో రూ.1430 కోట్లకు తగ్గిపోయింది. ఇది నా ప్రయత్నం. నా ముందు చూపు. నా చొరవ. నా విజన్ ఫలితంగా మీకు లాభం వచ్చిందని వారన్నారు. సరిగ్గా వారి వెనకనే కూర్చున్న దయాకరరావు గారు రూ.2400 కోట్లు మేము ఇచ్చేవాళ్లం మేం పరిపాలన చేసే రోజులలో, దానిలో వెయ్యి కోట్లు కోత పెట్టి రైతులకు అన్యాయం

చేశారన్నారు. నాకు అర్థం కాలేదు. సబ్సిడీ తగ్గించడం అంటే ఖజానా మీద భారం తగ్గించడం, ఇలా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటే అది రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడం అంటే, ఎట్లాగో నాకు అర్థం కావడం లేదు. మీరిద్దరూ కలిసి మాట్లాడుకుని ఏది కరక్టో, ఎవరు కరక్టో నాకు చెప్పండి, ఆయన సబ్సిడీ క్వాంటం తగ్గడం తప్పు అంటున్నాడు, మీరు నా రిఫారమ్సు వల్ల వచ్చిందని అంటున్నారు, మీరిద్దరూ మాట్లాడుకుని ఎవరు కరక్టో చెప్పమని అంటే వారు చెప్పలేదు.

కనుక రిఫారమ్సు ఎట్లా ఉన్నప్పటికీ నిర్వహణ సామర్థ్యం పెంచుకోవాలి. పెంచుకున్నందువల్ల ట్రాన్స్‌కో దేశంలోనే నెంబర్ వన్ విద్యుత్ నిర్వహణ సంస్థగా క్రిసిల్ రేటింగ్సులో ఉంది. తమకు తెలుసు అధ్యక్షా. క్రిసిల్ రేటింగ్సు ఇచ్చేటప్పుడు ఈ రాష్ట్రంలో ఫ్రీ పవర్ ఇస్తున్నాము కనుక మొట్టమొదట మైనస్ 3 తో ప్రారంభించారు. మైనస్ 3తో ప్రారంభిస్తే ఎక్కడికి పోతామో అనుకున్నాం. ప్లస్‌తో కాదు, మైనస్‌తో మొదలు పెట్టారు. కాని చివరకు వచ్చేసరికి రేటింగ్సులో ఎ.పి. ట్రాన్స్‌కో మొదటి స్థానంలో ఉంది. అది ఎలా సాధ్యమైంది అంటే, డి అండ్ డి లాసెస్ తగ్గించాము సుమారు 2 శాతం. కలెక్షన్సు 97 శాతం వరకూ కూడా చేయగలిగాము. అందువల్ల సంస్థ సక్రమంగా నడుస్తోంది. పటిష్టమైన పునాదుల మీద నడుస్తోంది.

ఒక మాట మనవి చేస్తాను. మేము వచ్చేక టారిఫ్ ఏ రకంగానూ పెంచలేదు. పెంచకపోగా ఇరిగేషనును దృష్టిలో ఉంచుకుని, ఒక వైపు జాగ్రత్త పడుతూ ఇండస్ట్రియల్ సెక్టారుకు హైడల్ పవర్ ఎంత జనరేట్ చేయాలో అంత చేస్తూ వచ్చాము. ఇది ఒక ఇంపార్టెంట్ సెక్టార్. పరిశ్రమలలో పెట్టుబడులు రావాలి. ఉపాధి అవకాశాలు పెరగాలి. మన రాష్ట్రం పారిశ్రామికంగా ముందడుగు వేయాలి. ప్రపంచంలో భారత దేశానికి గుర్తింపు పెరిగితే, ఇటీవలి కాలంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇన్వెస్ట్‌మెంట్‌కు డెస్టినేషన్‌గా మారాలి. సంపూర్ణమైన రూపం రావాలని ఒక పట్టుదలతో మన ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా ఇన్వెస్ట్‌మెంట్స్ రావాలనే ఆలోచనతో పవర్ సెక్టారులో ఇండస్ట్రియల్ సెక్టారుకు , ప్రత్యేకంగా కన్స్యూమర్స్‌కు గత సంవత్సరం 4.1 శాతం తగ్గించాము. ఇక మూడవది, కొన్ని సెక్టార్సులో టారిఫ్ తగ్గించాము. అన్నీ కలిసి వెరసి, సామర్థ్యం నిర్వహణ వల్లనే సాధ్యం అయింది తప్ప, కేవలం గాలి మాటలు చెప్పడం కాదు. ఒక ప్రచారం అట్టహాసంగా చేయడం కాదు. పరిశ్రమలకు సంబంధించి, మిత్రులకు కూడా తెలుసు అధ్యక్షా. మనం విన్నాం, అది వస్తుంది, ఇది వస్తుంది అని. ఇప్పుడలా కాదు అధ్యక్షా. స్థిరంగా ఒక మంచి పారిశ్రామిక వాతావరణం కల్పిస్తున్నాం.

గుజరాత్‌కి 1600 కిలోమీటర్ల పొడవు గల సీ కోస్టు ఉంది. వాళ్లకు 41 పోర్ట్సు ఉన్నాయి. మనకు 960 కిలోమీటర్ల పొడవు గల సీ కోస్టు ఉంది. కాని దురదృష్టవశాత్తు మనకున్న పోర్ట్సు, విశాఖపట్నాన్ని మినహాయిస్తే, కాకినాడ అంతంత మాత్రంగానే ఉంది. ఒకప్పుడు చెప్పిన మచిలీపట్నం కాగితాల మీద రాసుకోవడానికే మిగిలిఉంది. నిజాంపట్నం గాని కృష్ణ పట్నం గాని చాలా కాలం నుంచి వింటున్నాం. 1993-94లో మేము కూడా ప్రయత్నం చేశాము. అది సరైన రూపం ధరించలేదు. ఇప్పుడు ఒక మూవ్‌మెంటు స్టార్ట్ అయింది. చాలా ఆశలు చిగురిస్తున్నాయి. కృష్ణపట్నం ఒక షేప్ తీసుకుంటుందనేదానికి దాఖలాలు కనిపిస్తున్నాయి. అధ్యక్షా, మనం పోర్టులలో వెనకబడి ఉన్నాం. ఎస్ఇజడ్‌ల నిర్మాణంలో వెనకబడి ఉన్నాం. ఇప్పుడు వాటి నిర్మాణం ఏర్పాట్లు గాని, హైదరాబాదు పరిసర ప్రాంతాలే కాకుండా విశాఖపట్నం గాని, విజయవాడ గాని ఆ ప్రాంతాలలో ఐ.టి. ఇండస్ట్రీ , ఐటి రిలేటెడ్ సబ్జెక్టులో కూడా గ్రోత్‌కి కావలసిన సకల ప్రయత్నాలు చేస్తున్నాము. తమకు తెలుసు. విశాఖపట్నం సమీపంలో గార్మెంట్స్ ఫ్యాక్టరీ రావడానికి గట్టి

ప్రయత్నం చేశాము. బ్రాండిక్స్ అనే అంతర్జాతీయ మార్కెట్ గల ఒక లీడర్‌గా ఉన్న సంస్థ . శ్రీలంక బేస్‌గా ఉండి సంపన్న దేశాలతో పోటీ పడుతున్న సంస్థ. వారి ఆధ్వర్యంలో కొంత ప్రయత్నం జరిగితే వారు అంగీకరించడమే కాకుండా మరి కొందరు ప్రపంచఖ్యాతి గాంచిన గార్మెంట్ మాన్యుఫేక్చరర్సును తీసుకురావడానికి అంగీకరించి, ఆ ప్రయత్నాలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఇప్పుడే అంతా అయిపోయింది, పూర్తి అభివృద్ధి సాధించాము, ఇంకేం కొరత లేదు అనే పిచ్చి భ్రమలో లేము. చేయగలిగింది చేస్తున్నాము. స్థిరమైన గట్టి ఆలోచనతో చేస్తున్నాము. ఒక పద్ధతిలో నేల గట్టిగా ఉన్నచోట అడుగు వేస్తున్నామే తప్ప ఊబిలో అడుగు వేసేదానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఆ విధంగా స్టడీగా ముందుకు వెడుతున్నాం. ప్రపంచంలో ఒక విశ్వాసం కలుగుతోంది. భారతదేశం అతి త్వరలో ఒక గొప్ప దేశంగా పెరుగుతుందని. భారతదేశంలో తిరిగి ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం దేశ ప్రజలలో అంతర్జాతీయంగా ఉన్న పెట్టుబడిదారులలో ఒక గుర్తింపు తెచ్చుకోగలిగాము. సంపాదించుకోగలిగాము. అధ్యక్షా, తమకు గుర్తుండే ఉంటుంది. బిల్ క్లింటన్ గారు అమెరికా అధ్యక్షుడిగా వచ్చి వెళ్లాడు. చాలా ప్రయత్నాలు చేయవలసి వచ్చింది ఆయన రావడానికి. వారికీ వీరికీ చెప్పి చేయాల్సివచ్చింది. వారు వస్తే కలిసి వస్తుందని, మన రాష్ట్రానికి గుర్తింపు వస్తుందని ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నాలు ఫలించి వారు వచ్చి వెళ్లారు. ఈ రోజు బుష్‌కు సంబంధించి, ముఖ్యమంత్రి గారి నుంచి ఏ ప్రయత్నం లేదు. వారు వస్తున్నారని అంటే, ఓకే, మనం అతిథి మర్యాదలు చేయాలనే తప్ప, కేంద్ర ప్రభుత్వం బుష్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కూడా ఇన్‌క్లూడ్ చేశారనే మాట మనకు తెలియజేయడమే తప్ప, ఆయన రాకకు పెద్ద ప్రయత్నం చేయడం గాని, ఆరాటపడటం కాని కాదు. మరోపక్క బుష్ యుద్ధోన్మాది అని, గో బ్యాక్ అని భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక అగ్రదేశాధినేత తనంత తానుగా వస్తే కొంత విశ్వాసం పెరిగి, నూతనంగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది. పెట్టుబడులు పెట్టే అవకాశం ఉంటుంది అనే భావన కొంతమందిలో ఉంటుంది. మాకు సంబంధించినంతవరకూ సంక్షేమ రంగాలకు కూడా ఏమాత్రం విస్మరించలేదు అని.

ఉ . 11 . 10

నేను ఈ మాటను విశ్వాసపూర్వకంగా సభకు మనవిచేస్తున్నాను . మిత్రులు మాట్లాడుతూ జిఎస్‌పి పర్సంటేజ్ గురించి చెప్పారు . ఇరిగేషన్‌కు రు . 10 వేల కోట్లు ఇచ్చి, మిగిలిన డబ్బు పంచాలని అన్నప్పుడు పంపిణీలో ఆశించిన మేరకు పంపిణీ చేయలేకపోయాము . భవిష్యత్తులో అవకాశాలు కలిసివచ్చి అదనపు ఆదాయం లభ్యం అయితే తప్పకుండా వాటిని కూడా ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము అనే మాట స్టాక్ ఆన్సర్‌గా చెప్పను . చిత్తశుద్ధితో చెబుతున్నాను . తప్పకుండా ఆ దిశలో ప్రయత్నం చేస్తామనే మాట మనవి చేస్తున్నాను . మరొకసారి వెనుకకు వెళ్లి ఫిస్కల్ మేనేజ్‌మెంట్‌లో ఒక మాట చెప్పదలచుకున్నాను . 1999 – 2000 సంవత్సరంలో 365 రోజులు ఉంటే 292 రోజులు వేస్ అండ్ మీన్స్ క్రింద రు 7756 కోట్ల 32 లక్షలు వాడుకున్నారు . 2000 –01 లో ఇంకా ముందుకు వెళ్లాము . బాగా అభివృద్ధి సాధించాము కాబట్టి 292 రోజుల నుండి 295 రోజులకు పెరిగింది . ఎమౌంట్ రు . 7756 కోట్ల 32 లక్షల నుండి రు . 9925 కోట్ల 25 లక్షలు వాడుకున్నాము . ఇంకా 2001–02 లో మరొక సంవత్సరం ముందుకు వెళితే 365 రోజులలో 336 రోజులు వేస్ అండ్ మీన్స్ క్రింద రు . 11,256 కోట్ల 90 లక్షలు వాడుకున్నాము . ఆనాటి పరిస్థితులు అలా వున్నాయి . మేము ఈ రెండు సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి కూడా వేస్ అండ్ మీన్స్ క్రింద వాడుకోలేదు

. ఎంత చెప్పినా అది మీ చేతకానితనం అని మంత్రులు అన్నారు . అలా కాకుండా చేశామని మనవిచేస్తున్నాను . మామూలుగానే గతంలో జరిగిన ప్రయత్నాల వలన గానీ, ఇండస్ట్రియల్ సెక్టారు గ్రోత్ రేటు 95 -96 లో 5 . 79 గ్రోత్ రేటు ఉంది . 1996-97 లో slightly it came down to 4.01%. 97-98 లో 7 . 11 శాతానికి పెరిగింది . 98-99 లో 6 . 34 శాతం, 99-2000 లలో 3 . 51, 2000-01 లో 5 .55, 2002-03 లో 11 . 35, 2003-04 లో 5 . 52 వచ్చి యావరేజ్‌గా 5 .67 శాతం వచ్చింది . మేము వచ్చి 2 సంవత్సరాలు కాలేదు . 2004-05 లో 6 . 13, 2005-06 లో ఇప్పటివరకు 6 . 43గా ఉండి సగటున 6 . 28 ఈ రెండు సంవత్సరాల కాలంలో వచ్చింది . 1995 నుండి 2004 వరకు ఉన్న ప్రభుత్వం 5 . 67 సాధించింది . మాటలలో మాత్రమే చాలా అభివృద్ధి సాధించామని చెబుతున్నారు గానీ యాక్చుయల్‌గా మనకు అందిన ఆధారభూతమైన అంకెల ప్రకారం వాస్తవం కాదు . ఇరిగేషన్ సెక్టారుకు సంబంధించి మనం ప్రొవైడ్ చేసిన బడ్జెట్ కంటే తమరు చూచారు, నిన్నటి కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లో కూడా బడ్జెట్ అంటేనే అంచనాలు . యాక్చుయల్‌గా చెప్పడానికి లేదు . బడ్జెట్ ఎస్టిమేట్స్ మనకు తెలుసు . మనకు ఈ రకమైన ఆదాయం ఉంటుందని అంచనావేసి ముందుకు పోతాము . కొన్ని వేరియేషన్స్ ఉంటాయి . రీ అప్రాప్రియేషన్ అని సప్లిమెంటరీ డిమాండ్స్ లో గానీ భారత రాజ్యాంగంలో మనకు ప్రొవిజన్ ఉన్నది . తప్పని పరిస్థితులలో చేయవలసి వస్తుంది గానీ ఎవరినో తృప్తిపరచడానికి ఒక అంకె చూపించి సంవత్సరాంతానికి మార్చడం కాదు . ఎ ఐ డి బి గురించి మనం చేసే ప్రయత్నాలు కాకుండా సహాయం వచ్చే అవకాశం ఉంది . 1996 నుండి 2004 వరకు కూడా ఎ ఐ డి బి క్రింద 10 సంవత్సరాల కాలంలో రు . 1124 కోట్ల 54 లక్షలు వచ్చింది . అందులో గ్రాంట్ పోర్షన్ రు 687 కోట్ల 66 లక్షలు, గత రెండు సంవత్సరాల కాలంలో మొత్తం రు . 342 కోట్ల 24 లక్షలు వచ్చింది . దీంట్లో గ్రాంట్ రు 265 కోట్ల 43 లక్షలు . అంతేకాకుండా కేంద్రప్రభుత్వం నిన్న బడ్జెట్‌లో కూడా మకు సర్వీసు ట్యాక్సులు పెంచారు, మరికొన్ని ఐటమ్స్ మీద అనే మాట విన్నాము . సర్వీస్ ట్యాక్స్ కేంద్రప్రభుత్వం విస్తరించినపుడు కొంత మందికి సర్వీస్‌ట్యాక్స్ నెట్‌లో లేనవారికి మా పైన భారం పడుతుందనే భావన కలగడం సహజం . కేంద్రప్రభుత్వం గానీ, రాష్ట్రప్రభుత్వం గాని ఆర్థిక స్థోమత పెంచుకుంటేనే అభివృద్ధి కార్యక్రమాలలో డబ్బు ఖర్చు చేయగలుగుతాము . దానిని పెంచకుండా ఖర్చుచేయడానికి వూహాజనితమైన ఆలోచన చేస్తాము తప్ప ఆచరణ సాధ్యం కాదు . అదృష్టవశాత్తు మనం ఆశించిన దానికంటే కేంద్రప్రభుత్వం నిన్న సర్వీసు ట్యాక్సులు పెంచినందున అదనంగా మన రాష్ట్రానికి రు . 400 కోట్లు వచ్చే అవకాశం ఉంది . బడ్జెట్ ఎస్టిమేట్‌లో మొత్తం మీద సెంటర్ నుండి రు . 1000 కోట్లు వస్తుందని ఆశించితే, రు . 1400 కోట్లు సహాయం రావడానికి అవకాశం ఉంది . మనకు కొంత వెసులుబాటు కలుగుతుందని మనవిచేస్తున్నాను . భవిష్యత్తులో కూడా కేంద్రం నుండి సహాయం తేవడానికి వీలుంటుంది . ఆ విధంగా సహాయం తెచ్చే సందర్భంలో మేము గట్టిగా ప్రయత్నం చేస్తాము . నిన్న చూచారు . రైల్వే ప్రాజెక్టుల సాధనలో రైల్వే మంత్రిపైన వత్తిడి తేవడానికి పార్టీలకు అతీతంగా టిడిపి, ఎం ఐఎం, బిజెపి అందరికీ కలుపుకుని కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంలో ప్రయత్నం చేశాము . అలాగే మిగిలిన వాటి విషయంలో కూడా మిత్రులు ఎన్ . జనార్ధన రెడ్డిగారు లేరుగానీ ఆయన మాట్లాడుతూ ఒక మాట అన్నారు . మేము ఉండగా వర్షాలు లేకుండా రాష్ట్రంలో దుర్భిక్ష వాతావరణం లో ఉండి ఇబ్బంది పడుతున్నా 163 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండించగలిగాము అని చెబుతూ మరొకవైపు ఆహారధాన్యాల ఉత్పత్తి , మేము ఆ రకంగా క్రాపింగ్ ప్యాట్రన్ మార్చాలని చెప్పి రఘువీరా రెడ్డిగారు చెబుతుంటే ఆయన ఏమని అన్నారంటే ఒక రైతు బండి తీసుకుని వేసవికాలంలో వెళుతుంటే బండి నీడన ఒక కుక్క వెలుతూ అనుకుంటుందట, ఆ బండిని నేనే మోస్తున్నానని

అనుకున్నట్లుగానే  రఘువీరా రెడ్డిగారు ఇదంతా మేమే చేశామని అంటున్నారు అన్నారు . వారి కాలంలో సాధించిన ప్రగతి దేనిక్రిందకు వస్తుందో నాకు తెలియదు . 163 లక్షల టన్నులు సాధించామని చెప్పారు . రఘువీరా రెడ్డిగారు ఆ మాటే చెబితే బండి క్రింద కుక్క పోలిక చెప్పారు . నేను చాలాకాలం క్రితం చూచిన సినిమా, బహుశా ఇక్కడ వున్న వారిలో నోముల నర్సింహయ్య గారు, వెంకట రెడ్డిగారికి గుర్తు ఉండి ఉంటుంది గానీ యువతరానికి గుర్తు ఉండదు . అల్లు రామలింగయ్య ఒక సంస్థానానికి అధిపతిగా ఉంటారు . ఆ సంస్థానం రద్దు అయింది . పరిచారికలు , దాసదాసీ జనం వెళ్లిపోయారు . ఇక వేసుకునే కోటు ఉంటుంది కదా, దానిని ట్రంకుపెట్టెలో పెట్టి , ఉదయం లేచి పెట్టెలో కోటుతీసి వేసుకుని రాజసంగా వచ్చి హాలులో కూర్చుని వారి పరిచారకులను రమ్మని అంటున్నారు . ఒక రోజు భార్య అంటుంది ఓరి నీ పిచ్చి పాడుగానూ, రాజ్యం పోయింది, పరిచారికలు పోయారు, నువ్వు మమ్ములను చంపుకుతింటున్నావు, నీ పిచ్చి ఎప్పటికి కుదురుతుందో మాకు అర్థం కావడంలేదు అంటుంది . రాష్ట్రంలో ప్రజల తిరస్కారానికి గురైన తరువాత ఆ ఫోబియా నుండి బయటపడలేదు . మాదే రాజ్యం అంటారు . ఏమి జరిగినా మాదే అంటారు . ఇవన్నీ ఉపయోగపడే మాటలు కాదు . పరిస్థితులలో వచ్చిన మార్పును అర్థం చేసుకుంటే మంచిది .
ఉ.11.20

అర్థం చేసుకుని తిరిగి ప్రజాదరణ కోసం ప్రయత్నించడం ఏ రాజకీయ పార్టీ అయినా సహజంగా చేసేది. నేను ఇది వరకే చెప్పాను. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఎర్రటి ఎండలో, ఒక ప్రతిపక్ష నాయకుడిగా వుండి, చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకూ 1600 కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేయాలనుకున్నపుడు నేను సహజంగా వయసులో పెద్దవాడిని కాబట్టి ఈ వేసవి కాలంలో వద్దని చెప్పాను, ఆయన కాదని వెళ్లారు. ఆయన ఖమ్మంలో వుంటే నేను వెళ్లి చూసాను. కాళ్లు బొబ్బలెక్కి, నెత్తురోడుతుంటే, సాక్స్ మారుస్తుంటే చూసాను. ఇదేమిటండీ, ఇంక ఆపేయండని అంటే ఆయన చిరునవ్వే సమాధానమిచ్చారు. ప్రజలలోకి వెళ్లాలనేది వారికి తోచిన ఆలోచన. అదే విధంగా తెలుగుదేశం కాని, ఎవరైనా కాని, ప్రజల మధ్యకు వెళ్లడం కాని, సమస్యలను అర్థం చేసుకోవడం కాని, తిరిగి ఆ అర్థం చేసుకున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కాని, ఎవరికీ ఎటువంటి అభ్యంతరమూ వుండదు.

వారికి ఇంకా శక్తి వుంటే, వారు ఇంకా వయసులో చిన్నవారు కాబట్టి, ఉత్సాహం వుంటే, ఇంకొక రెండు వందల కిలో మీటర్లను కలిపి, 1800 కి.మీ. దూరం నడిచి రికార్డ్ బ్రేక్ చేయమనండి. అట్లాగని నేను నడవమని కూడా సలహా చెప్పను. వారు 400 కి.మీ.దూరం నడిచారు, చాలా అవస్థలు పడ్డారు. నేను దయాకరరావుకు చెప్పాను, ఎందుకు ఇబ్బంది పడ్డారు, ఆపేస్తే కొంప మునుగుతుందా, ఆరోగ్యం బాగోలేకపోతే ఆపేస్తే ఏమవుతుందని ఒక స్నేహితుడిగా సలహా ఇచ్చాను.

కాబట్టి టార్గెట్స్ పెట్టుకోవడం కాని, నడవడం కాని, నడవకపోవడం కాని, వారి ఇష్టం. కాని, మేము కాలి నడకన నడుస్తూ వుంటే వారు బెంబేలెత్తుతున్నారు అని ఒకాయన అన్నాడు. మీ కాళ్లతో మీరు నడిచి, కాళ్లు నొప్పి పుట్టి కట్లు కట్టుకుంటే మేము ఎందుకు బెంబేలెత్తాలి ? వారు ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రజలను చైతన్యవంతులను చేసి, పార్టీని పటిష్టవంతం చేయడానికీ ఏ మాత్రమూ ఎవరికీ అభ్యంతరమూ లేదు. అది పూర్తిగా వారి వ్యక్తిగతం, వారి పార్టీకి సంబంధించింది. కాని అట్లా కాకుండా

కాంగ్రెస్ పార్టీ వారు కాలి నడకన వెళుతూంటే మాకు అడ్డం వచ్చారని, అట్లా అని ఇట్లా అని అంటే ఎట్లా ? అది మర్యాద పూర్వకం కాదని మనవి చేస్తున్నాను.

ఇక మన బడ్జెట్‌కు సంబంధించినంత వరకూ మరొకసారి మనవి చేస్తున్నాను. మిత్రులందరి సలహాలూ వున్నాయి. జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ, 10 శాతం రిలీజెస్, 2005-06 బడ్జెట్‌లో బడ్జెట్ రిలీజెస్ ఆర్డర్ మెమో ప్రకారంగా మిగతావి విడుదల చేయకుండా ఖర్చు పెట్టకుండా, వేస్ అండ్ మీన్స్‌కు ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లలేదని అంటున్నారు. ఫిస్కల్ మేనేజ్‌మెంట్ అనేది బడ్జెట్‌లో ఒక ప్రొవిజన్ పెట్టిన తరువాత తరచూ రెవ్యూ చేసుకుంటూ వుంటాము. ఏ డిపార్ట్‌మెంట్ పెర్ఫార్మెన్స్ ఎట్లా వుంది, ఏ డిపార్ట్‌మెంట్ అవసరాలు ఎట్లా వున్నాయి, ఆ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించిన డబ్బులు ఏ విధంగా ఖర్చు పెట్టారు, ఎంత ప్రగతి సాధించారని రెవ్యూ చేసుకుంటూ వుంటాము. వారి కాలంలో కూడా 5 శాతం, 10 శాతం విత్‌హోల్డ్ చేసిన సందర్భాలు వున్నాయి. ఇదేదో కొత్త ప్రక్రియ కాదు.

అంతే కాదు, 2005-06 సంవత్సరంలో 1-4-2005 నాడు 6 మాసాలకు బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ఇచ్చిన ఘనత కూడా మా ప్రభుత్వానిదేనని నేను సగర్వంగా మనవి చేస్తున్నాను. 2003-04 బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కంటే ఖర్చు పెట్టింది ఎక్కువ. కాని 2004-05లో బడ్జెట్ కంటే ఖర్చు పెట్టింది తక్కువ. 2005-06 బడ్జెట్‌లో సవరించిన అంచనాల కంటే ఇంకా తగ్గించారు, అసలు ఎంత ఖర్చు చేసారని అన్నారు. అసలు నా దగ్గర 1994 నుంచీ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ వుంది. యాన్యువల్ ప్లాన్ మీద ఏ కాలంలో ఎంత ఖర్చు చేసారనే వివరాలన్నిటినీ ఇవ్వగలను.

1995-96లో బడ్జెట్ ఎస్టిమేట్స్ రు.3159 కోట్లు కాగా, ఖర్చు పెట్టింది రు.2,869.38 కోట్లు, 90.83 శాతం. 1997-98లో రు.3890.60 కోట్లు కేటాయించగా, ఖర్చు చేసింది రు.3,604.20 కోట్లు, అంటే 94.61 శాతం. 1999-2000 లో కేటాయించింది రు.5,479.50 కోట్లు కాగా ఖర్చు పెట్టింది రు.4,528.53 కోట్లు, అంటే 82.64 శాతం. 2000-01లో రు.8,228.12 కోట్లు కేటాయించగా, ఖర్చు పెట్టింది, రు.6,717.11 కోట్లు, అంటే 71.64 శాతం. 2001-02లో ఖర్చు పెట్టింది 88.63 శాతం. 2002-03లో ఖర్చు పెట్టింది 82.47 శాతం, 2003-04లో అది ఎన్నికల సంవత్సరం కాబట్టి ఖర్చు పెట్టింది 98.7 శాతం.

ఎవరు గవర్నమెంట్‌లో వున్నప్పటికీ, సందర్భాన్నిబట్టి కొంచం ఎక్కువ ఖర్చు పెట్టే సందర్భాలు వుంటాయి, కొంచం తక్కువ ఖర్చు పెట్టే సందర్భాలూ వుంటాయి. ఇదేదో మేము వచ్చిన తరువాత మేము సరిగ్గా ఖర్చు పెట్టలేకపోయాము ఈ 2 మాసాలలో, వారి హయాంలో బ్రహ్మాండంగా ఖర్చు చేసారని చెప్పడం సరియైంది కాదు, అది అర్ధ రహితం, ఎటువంటి ఆధారాలు లేని నీలాపనిందలనే మాట చెబుతున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి మేము తెచ్చింది విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కోసం ఖర్చు పెట్టాము, మరి వారు అనుత్పాదక రంగాలకు ఖర్చు పెడుతున్నారని అన్నారు.

గత 2 సంవత్సరాలుగా తెచ్చిన అప్పు రు.10,000 కోట్లు, అందులో దేనికెంత ఖర్చు చేసారో ఒక శ్వేతపత్రం ఇవ్వమని అన్నారు. నేను అనేక సందర్భాలలో స్పష్టం చేసాను. ఇరిగేషన్ సెక్టార్‌కు బడ్జెట్‌లో ఈ సంవత్సరం రు.10,000 కోట్లు కేటాయించాము. గత సంవత్సరం అంటే, 2005-06లో రు.6,350 కోట్లు కేటాయించాము. ముఖ్యమంత్రి గారు ఏ పరిస్థితులలో కూడా రు.7000 కోట్ల వరకూ ఖర్చు పెట్టడానికి

సిద్ధంగా వుండాలని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌ను పదే పదే ఆదేశిస్తున్నారు. మేము దానికి తయారు కావలసిందే. అందులో ఖర్చు తగ్గితే నేను అంగీకరించననే మాట కూడా వారు చెప్పారు.

మద్య నిషేధం గురించి మన మిత్రులు పదే పదే చెబుతున్నారు. వెనుకటి రోజులలో మామూలుగా మందులు ఇచ్చేవారు. ఆ తరువాత వుడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ ఇచ్చేవారు. వారు వచ్చిన తరువాత గ్రైప్ వాటర్ ఎత్తివేసారు. మా చిన్నతనంలో గ్రైప్ వాటర్ ఎరుగం. మా అమ్మగారు ఆముదం వేసి గోడవార పడేసేది, మాకు దొర్లడం కూడా చాతనయ్యేది కాదు. ఆ తరువాత కాలం మారింది. గ్రైప్ వాటర్ వేసేవారు. ఇప్పుడు ఆముదం త్రాగేవారు లేరు, గ్రైప్ వాటర్ త్రాగేవారూ లేరు, ఈ మధ్య మహానుభావుల పుణ్యా ఫలితంగా, కొంచం చుక్కలు పోస్తున్నారు. మరి అటువంటి అలవాటును కేవలం ఈ 22 మాసాలలో మార్చగలమా ? మీరే చెప్పండి అధ్యక్షా.

మా మిత్రులు కిషన్ రెడ్డి గారి పార్టీ గుజరాత్‌లో పరిపాలన చేస్తున్నారు. నేను పర్సనల్‌గా, ఒక స్నేహితుడిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. మీ మిత్రుడు మోడీ గారిని అడిగి చూడండి. 1947 నుంచి, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ మహాత్మా గాంధీగారు పుట్టిన గడ్డ మీద మద్య నిషేధం అమలులో వుందా అనేది అడిగి చూడండి. నేను వెళ్లి డీప్‌గా స్టడీ చేసి వచ్చాను. బాబూబాయ్ పటేల్ గారు మహాత్మా గాంధీ గారికి అత్యంత సన్నిహితుడు, శీలవంతుడు అయిన వ్యక్తి. వారు ఇటీవలే మరణించారనుకోండి. నేను వారిని కలసినపుడు అడిగాను. ' బాబూభాయ్‌జీ, మా రాష్ట్రంలో ఆందోళన జరుగుతోంది, తెలుగుదేశం పార్టీ వారు సంపూర్ణ మద్యపాన నిషేధం కావాలని అంటున్నారు, మీ సలహా ఏమిటి, మమ్మల్ని ఏం చెయ్యమంటారని ' అడిగాను. దానికి ఆయన ' రోశయ్యా, మిమ్మల్ని మీరు మోసం చేసుకుని, దేశాన్ని మోసం చేసి, రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటే, ఆ పార్టీ అంటే, మీరు కూడా అనెయ్యండి, నాలుగు ఓట్లు సంపాదించుకుని, నాలుగేళ్లు పరిపాలన సాగించండి, కాని ఇది ఆచరణలో సాధ్యమయ్యేది కాదని ' అన్నారు. ఆయన ట్రూ గాంధియన్. సబర్మతి ఆశ్రమంలో పని చేసినాయన. ఒక ముఖ్యమంత్రిగా వుంటే, ఈనాటి రోజులలో సెక్యూరిటీ త్రెట్ అని, మరొకటని బయటకు వెళ్లడానికి లేదు, లోపలకు వెళ్లడానికి వీలు లేదు, ఒక స్నేహితుడిని చూడాలంటే కుదరదు. అప్పుడు అట్లా కాదు.

ఉ. 11.30

వారు సైకిల్ వేసుకొని కూరగాయలు కొనేవారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే. అంతటి మహానుభావుడు వారు. మద్యపాన నిషేధం తీరు మీద వారు పెదవి విరిచారు. మన రాష్ట్రంలో ఆ రోజు మద్యపాన నిషేధం మీద మేము ఆధారపడ్డాం .

ఆవిధంగా ప్రజల వద్దకు వెళుతున్నామని అన్నాను. వచ్చిన తరువాత ప్రజలు నమ్మారు. తరువాత ఏమి జరిగింది, ఎలా సడలించారు అంటే, నిన్న మా మిత్రులు పురుషోత్తమరెడ్డిగారు మాట్లాడారు. పాపం, ఎన్.టి.రామారావుగారు ఆనాడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మద్యపాన నిషేధం ఫైలుపై సంతకం పెట్టారు. మొన్న రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చెసిన తదుపరే పవర్‌కి సంబంధించి సంతకం పెట్టారు. యన్. టి. రామారావుగారు సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తూ, హెల్త్ పర్మిట్ పెట్టి, ఎవరికయినా అనారోగ్యంగా ఉంటే డాక్టర్ ప్రిస్‌క్రిప్షన్ ఉంటే పరిమితమయిన డోసేజ్ తీసుకోవచ్చునని చెప్పారు. తరువాత రామారావుగారు ఏమయ్యారో ఆ విషయాల్లోకి వెళ్లదలచుకోలేదు. పాపం ఆయన పైకి వెళ్లిపోయారు. ఆ తరువాత వచ్చిన వారు నాకు హెల్త్ పర్మిట్ ఇష్టం లేదు, సంపూర్ణం అంటే సంపూర్ణం మళ్లీ మినహాయింపు ఏమిటిఅని హెల్త్ పర్మిట్‌ని రద్దు చేస్తున్నానని అన్నారు. నేను అప్పుడు

మనసులో ఎంతో సంతోషించాను. చంద్రబాబునాయుడుగారు కూడా కొంత కాలం కాంగ్రెస్‌లో ఉన్నారు కాబట్టి మాకు ఎవరికి లేని సత్‌లక్షణాలు రూపుదిద్దుకున్నాయి ఆయనలో అనుకున్నాను. కొంతకాలం తరువాత హెల్త్ పర్మిట్ పనికి రాదని రద్దు చేస్తున్నారని విని నాకు నేను ఎంతో పొంగి పోయాను. మూడు రోజులు అయిన తరువాత ఇది సరిగ్గా అమలు జరగడంలేదనీ, బ్లాక్ మార్కెట్‌లో కల్తీలు జరుగుతున్నాయనీ కాబట్టి తీసివేస్తున్నామని అన్నారు. వారు ఒకచోట నుండి మరొక చోటకు కుప్పిగంతులు వేసారు. వారికి ఎన్.టి.రామారావుగారు ఆదర్శవంతులు. ఇప్పటికి కూడా బహుశా టి.విలో వచ్చినప్పుడు తమరు, అందరూ చూసే ఉంటారు. నేను అయితే అవకాశం దొరికినప్పుడు చూస్తూ ఉంటాను. ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో ఎన్‌టిఆర్ బస్ట్ సైజ్ విగ్రహం ఒకటి ఉం టుంది. ఆ విగ్రహానికి దండ ఉంటుంది. ఆ దండను ప్రతి మీటింగ్‌కి ముందు అదే దండ తీసివేసి అదే దండను వేస్తారు. ఎన్ని సార్లు అయినా అంతే. ఏ మీటింగ్ జరిగినా అన్ని సార్లూ అదే దండ మారుస్తూ ఉంటారు. వారు ఏమి చేసినా వారి మామగారు స్వర్గీయ ఎన్.టి.రామారావు పెట్టిన ఆదర్శవంతమైన సిద్ధాంతాన్ని పెట్టకపోవడం తప్పు. ఎన్.టి.రామారావుగారు పెట్టినా నేను ఊరుకోనని కొట్టి అవతల పారేసారు. ప్రతీసారి మమ్ములను వారంటూఉంటారు. మీరు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేయాలని అన్నారు. ప్రజలలో మానసిక పరివర్తన కోసం ప్రయత్నం చేస్తాము. రు.10 కోట్లు దానికి పెట్టారు, ఎందుకని నర్సింహయ్యగారు కోప్పడ్డారు. ప్రజలలో ప్రచారం చేసి నైతిక పరివర్తన రాగలిగితే ఆలోచించుకోగలుగుతాము. నేను ప్రపంచం అంతా తిరిగిన వాడిని కాదు. ఏదో రెండు, మూడు చిన్న చిన్న దేశాలు తిరిగాను. అందులో నా అనుభవం చాలా తక్కువ. మిత్రులు చాలా మంది తిరిగి ఉంటారు. ప్రపంచంలో ఏ దేశంలో అయినా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులో ఉందా? నేను అంతా అడిగి తెలుసుకున్నాను. ఎక్కడా లేదన్నారు. మన దేశంలో ఒకే ఒక రాష్ట్రం గుజరాత్. కిషన్‌రెడ్డిగారు ఎప్పుడైనా అహమ్మదాబాద్ వెళ్లినప్పుడు తెలుసుకొని రమ్మని తమ ద్వారా వారిని కోరుతున్నాను. అహమ్మదాబాద్ ప్రక్కన ఒక మోడ ల్ విలేజ్ ఉంది. విచిత్రం ఏమంటే, బాబూ భాయి పటేల్ ఉన్నారు, చిమన్ భాయి పటేల్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అక్కడ ఒక ఆదర్శవంతమైన గ్రామం ఉందంటే, నన్ను తీసుకువెళ్లమంటే చిమన్‌భాయి పటేల్, బాబూ భాయి పటేల్ వచ్చారు. వారు ఇప్పుడు లేదు. దురదృష్టవశాత్తు చనిపోయారు. ఆ ఊరికి వెళ్లాను. పంచాయితీ కాంపౌండ్‌లో మీటింగ్ పెట్టి ఊళ్లోని అందరు పెద్దలు వచ్చారు. గాంధి టోపీఅని అంటామే, ఆ ఖాదీ టోపిని వయస్సుతో నిమిత్తం లేకుండా 10 సంవత్సరాలు దాటిన వారి నుండి పెద్ద వారంతా కూడా టోపీ పెట్టుకున్నారు. ఆ ముఖ్యమంత్రిగారు నా పేరు రోశయ్యఅనీ, నేను ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చాననీ, సంపూర్ణ మద్యపాన నిషేధం ఎలా అమలు జరుగుతుందనేది తెలుసుకోవడానికి వచ్చారని చెప్పారు. మన రాష్ట్రంలో ఎలా జరుగుతుందని చెప్పమంటే, వారు ఒకరి తరువాత ఒకరు లేచి బ్రహ్మాండంగా జరుగుతోంది, మేము ఈ ఊర్లో త్రాగము కాక త్రాగము, సిగరెట్ త్రాగము, మా, ఊర్లో పాన్ దుకాణం లేదు, చిల్లర దుకాణం లేదు. వాస్తవానికి చిన్న చిన్న వన్నీ కూడా కోఆపరేటివ్ స్టోర్స్ నుండే దొరుకుతాయని చెప్పారు. మీ ఊర్లో హైస్కూల్ చూపమంటే, నే ను చూసాను. దానికి కిటికీలు, దర్వాజాలు లేవు. ఒక విధంగా అది పిర మిడ్ మాదిరిగా ఉంది. ఆ స్కూల్‌ని గాంధిగారు చూసి ఆశీర్వదించిన ది. అక్కడ రోడ్లు కూడా అధ్వాన్నంగా ఉన్నాయి. మేము పెద్దగా టాక్స్ వేయము, డెవలప్ చేయముఅని అన్నారు. బహుశా వారి అలవాటు కాబోలుఅని వింటూ ఉన్నాను. అక్కడ కిషన్‌రెడ్డి లాంటి ఒక యువకుడు ఉన్నాడు. అతను లేచారు. మీరు ఎక్కడ నుండో వచ్చారు, నన్ను నిజం చెప్పమంటారాఅని అడుగగా, నేను నిజంగా నేను తెలుసుకోవడానికి వచ్చాను, నిజం చెప్పమన్నాను. ఇక్కడ కూర్చున్న వారంతా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులో ఉందని చెప్పారు. ఇందులో 50 శాతం మంది ఊరి సరిహద్దు దాటి త్రాగిరాని వారు ఎవరున్నారో చెప్పమనండిఅని అన్నారు. బయటకు వెళ్లి మాంసాహారం తినని వారు 50 శాతం వరకూ ఎవరు ఉన్నారో చెప్పమనండిఅని

అన్నారు.కాబట్టి అలా ఆదర్శంగా పెట్టి దేశానికి మోసం చేయడం కాదు. సిగరేట్ మీద స్మోకింగ్ ఈజ్ ఇంజ్యూరియస్ టు హెల్త్‌అని ఉంటుంది. ప్రతి సిగరెట్ మీద అలా ఉంటుంది. నేను త్రాగను, ఎవరైనా త్రాగేటప్పుడు చూస్తూ ఉంటాను. ప్రతీ సిగరెట్ మీద స్లోగన్ ఉంటుంది. సిగరెట్ మ్యానుఫాక్చరర్‌ని అడిగాను. ఈ రకమైన నినాదాల అమ్మకాలు ఏమైనా తగ్గాయా అంటే, కాదన్నారు. కాబట్టి ఆ స్లోగన్‌ని ప్రతీ సిగరెట్ మీద వ్రాసినా ప్రతి పౌరుడు చూసినా, చూపడానికి ఆ విధంగా ప్రయత్నం చేసినా మార్పు రావడం లేదు. నేను ఎప్పుడూ త్రాగలేదు. దురదృష్టవశాత్తు తాగడం నాకు తెలియదు. ఆల్కాహాల్ గ్లాస్‌గానీ, సీసాకానీ ఎరుగను. నాకేమీ తెలియదు. నాకు త్రాగడాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యం లేదు. ప్రాక్టికల్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్కడ అమలుజరుగుతుందో అక్కడ ఆదాయం పెరుగుతుంది. కర్ణాటక, తమిళనాడులో టాక్స్‌లేకుండా పెద్ద ఎత్తున లారీలకు లారీలు వస్తూ ఉంటే పాలక పక్షంలో ఉన్న వారి పేరుతో వ్యాపారం జరుగుతూ ఉంటే రాష్ట్ర ఖజానా ఆదాయం ప్రక్కదారి పట్టి ఎటో పోతూ ఉంటే, దానిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. స్ట్రెంగ్తెన్ చేస్తున్నాము. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సరిగ్గా ఉండాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అడల్టరేషన్ వల్ల మనుషుల ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. డ్రైవ్ సక్రమంగా ఉండాలి. నాలుగు పోస్టులు అదనంగా అడిగితే, మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కానీ, మా అధికారులను కానీ, నన్నుకానీ అడిగితే సలహా చెప్పేదేమంటే, వీటన్నింటిని అంగీకరిస్తే ఇబ్బంది పడతాము. నేనైతే ముఖ్యమంత్రిగారు వేయగానే, నథింగ్ డూయింగ్‌అని చెప్పి, కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సవ్యంగా ఉండాలి కాబట్టి వారు అడిగిన పోస్టులు ఇవ్వాలి. ఫైనల్ ఆర్డర్ వేసిన తరువాత ఏమి చేస్తాము, ఓ.కె.,అని కొందరికి పెట్టమని వచ్చేస్తాను. కాబట్టి డ్రైవ్ పెంచి ఖజానాకు, వారికి కావలసింది ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నాము. మిగిలిన వాటి విషయంలో మిత్రులు వ్యాట్ గురించి మాట్లాడారు. మేము వచ్చిన తరువాత మొదలు పెట్టిన ప్రయత్నం కాదు. 1993-94 నుండి మన్‌మోహన్‌గారు ఈనాడు భారత ప్రధాన మంత్రిగా ఉన్న వారు కేంద్రంలో ఆర్థిక శాఖామాత్యులుగా ఉన్న రోజుల్లో, వారి అధ్యక్షతన ఒక ఎంపవర్డ్ కమిటి ఉండింది. అందులో ఇక్కడి ఆర్థిక శాఖామాత్యులు అందులో సభ్యులుగా ఉండడం వల్ల నేనూ వెళ్లాను. నర్సింహయ్యగారికి బాగా సన్నిహితులు, నాకూ అత్యంత గౌరవనీయులైన అశ్వినీదాస్‌గుప్త బెంగాల్ ఫైనాన్స్ మినిస్టర్ ఎంపవర్డ్ కమిటికి ఛైర్మన్ వారిని కావాలంటే అడగమనండి. టాక్స్‌ధరల్లో ఒక యూనిఫార్మిటి తేవాలని కాస్ట్ ఎఫెక్ట్ లేకుండా పన్ను మీద పన్ను, ధరలు పెరగకుండా ఉండడానికి, ఎవేజన్ లేకుండా ఉండడానికి అనేక ఆలోచనలతో చేసి వాట్ మొదలు పెట్టింది. మన రాష్ట్రంలో చట్టం చేసినా, 2002లో ఆ రోజు వ్యాట్ యాక్ట్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. మేము వచ్చిన తరువాత టాక్స్ ఎవేజన్‌కి అవకాశం లేకుండా చూస్తే, వ్యాపారులకు హెరాజ్‌మెంట్ లేకుండా చూస్తే, టాక్స్ కలెక్ట్ చేస్తూ రెవెన్యూ పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారు ఇక్కడ కూర్చున్నప్పుడు వ్యాట్ ఉండాలన్నారు.

ఉ.11.40

స్థలం మారి అక్కడకు (ప్రతిపక్షం) వెళ్లిన తరువాత, వ్యాట్ తీసుకు వచ్చి వ్యాపారస్థులను ఇబ్బంది పెడుతున్నారని వారు (తెలుగుదేశం) అంటున్నారు. 'వ్యాట్'పై దేశం మొత్తం మీద చాలా స్టడీ జరిగింది. అశ్వనీదాస్ గుప్తాగారు, సి.పి.ఎమ్. సీనియర్ నాయకుడు. వారి నేతృత్వంలో వ్యాట్‌పై ఆలోచనలు చేస్తున్నారు. నర్సింహయ్య గార్కి ఆయన తెలుసుకాబట్టి, వారి సూచనలను మేము తెలుసుకొంటున్నామో లేదో కావాలంటే తెలుసుకోండి. ఇవన్నీ చేస్తున్నాము.

మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించినంత వరకు, మా ప్రభుత్వానికి కుడా ఆందోళన కలిగిస్తోంది. ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించలేకపోతున్నామనే ఆవేదన, బాధ మాకు కూడా ఉంది. మన ముఖ్యమంత్రి గారు కూడా స్వయంగా డాక్టర్. కొంత కాలంపాటు ఆయన ప్రాక్టీస్ కూడా చేశారు. వారికి ఈ రంగంలో ఆపారమైన అనుభవం ఉంది. నాకు వైద్యుడిగా తెలియదు కానీ, పేషంట్‌గా పేషంట్‌కి ఉండే బాధలు నాకు అర్థమౌతాయి, కాబట్టే కొన్ని మార్పులు తీసుకురావాలని నేను అనేక సార్లు ప్రయత్నం చేస్తున్నాను. దీంట్లో బడ్జెటు పెంచడం కూడా ఒక భాగము. రెండవది డిపార్ట్‌మెంట్‌ని స్ట్రెంథెన్ చేయడం. మెడికల్ ఎడ్యుకేషన్ మన రాష్ట్రంలో ఎంత వీక్‌గా ఉందో గౌరవ సభ్యులందరికి తెలుసు. ఇక్కడ డాక్టరుగా ఉన్న వారందర్ని నేను ప్రాధేయపడి సలహాలు చెప్పమని అడుగుతున్నాను. సరైన ఎడ్యుకేషన్ లేదు. 77 కార్డియాలజీ పోస్టులకు 5గురు డాక్టర్లు పనిచేస్తున్నారు. 72 మంది other than cardiology డాక్టర్లు అక్కడ ఉన్నారు. ఒక గైనకాలజిస్ట్ వచ్చి నాకు గాంధీ ఆసుపత్రిలో పోస్టింగ్ కావాలని అడుగుతున్నారు. గైనకాలజిస్ట్ పోస్టు లేదని అంటే, వారు కార్డియాలజీ పోస్టులు ఉన్నాయి, అందులో వేయండి, నేను సర్దుకొంటాను ఫర్వాలేదని, ఎక్కడైనా వేయమని అంటున్నారు. 77మంది కార్డియాలజిస్టులు, 72మంది నాన్ కార్డియాలజిస్టులతో ఈ డిపార్ట్‌మెంట్ ఉంటే మెరుగైన సేవలు ఎట్లా లభ్యమౌతాయి. ప్రతి రోజు ఒక డాక్టర్‌ని, నేనో, దివాకరరెడ్డి గారో ఇతర మంత్రులో, శాసనసభ్యులో ఫలానా చోట ఫలానా వారిని వేయండని అడుగుతున్నారు. అర్బన్ ఏరియాల్లో ఎక్కువగా డిమాండ్ ఉంది. హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి లకు డాక్టర్లు వెళుతున్నారు. రూరల్ ఏరియాల్లో సర్వీసెస్ పూర్‌గా ఉన్నాయి. రూరల్ ఏరియాలను ఇంప్రూవ్ చేయాలి. గత 9 సంవత్సరాలుగా రెగ్యులర్ పే స్కేల్స్‌పై ఒక్క డాక్టర్‌ని కూడా నియమించలేదు. కాంట్రాక్ట్ బేసిస్‌పై నియామకాలు చేసుకొన్నారు. మీము దీన్నే కొనసాగిస్తూ, డా. రాజశేఖరరెడ్డి గారు ఫస్ట్ ఇన్‌స్టెన్స్‌లో వెయ్యి మంది డాక్టర్స్‌ని రెగ్యులర్ పే స్కేల్స్‌పై రిక్రూట్ చేయాలని చెప్పారు. సకల ప్రయత్నాలు చేస్తే 8వందల నుండి తొమ్మిది వందల మంది డాక్టర్ల పోస్టులను భర్తీ చేశాము. ఇంకా పోస్టులు ఉన్నాయి. ప్యారా మెడికల్ సిబ్బంది, నర్సులు....... స్టాఫ్ నర్సుల ఖాళీలు ఉంటే 1200 పోస్టులను రెగ్యులర్ పే స్కేల్స్‌పై రిక్రూట్‌మెంట్ చేయాలని మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదేశాలు ఇచ్చి భర్తీ చేస్తున్నాము. ఏజన్సీ ఏరియాల్లో విష జ్వరాలు వస్తున్నాయి. మలేరియా తదితర వ్యాధుల బారిన ఆక్కడి ప్రజలు పడుతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మందులు అందడంలేదన్న విషయాలను దృష్టిలో పెట్టుకొని రమారమి 190 పై చిలుకు మందికి పైగా ఏజన్సీ ఏరియాల్లో పనిచేయడానికి గాను నోటిఫికేషన్ ఇచ్చాము. ఏజన్సీ ఏరియాల్లో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, విల్లింగ్ గా ఉన్న వాళ్లు ధరఖాస్తులు పెట్టుకోండి, పది సంవత్సరాల పాటు తప్పకుండా ఏజన్సీ ఏరియాల్లో పనిచేయాలని, నెలకు అదనంగా మూడు వేల రూపాయలు ఏజన్సీ అలవెన్స్ ఇస్తామని అన్నాము. అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేస్తే వచ్చిన వారు ఆర్డర్స్ తీసుకొని, పది రోజులైన తరువాత వెళ్లిపోతున్నారు. మేము బాండ్‌ని కూడా ఎగ్జిక్యూట్ చేస్తున్నాము. బాండ్ ఎగ్జిక్యూట్ చేసిన బాండ్‌ని ప్రక్కన పెట్టి నన్ను హైదరాబాద్ వేయండి అని అడుగుతున్నారు. మీరు బాండ్ ఎగ్జిక్యూట్ చేసి విల్లింగ్‌నెస్ ఇచ్చారు హైదరాబాద్ ఎట్లా వేస్తామని మేమంటే ఇదేమి కొత్త విషయం కాదు, మీరుడిపార్ట్‌మెంట్‌కి కొత్త గానీ, చాలా కాలం నుండి అలాగే జరుగుతోంది, బాండ్ వ్రాస్తాము కానీ, దాన్ని పెద్దగా పట్టించుకోవద్దని అంటున్నారు. అధ్యక్షా, ఇన్‌స్టిట్యూషనల్ డెలివరి అయితే సేఫ్. 'సేఫ్ మదర్‌హుడ్ హెల్దీ ఛైల్డ్' తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని, ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలను ప్రోత్సహించడం కోసం రూ.795 కోట్లను కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొన్నాము. దీనికి గాను అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాము. ప్రచారమే కాకుండా 55,400మంది ఉమెన్ హెల్త్ వాలెంటీర్స్‌ని అప్పాయింట్‌మెంట్ చేస్తున్నాము. వారి డ్యూటి ఏమంటే, గ్రామీణ ప్రాంతాల్లో గర్భం ధరించిన సోదరీమణులు ఉంటే పిర్యాడికల్‌గా వారికి చెకప్ చేయించడం, డెలివరీ అయిన

సోదరీమణులకు వెయ్యి రూపాయలు ఇస్తాము. తీసుకు వెళ్లడానికి సహాయం చేసిన ఈ వాలెంటీర్లకు పర్ కేస్ ఇంతని చెప్పి నెలకు 5 నుండి ఆరు వందల రూపాయలు ఇస్తున్నాము. గైనకాలజిస్టులు 250మందిని 13000 రెగ్యులర్ పే స్కేల్ మరియు దీనికి అదనంగా పది వేల యాపాయలు ఇస్తాము రండి అంటే 250 మందికి సరిపడే ధరఖాస్తులు కూడా రావడం లేదు. వేకెన్సీ లు ఫిలప్ చేయడానికి, మెరుగైన సేవలు అందించడానికి పల్లెల్లో డాక్టర్లు ఉండడానికి మేము తలకాయపట్టుకొని మిత్రుల సలహాలు తీసుకొని రెవ్యూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. బడ్జెటుని కూడా పెంపు చేశాము. కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తోంది. యు.పి.ఏ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు చెప్పారు. సర్వశిక్షా అభయాన్ క్రింద ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఏ విధంగా సహాయం చేస్తున్నారో, అదే మాదిరిగా వైద్యంలో మెరుగైన సేవలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ బడ్జెటులో ఆ రకమైన ధోరణి, ఆ ఆలోచన ప్రతిబింబించే విధంగా వైద్యం విషయంలో కొంత శ్రద్ధ తీసుకొవడం జరిగింది. ఆ సహాయం తీసుకొని, వైద్య రంగాన్ని అభివృ ద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

వ్యవసాయ రంగానికి ఆధనిక వ్యవసాయ పరికరాలు అందించి, వ్యవసాయంలో మెళకువలు కల్పించి, విత్తనాలు, స్పూరియస్ పెస్టిసైడ్స్ లేకుండా చేయడానికి , అగ్రికల్చర్ మిషన్‌ని ప్రారంభిస్తున్నాము. అలాగే హెల్త్‌కి సంబంధించి, హెల్త్ మిషన్‌ని ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటు చేసి, నిపుణులైన వారి సలహాలు తీసుకొని రిఫాం చేయాలని అనుకొంటున్నాము. ఇంకా అనేకమైన ఆలోచనలు హెల్త్ రంగంలో చేయాలని అనుకొంటన్నాము. మెడికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి, క్వాలిఫైడ్ ప్రొఫెసర్స్ కావాలి. రిటైర్డ్ అయిన కూడా ఎమ్.సి.ఐ. రూల్ ప్రకారం 65 సంవత్సరాల వరకు వారు సర్వీస్ చేయవచ్చునిని అంటే, కేస్ బై కేస్ చూసి ఏ డిపార్ట్‌మెంట్‌లో, ఏ స్పెషాలిటీలో మనకు వేకెన్సీ భర్తీ చేయాలన్నది చూసి దొరికిన వారిని తసుకు వచ్చి వారి సర్వీసెస్‌ని ఉపయోగించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. అనేకమైన ఆలోచనలు చేస్తున్నాము. ఇవన్నీ కొంత వరకు సత్‌ఫలితాలను ఇస్తే మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉపయోగపడతాయని అనుకొంటున్నాను. నేను జనరల్‌గా మాట్లాడాను. ఇవన్నీ కూడా మీకు తెలియనివి కావు. చర్వితచరణమే అయినా, ఇన్నిసార్లు చెప్పావయ్యా అని అనకుండా మిత్రులకు వివరించడానికి ప్రయత్నం చేశాను. బడ్జెటు ప్రతిపాదనలను ఆమోదించి 2006-07, 2005-2006 కంటే మెరుగైన సంవత్సరంగా మనం తీర్చిదిద్దామనే కృషిలో మీ అందరి సహకారాన్ని అర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) :- అధ్యక్షా, బడ్జెటులో అన్ని రంగాలకు చాలా బ్రహ్మాండమైన కేటాయింపులు జరిగాయి. పురుషోత్తమ రెడ్డి గారు నిన్న మాట్లాడుతూ, పిల్లలకు ఏది కావాలంటే అది కొనిచ్చినా, వారు ఏడుస్తుంటే రెండు తగిలిస్తే ఏడుపు బంద్ చేస్తాడని చెప్పారు. బడ్జెటులో అనేక కేటాయింపులు జరిగిన సందర్భంగా అన్ని అడిగేను. అన్ని శాఖలకు సంబంధించిన వివరాలు ఇప్పుడు అడిగి సభా సమయం వృధా చేయను. ప్రత్యేకంగా ఇరిగేషన్ రంగంలో తెలంగాణా ప్రాంతానికి ఈ మధ్య జరిగిన కెటాయింపుల విషయలపై నే అడుగుతాను. కొన్ని క్లారిఫికేషన్స్ ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది.
ఉ.11.50

రాష్ట్రం మొత్తం మీద కాలువల క్రింద సాగుకాగల్గిన భూమి 13,45,979 హెక్టార్లు వుంటే తెలంగాణా ప్రాంతం నుంచి ప్రభుత్వ కాలువల క్రింద సాగు కల్గిన భూమి 1,15,603 హెక్టార్లు ఇది ఏమి చూపెడుతుంది. ఆంధ్ర ప్రాంతంలో 91 శాతం కాలువల క్రింద సాగు కల్గిన భూములకు సాగు నీరు ఇవ్వగల్గితే, తెలంగాణా

ప్రాంతానికి 8.5 శాతం . ఈ గణాంకాలు ఎక్కడివో కాదు మన బడ్జెట్‌లో చూపించిన గణాంకాలు నేను వర్కౌట్ చేశాను. ఈ కేటాయింపులు ఎవరికి చెందాలి, ఏ ప్రాంతానికి చెందాలి, 91 శాతం సాగుకాగల్గిన ప్రాంతానికి కేటాయింపులు జరుగుతాయా 8.5 శాతం ప్రాంతంలో కాలువల క్రింద సాగు కల్గిన ప్రాంతాలలో కేటాయింపు అవసరం ఉన్నదా అన్నది ఇక్కడ నిర్ధారించవలసిన అవసరం వున్నది. తెలంగాణాలోపంట భూమి మొత్తం 37 లక్షల 97 వేలు వుంటే కాలువల క్రింద సాగు కల్గింది కేవలం 3 శాతం . నా పాయింట్ కాలువల క్రింద నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం . తెలంగాణా ప్రాంతంలో కాలువ ద్వారా నీరు అందించని ప్రాంతానికి ఇంతకుముందు వారు జవాబులో చెబుతున్నారు, తీవ్రమైన భగీరథ ప్రయత్నం గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రయత్నం ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. భగీరథ ప్రయత్నం చేసిన సందర్భంగా ఆ నీరు ఏ ప్రాంతానికి చెందాలి, కేటాయింపులు ఎట్లా జరగాలి, సక్రమంగా జరిగాయా, అనేది చూడాలి. అందుకని 2004-05 సంవత్సరంలో మొత్తం కేటాయింపులు రు. 1051 కోట్ల 71 లక్షలు తెలంగాణా ప్రాంతానికి జరిగితే, అందులో ఖర్చు రు.781 కోట్ల 16 లక్షల అంటే దీని శాతం 74 శాతం కేటాయింపులు చూపెట్టినారు. ఇక్కడ ఖర్చు మాత్రం 74 శాతానికి మించ లేదు. ఇతర ప్రాంతాలకు చూస్తే కేటాయింపులు కంటే ఎక్కువ, మాట్లాడిన మిత్రులు కొంతమంది చెప్పినారు. తెలంగాణా ప్రాంతంలో అయితే గతంలో ప్రభుత్వాలు ఇట్లా ఉండబట్టే తెలంగాణా వెనుకబడి పోయింది. తెల ంగాణా ఉద్యమం రోజు రోజుకు ప్రస్ఫుటంగా బయటకు వస్తోంది. ఇప్పుడు తెలంగాణా వాదంతోటే తెలంగాణా ఉద్యమంతోటే కాంగ్రెస్, టిఆర్ఎస్ ఇద్దరం ఎన్నికల్లో పాలుపంచుకున్నాము. తెలంగాణా ప్రాంత వాసులు అందరు అనుకున్నారు, ''మాకు కనీసం ఇప్పుడయినా ఇద్దరం కలసి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నాం కనుక రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తరువాత మాకు మంచి కేటాయింపులు జరుగుతాయి'' అనుకున్నాము. అయితే 2004-05తెలంగాణా ప్రాంతంలో 74 శాతం కేటాయించిన నిధులలో 74 శాతం ఖర్చు చేయబడ్డది. ఆంధ్ర ప్రాంతానికి కేటాయించిన దాని కంటే 165 శాతం నిధులు ఎక్కువ ఖర్చు చేశారు. మీరు ఇచ్చిన గణాంకాల నుంచే రాబట్టాను. నేను వేరే తయారు చేసింది కాదు. తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకంగా సాగునీటి రంగంలో ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికి న్యాయం ఎట్లా జరిగినట్లు ? కేటాయింపులు విస్తీర్ణం ప్రకారంగా చేసిందా, లేదా? జనాభా లెక్కల ప్రకారంగా చేసిన కేటాయింపులయితేలో 40 శాతం తక్కువ రాకూడదు. ఈ సంవత్సరం కూడా ప్రాజెక్టులలో ప్రస్తుత కేటాయింపులు 30 శాతానికి మించలేదు. ప్రణాళికా పెట్టుబడులు సాగు నీటి రంగానికి ఈ సంవత్సరం 10 వేల కోట్లరూపాయలు దాకా కేటాయింపులు జరిగాయి. ఇందులో అయినా న్యాయమైన వాట తెలంగాణా ప్రాంత పెండింగ్ ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేందుకు తగిన విధంగా కేటాయింపులు జరిగాయా? ఇప్పుడు కూడా అట్లా జరగడం లేదు. తెలంగాణాలోని దేవాదుల తొలిదశ, గుత్పా, ఆలిసాగర్, దిండి ప్రాజెక్టులు 2 సంవత్సరాలు మేము చేస్తామని ప్రభుత్వం నిర్దేశించుకున్నది. ఇంకా రెండు సంవత్సరాలు అంటే 3 నెలలు ఉన్నది. 3 నెలల్లో ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సరైన నిధులు గత సంవత్సరం కేటాయింపులు అయినాయా? ఈ 3 నెలల్లో పూర్తి చేయగల్గుతారా? ప్రభుత్వ పరంగా దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. ఎస్ఎల్‌బిసి , శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్, భీమా ప్రాజెక్టు, కల్వకుర్తి నెట్టింపాడు, ఎల్లంపల్లి, దేవాదుల, దుమ్ముగూడెం ఈ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేయాలంటే 25 వేల కోట్ల రూపాయలు కావాలి ఏటా కేటాయింపులు 7 వేల కోట్ల రూపాయలకు తక్కువ కేటాయింపులు జరగకూడదు. 5 సంవత్సరాలలో పూర్తి చేయాలంటే, అందుకు భిన్నంగా కేటాయింపులు 3 వేల కోట్ల రూపాయలు కూడా దాటడం లేదు. అంటే రెండు సంవత్సరాలలో ప్రాజక్టులు పూర్తి చేసుకొనే అవకాశం లేదు. 5 సంవత్సరాలలో పూర్తి అయ్యే అవకాశం కల్పించే విధంగా కేటాయింపులు లేవు. ఇందులో తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకంగా మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్ర ప్రాంతం తరువాత అందరి కంటే ఎక్కువ భాగం నష్ట పోయిన జిల్లా దాదాపు

14 లక్షల మంది ప్రతి సంవత్సరం వలస పోతున్న జిల్లా. ఇక్కడ కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, పూర్తి అయితే 7 లక్షల ఎకరాలకు నీరు అందించగల్గుతాము. ఇవి అన్ని 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని మన ప్రతిపాదనలు, రెండుసంవత్సరాల కాలం అవుతోంది ఈ 2 సంవత్సరాలలో కేటాయింపులు ఎన్ని జరిగాయి? ఈ ప్రాజక్టులు పూర్తి కావాలంటే 6 వేల కోట్ల రూపాయలు కావాలి. కేటాయింపులు ఎంత జరిగాయి? 530 కోట్ల రూపాయలు కంటే మించలేదు. ఈ 5 సంవత్సరాలలో ఎన్ని పూర్తి చేస్తారు, నిధులు ఏవి, మీ భగీరథ ప్రయత్నాలలో మా మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు అందుతాయా లేదా? తెలంగాణాలోని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ఏమి కావలి ? ఎస్‌ఆర్‌ఎస్‌పి రెండవ దశ ఫ్లడ్ ఫ్లో కెనాల్ అవి పూర్తి చేయాలంటే 5 వేల కోట్ల రూపాయలు అవసరం, కేటాయింపు మాత్రం 658 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ లేదు. మరి పూర్తి ఎట్లా అవుతుంది? ఎన్ని సంవత్సరాలలో అవుతుంది. గతంలో నిర్లక్ష్యం చేయబడ్డట్టు ఇప్పుడు కూడా అదే నిర్లక్ష్య ధోరణి నిరంతరంగా కొనసాగుతోంది . ప్రభుత్వ కేటాయింపులు ఏమి బహిర్గతం చేయగల్గుతుంది? ఏమి చాటి చెప్పగల్గుతుంది? తెలంగాణాప్రాంతంలో గతంలో ఉన్న ప్రభుత్వాలలో లాగానే మేము కూడా వారి కంటే తక్కువ తినలేదు. మా కేటాయింపులు కూడా అట్లాగే వుంటుందని కేటాయింపుల ద్వారా ఇది చాలా స్పష్టంగాప్రభుత్వం నివేదించగల్గింది. గోదావరి జలాలు తెలంగాణాను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రిగారు ఒక విషయం చెబుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో ప్రతి ఎకరానికి గోదావరి నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

మ.12.00

గోదావరి నదీజలాలు సక్రమంగా వాడుకోవాలంటే ఎల్లంపల్లి, ప్రాణహిత, చేవెళ్ల, దేవాదుల, దుమ్మగూడెంలకు 5 సంవత్సరాలలో ఎంత కేటాయిస్తే పూర్తవుతాయి? రూ.5,000 కోట్లకు తక్కువ కేటాయింపులు ఉన్నట్లయితే ఈ ప్రాజెక్ట్‌లు పూర్తిచేయలేరు. మీరు కేటాయించింది రూ.1,232 కోట్లు. ఆ ప్రాజెక్ట్‌లు పూర్తిచేయాలంటే రూ.5,000 కోట్లకు తక్కువకాకుండా కావాలి. వాస్తవాలు ఇలా ఉంటే మీరు తెలంగాణా ప్రాంతమంతా భగీరథ ప్రయత్నంతో, జలయజ్ఞంతో సస్యశ్యామలం అవుతుంది, పచ్చగా తయారుచేస్తామని అంటున్నారు.

MR. SPEAKER: You ask for clarifications. This is not proper. మీ పార్టీ తరపున మాట్లాడారు, మినిస్టర్‌గారు రిప్లై ఇచ్చారు. ఫర్‌దర్ క్లారిఫికేషన్స్ ఏమైనా ఉంటే అడగండి.

డా. జి. విజయరామారావు: ఇవన్నీ క్లారిఫికేషన్స్ సర్. రెండేళ్లలో, అయిదేళ్లలో నిర్దేశించినట్లుగా ప్రాజెక్ట్‌లు పూర్తిచేసుకోవటానికి సరిపోయే నిధులు కేటాయించలేదు. అవి ఎన్నడు పూర్తవుతాయని మీద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. గోదావరి నదిపైన నిర్మిస్తున్న 6 ప్రాజెక్ట్‌లకు కేవలం రూ.1,232 కోట్లు కేటాయించారు. కొన్నింటికి పర్మిషన్స్ ఉన్నాయి. పర్మిషన్స్ ఉన్నవాటికి, లేనివాటికి అన్నీ కలిపితే మీ కేటాయింపులు రూ.1,232 కోట్లు దాటలేదు. ఏ అనుమతులులేని, అనుమతులురాని పోలవరానికి మాత్రం రూ.1,530 కోట్లు కేటాయించారు. పక్షపాత ధోరణి స్పష్టంగా కన్పిస్తోంది. కొన్ని ప్రాంతాలకు అదనంగా నిధులను అనుకున్నవిధంగా కేటాయించగలుగుతాము, తరలించుకుపోగలుగుతాము తెలంగాణా ప్రాంతానికి మాత్రం గతంలో జరిగిన నిర్లక్ష్యాన్ని ఇంకా కొనసాగించే విధంగా మా కేటాయింపులు ఉంటాయని బడ్జెట్‌లో ఈ కేటాయింపులద్వారా చాలా స్పష్టంగా బహిర్గతమవుతుంది. వీటిని సరిచేసే అవకాశం ఉన్నదా?

ముఖ్యమంత్రిగారు డాక్టర్. నేను కూడా ప్రాక్టీస్‌చేసి వచ్చిన వాడినే. ఎవరైనా ఎక్కువ జ్వరంతో మా దవాఖానాకు వస్తే వరుసలో కూర్చోపెట్టకుండా ప్రక్కకు తీసుకువచ్చి మందులు ఇస్తాము. రోగంనుండి బయటపడేందుకు మందులేకాక హై కేలరీ వేల్యూ సప్లిమెంటేషన్, పండ్లు వారికి అవసరమైతే సజెస్ట్ చేస్తాము. తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం. ముఖ్యమంత్రిగారు, ఇతర శాసనసభ్యులు అనేకమంది మాట్లాడుతూ తెలంగాణా వెనుకబడిన ప్రాంతమని అనేకమార్లు చెబుతున్న సందర్భంగా వెనుకబడిన ప్రాంతం, సిక్ అయిన ప్రాంతం జబ్బునుండి, రోగంనుండి బయటపడేందుకు మీరు ఇచ్చే అదనపు నిధులు, మందులు ఏమైనా ఉన్నాయా? మీరేమి చెప్పకుండా మమ్మల్ని లొల్లి చేస్తున్నామనటం ఎంతవరకు న్యాయం?

మిస్టర్ స్పీకర్: మీరు డాక్టర్. వంద ప్రశ్నలు అడిగి అన్నింటికి రిప్లై చెప్పమంటే ఎట్లా? స్పెసిఫిక్‌గా ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది.

డా. జి. విజయరామారావు: అన్ని అంశాలు లేవనెత్తటం లేదు. అనేక శాఖలకు సంబంధించిన విషయాలను లేవనెత్తటం లేదు. కేవలం ఇరిగేషన్ శాఖకు సంబంధించి తెలంగాణా, ఇతర ప్రాంతాలకు కేటాయించిన కేటాయింపులను మాత్రమే మీ ముందు చెప్పాను. తెలంగాణా ప్రాంతంలో రెండు, అయిదు సంవత్సరాలలో ప్రతిపాదించిన అనేక ప్రాజెక్ట్‌లకు కేటాయింపులుచేసి పూర్తిచేసే అవకాశాలు ఎంతవరకు ఉన్నాయని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన విజయరామారావుగారు మాటాడుతూ తెలంగాణా ప్రాంతంపై తగినటువంటి శ్రద్ధ చూపించలేదని, ఈ విధానం కొనసాగించకూడదంటూ వారు ఆవేదనతో చెప్పారు. 1994-95 నుండి 2003-04 వరకు, పది సంవత్సరాలలో, ఆంధ్ర రీజియన్‌లో మొత్తం రూ.2,325.13 కోట్లు, రాయలసీమలో రూ.3,510.93 కోట్లు, తెలంగాణాలో రూ.4,556.83 కోట్లు ఖర్చుపెట్టారు. 2004-05లో అంటే రాజశేఖరరెడ్డిగారు బాధ్యత తీసుకున్న తరువాత ఆంధ్ర ప్రాంతానికి రూ.786.77 కోట్లు, రాయలసీమలో రూ.781.36 కోట్లు, రాయలసీమ ప్రాంతానికి రూ.1,762.96 కోట్లు కేటాయించటం జరిగింది. 2005-06 సంవత్సరానికిగాను ఆంధ్ర ప్రాంతానికి రూ.886.35 కోట్లు, రాయలసీమలో రూ.484.85 కోట్లు, తెలంగాణా ప్రాంతంలో రూ.2,200.48 కోట్లు కేటాయించటం జరిగింది. బడ్జెట్ ఎస్టిమేట్ రూ.6,300 కోట్లు, ఇంకా ఎక్స్‌పెండిచర్ ఫిగర్స్ రావాలి. ఇప్పుడు నేను 10 సంవత్సరాలలో చెప్పింది యాక్చ్యువల్ ఎక్స్‌పెండిచర్, not allotment. 2006-07లో ఇప్పుడు చర్చిస్తున్న బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం తెలంగాణాలోని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌కు రూ.3,296 కోట్లు కేటాయించాము. ఆ మేజర్ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన బడ్జెట్ రూ.7,559 కోట్లు. అంటే తెలంగాణా ప్రాంతానికి 43.6% వచ్చే సంవత్సరం ప్రపోజల్స్‌లో తెలంగాణా ప్రాంతానికే కేటాయించాము. నావద్ద ప్రాజెక్ట్‌వైజ్‌గా కూడా ఉన్నాయి. వివరాలు కావాలంటే పంపుతాను. తెలంగాణాను నిర్లక్ష్యంచేసే ప్రశ్నేలేదు. తప్పనిసరిగా తెలంగాణా ప్రాంతంపట్ల చూపించవలసిన ఇతోధికమైన శ్రద్ధ చూపిస్తూ సభ్యులందరి అభిప్రాయం ప్రకారంగా గోదావరి వాటర్ యుటిలైజేషన్‌పై ప్రత్యేకమైన శ్రద్ద తీసుకునే ఉద్దేశ్యంతో దీనికి హెచ్చు కేటాయింపులు చేయటం జరిగింది. ఎంత ఎలాట్ చేశాము, ఎంత ఖర్చు అయినదనే ఇయర్‌వైజ్ ఎకౌంట్స్ కూడా ఉన్నాయి. 2006-07 బడ్జెట్ ప్రపోజల్స్ ప్రాజెక్ట్‌వైజ్‌గా ఇచ్చాము. ఇరిగేషన్ డిమాండ్స్ ఉంటాయి కాబట్టి మీకు ఇంకా వివరాలు కావాలంటే లక్ష్మయ్యగారు ఇస్తారు. కూర్చుని చూచుకోవచ్చు, దాంట్లో రహస్యమేమీ లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, రోశయ్యగారు డిపార్ట్‌మెంటల్‌వారీగా అన్ని శాఖలతో సహా చెప్పారు. పెద్ద మనిషి కాబట్టి కొన్నింటిని పరిశీలించారు, కొన్నింటిని పరిశీలన చేయలేదు. స్పెసిఫిక్‌గా, వారికి అర్థమయ్యేవిధంగా, ప్రజలకు కావలసిన రెండు, మూడు క్లారిఫికేషన్స్ అడుగుతాను. వరల్డ్‌బ్యాంక్ అప్పు ఇచ్చే సమయంలో షరతులు విధించటం, ప్రజా వ్యతిరేకమైన అంశాలు పెట్టటంవంటివి చేస్తే తలాడించమని అన్నారు. సత్వరమే చెప్పినందుకు ధన్యవాదాలు. అయితే మాటలకు, చేతలకు పొంతన కుదరటంలేదు. ప్రపంచబ్యాంక్ అంటే భూతమని అనటంలేదు. అయితే అది సంక్షేమ రంగానికి కోత పెట్టమని చెబుతుంది. గతంలో పరిపాలించిన పాలకులు చేసింది అదే. సంక్షేమ రంగానికి కోత పెట్టారు. మీరు కోత పెట్టమని చెప్పుకుంటూనే చేస్తున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు సంబంధించి ప్రజలు 75% పైనే ఉన్నారు. గ్రామీణ అభివృద్ధికి 6.6% తగ్గింది, ఆరోగ్యానికి 18%, వ్యవసాయం మరియు ఎలైడ్ సెక్టార్స్‌కు 15% తగ్గించారు. సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి, ఎస్.సి.లకు సంబంధించి రూ.1,080 కోట్లు బదులు రూ.500 కోట్లు పెట్టారు. బి.సి. వెల్ఫేర్‌కు రూ.403 కోట్లు ఉంటే రూ.263 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. వీరి సంక్షేమం కోసం ఖర్చుపెట్టేవద్ద, సవరించే బడ్జెట్‌వద్ద రాజ్యాంగపరమైన వెసులుబాటును తీసుకున్నారు. సప్లిమెంటరీ బడ్జెట్‌లో మీరు ఈవిధంగా చేశారు. దీనివల్ల సంక్షేమం దెబ్బతింటుంది.

సంక్షేమం దెబ్బతినకుండా ఉండటానికి డాక్టర్ అంబేద్కర్ నవంబర్ 25, 1949 నాడే చెప్పారు. రాజ్యాంగం మరో రెండు నెలల్లో అమలవుతుందన్న నాడే చెప్పారు. సంక్షేమరంగానికి కోతపెడితే దళితులు మరింత పేదవారవుతారని, పెద్దవారు మరింత పెద్దవారవుతారని చెప్పారు. సంక్షేమం అనేది కూడా రాజ్యాంగంయొక్క స్ఫూర్తి. ఈ రాజ్యాంగ స్ఫూర్తిని ఎందుకు తీసుకోరు? ఇది ప్రధానమైనది. ఆదేశిక సూత్రాలలో ఉన్నది కాబట్టే రాజ్యాంగస్ఫూర్తి అంటున్నాను. ఫండమెంటల్ రైట్స్ అయితే we have to proceed in the Court of Law. రోశయ్యగారు ఆ స్ఫూర్తిని ఎందుకు తీసుకోరు? పరోక్షంగా ప్రపంచబ్యాంక్ భూతం ఉన్నదా అనే భయం అవుతుంది. ఇది ఆలోచించి చెప్పండి. రెండవ విషయం ఏమంటే మంత్రిగారు మాట్లాడుతూ గుజరాత్, మహాత్మాగాంధీగారి రిఫరెన్స్ చెప్పారు. మా సోదరుడు, గౌరవనీయులైన రెవెన్యూ మంత్రిగారు గతంలో బెల్ట్ షాపులగురించి చేసిన వాదంవలన రెండున్నర గంటలు సభ స్థంభించినది. బెల్ట్ షాపులు ఏరకంగా ఆదాయానికి గండికొడుతున్నాయి, ఏరకంగా ప్రజలను మత్తులో ముంచుతున్నాయో చెప్పాము. అక్కడనుండి ఇక్కడకు పోయిన తరువాత మీ వాదంలో ఏమైనా తేడా వచ్చిందేమో అది కూడా ఆలోచించి చెప్పండి.

మ.12.10

ఇక ఆరోగ్యానికి సంబంధించి..... సరే.... మీరు ప్రయత్నం చేస్తున్నారు. వయసుకు మించి మీరు ఆరోగ్యం కోసం పని చేస్తున్నారనే విధంగా మీరు పని చేస్తున్నారు. కాని రెండు సంవత్సరాలైంది ఏమైనా మార్పు వచ్చిందా? ఆసుపత్రుల విషయంలో కాని డాక్టర్ల విషయంలో కాని, ఇతర సిబ్బంది నిర్లక్ష్యం విషయంలో కాని, మందుల విషయంలో కాని, ఆపరేషన్ల విషయంలో కాని, చికిత్స విషయంలో కాని మొత్తం ఆరోగ్యం విషయంలో ఆవగింజంతైనా మార్పు వచ్చిందా మీరు వచ్చిన ఈ రెండు సంవత్సరాలలో? ఇంక మిగిలింది మూడు సంవత్సరాలే. ఈ మూడు సంవత్సరాలలో కూడా ఆఖరి సంవత్సరం ఎన్నికల సంవత్సరం అవుతుంది కాబట్టి ఎవరి మంచి వారు చూసుకుంటాము. కనుక మిగిలింది ఇక రెండు సంవత్సరాలే. ఎప్పటి వరకు చేయగలుగుతారు? ఇక వ్యాట్‌కు సంబంధించి...... నేను మొత్తానికి మొత్తం అనడం లేదు. పోయిన సారి ఈ హౌస్‌లో చర్చించాము. దాని తరువాత దీనిని అమలు చేస్తున్నాము. అది ఒక భాగం. వస్త్ర పరిశ్రమకు

సంబంధించి మనం ఏ రాష్ట్రంలో కూడా వేయనటువంటి నాలుగు శాతం వేస్తున్నాము. అది కాస్తా ఇంకొక 15 శాతానికి పెరిగి సమారు నూటికి 19 రూపాయలకు చేరుకోవడం వల్ల వస్త్ర పరిశ్రమ, వస్త్రాలు వుత్పత్తి చేసే కార్మికుల పొట్ట కొట్టబడుతుంది. వాళ్లను ఆకలిచావులకు నెట్టబడుతుంది. ఇది ఆలోచిస్తారా? ఇది ఓన్లీ టు ది ఎక్స్‌టెంట్ ఆఫ్ బట్టల పరిశ్రమ వరకు మాత్రమే నేను అడిగేది. వస్త్ర పరిశ్రమ మీద వేసిన వ్యాట్‌కు సంబంధించి మాత్రమే చెబుతున్నాను. ఇక రేషనలైజేషన్ ఆఫ్ ప్రాజెక్ట్స్‌కు సంబంధించి, ప్రాజెక్టు నిర్మాణాలలో జరుగుతున్న దుబారాల గురించి నేను స్పష్టంగా చెప్పాను. దాని గురించి ఏమీ మాట్లాడడం లేదు. నేను ఈ సందర్భంగా గౌరవనీయులైన ఆర్థిక మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కోరేదేమంటే తెలంగాణా ప్రాంతానికి సంబంధించి బాగా వుపయోగపడే గోదావరి నీళ్ల విషయంలో కాని, ఇప్పుడు ఎస్ ఎల్ బి సి కి సంబంధించిన టన్నెల్ విషయంలో కాని, ఇచ్చంపల్లి, దేవాదుల, దుమ్ముగూడెం, వీటన్నిటికి సంబంధించి నేను కోరేదేమిటంటే పోలవరం ప్రాజెక్టుకు రు. 1300 కోట్లు కేటాయించారు కాబట్టి మీకు ఆర్థికపరమైన వెసులుబాటు వుండాలి కాబట్టి మీరు తాటిపూడి, పుష్కరం లిఫ్టులను వుంచండి. వాటితో మీరనుకున్న ఇరిగేటెడ్ ఏరియా వుంచండి. దానిలో కొంత తగ్గించైనా సరే ఇప్పుడు చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించిన 168 టి ఎం సిల నీరు లిఫ్ట్ చేస్తామని అనుకుంటున్నారు. అలాగే ఇచ్చంపల్లికి సంబంధించి కూడా మనం ఏమైనా ఆలోచిస్తే మంచిది కదా? దానితోకొంత ప్రయోజనం కలుగుతుంది.

ఇక విద్యుత్‌కు సంబంధించి మీరు గత సంవత్సరం రు. 1600 కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం రు. 1400 కోట్లే చేశారు రోశయ్య గారు. రు. 263 కోట్ల కోసం జెన్‌కో వారు చేయి చాపుతున్నారు మా సంగతేమిటి, మాకు నష్టమని. మీరు అది ఎట్లా ఇస్తారు? సబ్సిడీ ఎట్లా కొనసాగిస్తారు? మొత్తం 24 లక్షల కరెంట్ మోటార్లలో 50 శాతం మోటార్లు అల్లాడుతున్న వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతంలోనే వున్నాయి. తరువాత రాయలసీమ మిగిలిన ప్రాంతానికి సంబంధించినవి. ఏమన్నా అంటే ఎనర్జీ సేవింగ్స్ చేస్తామంటారు. ఈ రు. 200 కోట్లు తగ్గించి ఏవిధంగా ఎనర్జీ సేవింగ్స్ చేస్తారో మేము నమ్మడానికి సిద్ధంగా లేము. ఎనర్జీ సేవ్ చేస్తున్నారు గతం కంటే. నేను కాదనడం లేదు. లైన్ లాసెస్ తగ్గించారు. సరే. కాని ఈ విధంగా రెండు వందల కోట్లు తగ్గించి ఎట్లా చేస్తారు? కనుక పి పి ఎ లను ఒకసారి చూడండి. గతంలో ఇక్కడున్నప్పుడు పి పి ఎ లను తప్పకుండా సమీక్షిస్తామని చెప్పారు. వాటిని సమీక్షిస్తే ప్రయోజనం వుంటుంది. మనం డీమ్‌డ్ టు బి కన్స్యూమ్‌డ్ అనే దానిపై బాగా పేమెంట్స్ చేస్తున్నాము. అది ఒకసారి ఆలోచించండి. మనం చెబుతున్న టు బి డెవలప్‌డ్ ప్రతిపాదనల వల్ల ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. మన నిజామాబాదు పక్కనున్న బాసరలో ఐ ఐ టి పెట్టాలనుకున్నాము. అదేవిధంగా ఇతర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి ప్రతిపాదిస్తున్న విధంగా రావడం లేదు. దీని వల్ల ప్రాంతీయ అసమానతలు పెరిగిపోతున్నాయి. మనం చేసే డెవలప్‌మెంట్ వల్ల, ప్రపోజ్డ్ డెవలప్‌మెంట్ వల్ల అసమానతలు, ప్రాంతీయ వాదాలు పెరుగుతున్నాయి. అందువల్లనే తెలంగాణా ప్రాంతంలోని మహబూబ్‌నగర్ జిల్లా మరియు రాయలసీమలోని అనంతపురం జిల్లాలోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి సంబంధించి వలసలు పోతున్న ప్రజల ఇబ్బందుల గురించి ఆలోచించమంటున్నాము. కాని మీ బడ్జెట్ అటు చెప్పడం లేదు. నిన్ననే చెప్పాము. ఎస్‌సి, ఎస్‌టి లకు సంబంధించి ఒకటే పూల్‌గా మీరు వెయ్యి కోట్లరూపాయలు పెడతామని చెప్పి మీరు రు. 500 కోట్లే ఖర్చు పెట్టారు. సింగిల్ విండో సిస్టంగా ప్రత్యేమైన ఏజెన్సీని పెట్టి ఖర్చు పెడితే బాగుంటుదని చెప్పాము. కాని అటు వైపు మీ ఆలోచన పోవడం లేదు. అన్నం తినేటప్పుడు పెద్దవాళ్లు ఏమి చేస్తారండీ? అన్నం కలిపిన తరువాత మొక్కినట్లు మొక్కి, ఆ తరువాత తింటారు. మీరు కూడా నిధులు మాకు మొక్కినట్లు మొక్కి, అటువైపు డైవర్ట్ చేస్తున్నారు. మా నిధులు మాకు ఇవ్వమని చెప్పడం కోసమే ఒక ప్రత్యేకమైన పూల్ పెట్టాలని చెప్పాము. ఇక

ఉపాధికి సంబంధించి నిరుద్యోగులు ఎంతో మంది వున్నారు. వారు డి ఎస్ సి కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఖాళీలు నింపండి. ఎపి పి ఎస్ సి కి డైరెక్షన్ ఇవ్వండి. మీరు అంతకుముందు చెప్పారు. కాని ఇప్పుడు అటువెపు పోకపోవడం అత్యంత బాధాకరంగా వుంది. ఈ విషయం ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. మన బడ్జెట్‌లో ఆ రకమైన అశాంతి లేకుండా, ఆందోళన లేకుండా మన బడ్జెట్ వుండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక శాంతిభద్రతలకు సంబంధించి రోశయ్య గారు అటు ఆలోచించడం లేదు. నిన్న విశాఖపట్నంలో గౌరవ హోం శాఖ మంత్రి జానా రెడ్డి గారు, పురపాలక శాఖ మంత్రి గారు ఇద్దరూ వచ్చి మా వాళ్లు ధర్నా చేస్తున్న సందర్భంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని, రేషన్ కార్డ్స్ ఇస్తామని , కనీస అవసరాలు తీరుస్తామని అండర్‌టేకింగ్ ఇచ్చారు. అదే అడిగితే విపరీతంగా దెబ్బలు కొట్టారు. ఆఖరికి మా రాష్ట్రపార్టీ సెక్రటేరియట్‌కి చెందిన నర్సింగ్ రావును పళ్లూడగొట్టినంత పని చేశారు. అన్నవస్త్రాల కోసం పోతే వున్న వస్త్రాలు వూడదీశారన్నట్లు మన పోలీసులు వ్యవహరిస్తున్నారు. అండర్‌టేకింగ్స్ ఇచ్చిన వాటి విషయంలోనే మన పోలీసుల పరిస్థితి ఇలా వుంది. ప్రజా హక్కులు అంటేనే కొడతారాండీ? మేముబడ్జెకు సంబంధించి కొన్ని సవరణలు గవర్నర్ గారి ప్రసంగం సమయంలోనే ప్రతిపాదించడం జరిగింది. జయతి ఘోష్ కమీషన్‌సిఫారసుల అమలు గురించి, తదితర సమస్యల గురించి చాలా వున్నాయి. గత సంవత్సరంలో బడ్జెట్‌కు సంబంధించి రు. 59 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పి అందులో ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేదు. మీకు వడ్డీ రూపంలో కాని, మీరిచ్చిన వడ్డీ రాయితీలు కాని, టెన్త్ ఫైనాన్స్ కమీషన్ నుండి వచ్చిన డబ్బు కాని మొత్తం నాలుగువేల కోట్ల పై చిలుకు మీకు మిగిలిపోయాయి. అవి కూడా ఖర్చు పెట్టలేదు. పెట్టాల్సిన ఖర్చులే పెట్టకుండా ఓ డి. కి పోవడం లేదని చెప్పడం గొప్ప కాదు. ఓ. డి.కి పోకుండానే పెట్టాల్సిన ఖర్చులు పెడితే అప్పుడు శభాష్ రోశయ్య గారూ ఖర్చు పెట్టారని అనుకుంటాము. బయటి నుండి తేకుండానే ఖర్చు పెట్టారనుకుంటాము. మీరు బయట నుండి తేరు. మా పొట్టలు ఎండబెడతారు. మా దగ్గర వుండే ఎస్ సి లు. అంటే ఎరుకల వాళ్లు. అంటుంటారు. గుర్రంచు . గర్రంచు. గవ్వ బోడిల్లే. అంటారు వాళ్ల భాషలో . నీవు ఎంత మొత్తుకున్నా పైసా కూడా తీయనని దాని అర్థం. రోశయ్య గారూ మీరు పైసలు తీయడం కాదు. మిగిలిన పైసలే ఖర్చు పెట్టకుంటే ఎట్లా అవుతుంది? బీసీలకు సంబంధించి సాగర్‌లోని రెసిడెన్షియల్ స్కూల్ కు మూడు నాలుగు మాసాలకు డబ్బులు ఇస్తారు. అది రీజనల్ బీసీ రెసిడెన్షియల్ కాలేజి. ఆరు, ఏడు జిల్లాలకు సంబంధించినది. ద్రవ్య వినియోగంలో ద్రవ్యానికి సంబంధించి రాబడిలో రకరకాల వేరియేషన్స్ వున్నాయి. మీరు ఆ వైపు కూడా ఆలోచించండి. మీరు పోనిచ్చే దగ్గర మొత్తం గేట్ బంద్ చేయడం కాదు. రానివ్వండి.... పోనివ్వండి.... ఒకేవైపు కాకుండా స్లూయిస్ అన్ని వైపులా పోయేటట్లు చూడండి. మరీ పేదలు అటు వైపు పోకుండా అడ్డుకట్టలు వేస్తున్నారు. అట్లా కాకుండా 75 శాతం వున్న ఎస్ సి., ఎస్ టి., బీసీ., మైనారిటీల గురించి ఆలోచించమని, ఈ బడ్జెట్‌కు సంబంధించి అన్ని అంశాలను మరొకసారి రోశయ్య గారు చూడాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: సార్, అన్ని కలిపి చెప్పాలంటే కొంచెం కష్టం అయినప్పటికీ సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించినంత వరకు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో కొంచెం తగ్గించిన మాట వాస్తవం. సార్, రెసిడెన్షియల్ స్కూల్స్ కన్‌స్ట్రక్షన్‌లో జాప్యం జరిగినందువల్ల రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో తగ్గించారు. కాని నెక్స్ట్ ఇయర్‌లో అది కంప్లీట్ చేయడం జరిగింది. ఇక వెల్ఫేర్ మెజర్స్ అంటే నర్సింహయ్య గారు కాని, మిగిలిన పెద్దలందరూ కూడా డైరెక్ట్‌గా ఏ డిపార్ట్‌మెంటుకు ఎంత కేటాయించారో దాని మీద ఆధారపడి మాట్లాడుతున్నారు. అది మాత్రమే కాకుండా దేరార్ సర్టన్ కామన్ ప్రోగ్రామ్స్ అధ్యక్షా. ఈ కామన్ ప్రోగ్రామ్స్‌లో హౌసింగ్ కూడా వుంది. హౌసింగ్ క్రింద 2005-06లో రు. 724 కోట్లు వుంటే 2006-07కి దానిని రు. 1824 కోట్లకి పెంచాము. ఇది కన్సిడరబుల్

అమౌంట్ ఆఫ్ ఇంక్రీజ్...... అలాగే హౌస్ సైట్స్‌కి సంబంధించినంతవరకు గతంలో నామ మాత్రంగా కూడా వుండేది కాదు. అలాంటిది 2005-06లో రు. 20 కోట్లు పెట్టాము.

మ.12.20

నెక్స్ట్ ఇయర్‌కు రూ. 500కోట్లు పెట్టాం, రూరల్ ఏరియాస్‌కు రూ. 400కోట్లు, అర్బన్ ఏరియాస్‌కు రూ. 100కోట్లు పెట్టాం . ఇవన్నీ కూడా కామన్‌గా వస్తాయి. వెల్ఫేర్ మెజర్స్ అన్నవి బిసి, మైనారిటీస్ గాని ఇతర వీకర్ సెక్షన్స్ గాని వీళ్లందరికీ కూడా కామన్‌గా పూల్ నుంచి వస్తాయి. సాంఘిక సంక్షేమ రంగానికి ప్లాన్ క్రింద రూ. 500కోట్లుంటే దాన్ని నెక్స్ట్ ఇయర్‌కు రూ. 1181 కోట్లకు పెంచడం జరిగింది. గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి రూ. 100 కోట్లు కేటాయించాం . షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, వెనుక బడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాల కోసం రూ. 500 కోట్లు పెట్టాం, ఈ విష యాన్ని ఇంతకు ముందు కూడా చెప్పాను. సాంఘిక సంక్షేమ రంగానికి నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద రూ. 348.86 కోట్ల నుంచి రూ. 369.82 కోట్లకు అంటే కొంచమే పెంచడం జరిగింది. డైట్ ఛార్జెస్ నిమిత్తం కేటా యింపులను రూ. 20 కోట్లకు పెంచడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ పాఠశాల భవనాల నిర్మాణానికి తక్కువ ఖర్చు కారణంగా సవరించిన బడ్జెటులో తగ్గించాం . నెక్స్ట్ యియర్ మళ్లీ పెంచుతున్నాం . గిరిజన సంక్షేమానికి ప్రణాళికా కేటాయింపులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 509 కోట్లను కేటాయించడం జరిగింది. అలాగే వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కూడా తగినటువంటి శ్రద్ధ తీసుకుంటున్నాం . వెనుకబడిన తరగతుల సంక్షేమ కేటాయింపులను ప్రస్తుత బడ్జెటు అంచనాలలో వున్న రూ. 300 కోట్ల నుంచి సవరించిన అంచనాల ప్రకారం 2006-07 ఆర్థిక సంవత్సరానికి రూ. 391 కోట్లకు పెంచడం జరిగింది. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రణాళికా కేటాయింపును సవరించిన అంచ నాల్లో రూ. 212కోట్లుగా నిర్ణయించాం . దయచేసి ఇది అర్థం చేసుకోవాలి, జీతాలకు సంబంధించినంత వరకు ఈ పద్దును ప్లాన్ నుంచి నాన్ ప్లాన్‌కు బదిలీ చేశారు. ప్రణాళికేతర కేటాయింపులు బడ్జెటు అంచనాలు 2005-06 లో చెప్పినట్లుగా రూ. 86 కోట్ల నుంచి సవరించిన అంచనాలలో రూ. 136 కోట్లకు , 2006-07 ఆర్థిక సంవత్సరానికి రూ. 171 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం రూ. 40 కోట్ల జీతాల పద్దును ప్రణాళిక నుంచి ప్రణాళికేతర పద్దులకు బదిలీ చేయడం మరియు డైట్ ఛార్జెస్‌కు రూ. 15 కోట్లు అదనంగా కేటాయించడం . మొత్తం మీద వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి రూ. 90 కోట్లు పెంచాం . మిత్రులు అక్బరుద్దీన్‌గారు మాట్లాడారు. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమానికి కేటాయింపులు ప్రస్తుత సంవత్స రంలోనే రూ. 49 కోట్ల నుంచి వచ్చే సంవత్సరానికి రూ. 69కోట్లకు పెంచడం జరిగింది. స్కాలర్‌షిప్స్ కోసం రూ. 10కోట్లు, ఇతర అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ పథకాల కోసం రూ. 10 కోట్లు పెంచడం వల్ల కేటా యింపులు పెరిగాయి. అలాగే వెల్ఫేర్‌కు కూడా పెంచాం . నేను ఇంతకు ముందే చెప్పాను. మనకున్న బట్టను వేస్ట్ గాకుండా జాగ్రత్తగా కట్ చేసుకోవాలి. అలాగే మనకున్న డబ్బును పంచేటపుడు జాగ్రత్తగా వ్యవహ రించవలసి వుంటుంది. అందరికీ తృప్తి కలిగిందని నేను చెప్పను. ఇంకా కేటాయించవలసిన మాట నిజమే. కేటాయింపులు చేయడానికి ఆస్కారముంటే చేసే వాళ్లమే . During the course of the year, మిత్రులు ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ తీసుకొచ్చినపుడు వారిని కాదనడం, disregard చేయడం కాదు, వెసులుబాటును బట్టి సర్దుబాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః వెంకటరెడ్డిగారూ, సభ్యులు అడిగిన ప్రతి క్లారిఫికేషన్‌కు మంత్రిగారు సమాధానం ఇస్తూ వస్తున్నారు. Let it not be repetition. రిపిటిషన్ లేకుండా కొత్తవేమైనా వుంటే అడగండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) అధ్యక్షా, నేను నిన్న అనేక విషయాలను ప్రస్తావించాను. అయితే మంత్రిగారు వాటికి సరైన పద్ధతుల్లో స్పందించినట్లు కనబడుట లేదు. ప్రధానంగా ఈ రెవెన్యూ ఆదాయాన్ని రాబట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోంది . 2004-05 లో రెవెన్యూ ఆదాయం రూ. 5వేల కోట్లు తగ్గిందని చెప్పాను, అలాగే 2005-06లో కూడా రూ. 6వేల కోట్లు తగ్గింది, నిజమా కాదా అని అడిగాను. ఆదాయం తగ్గింది కాబట్టే సంక్షేమానికి కూడా కోత విధించడమవుతోందనే విషయాన్ని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. ఆదాయం తగ్గినపుడు ఆటోమేటిక్‌గా ఖర్చులు కూడా తగ్గించబడుతాయి. సంక్షేమానికి కోత విధించబడు తుంది. వారే చెప్పారు, బట్ట ఎంత వుంటే అంత కట్ చేసుకోవాలని, పిండి ఎంత వుంటే రొట్టె కూడా అంతే వుంటుందనే పద్ధతిలా వుంది. 2005-06 లో రూ. 7వేల కోట్లు ఖర్చు పెట్టని మాట నిజమేనా? అని స్పెసిఫిక్‌గా అడిగాను, దానికి కూడా మంత్రిగారి నుంచి స్పెసిఫిక్‌గా సమాధానం రాలేదు. క్లారిఫికేషన్స్‌లో మరొక సారి ఆ విషయాన్ని అడగవలసి వచ్చినందుకు బాధపడుతున్నాను. అన్నిటికంటె ప్రధానంగా ఎక్సైజ్ ఆదాయాన్ని, బెల్ట్ షాపుల రూపంలో కావచ్చు, అనేక పద్ధతుల్లో పెంచుకున్న మాట వాస్తవమా అని అడిగాను. దానికి మంత్రి గారి నుంచి సూటిగా సమాధానం వచ్చివుంటే ప్రభుత్వ విధానమేమిటో అర్థం అయ్యేది. అలాగే ఒక సలహా కూడా ఇచ్చాను. కేంద్రం నుంచి ఎక్కువగా పన్నుల వాటాను రాబట్టడానికి ఈ ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఫెడరల్ వ్యవస్థ కోసం తమ ప్రయత్నాన్ని చేస్తే బాగుంటుందని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. దానికొరకు ఏమైనా చేస్తారా?

ప్రాజెక్టులకు సంబంధించి ప్రాంతీయ అసమానతలు పొడచూపని పద్ధతుల్లో జల విధానం పాటిస్తారా? గవర్నర్ ప్రసంగంపై మాట్లాడినపుడు కూడా స్పష్టంగా అడిగాం, దానికి ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు. నేను చేవెళ్ల నుంచే పాద యాత్రను ప్రారంభించాను, అందువల్ల ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి ఈ బడ్జెటులో తప్పనిసరిగా కేటాయింపులు చేస్తామని ఈ నిండుసభలో వాగ్దానం చేశారు. కాని ఈ బడ్జెటులో దానికి సంబంధించి ఎలోకేషన్స్ లేవు. దానికి ఈ బడ్జెటులో నిధులు కేటాయించే విషయాన్ని ఆలోచిస్తారా? తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు, ఈ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు ఈ బడ్జెటులో నిధులు కేటాయిస్తామని . ఎలాగూ ఇచ్చంపల్లి ప్రాజెక్టు వచ్చే పరిస్థితి లేదు, అది అంతర్రాష్ట్ర వివాదంలో వుంది, అయ్యేటట్లు లేదు. తెలంగాణాలో అనేకమైన అసమ్మతి, అసంతృప్తులు వున్నా యనే విషయాన్ని ఈసందర్భంగా తెలియపరుస్తున్నాను. ప్రాణహిత-చేవెళ్లకు సంబంధించి ఈ బడ్జెటులో కేటాయింపులు చేస్తామని ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు కాబట్టే ఆ విషయాన్ని తమరి ద్వారా ఆర్థిక శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ జల విధానానికి సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ సభలో వుండి వుంటే బాగుండేది. ప్రధానంగా రైతాంగం అనేక రక మైన సమస్యలు ఎదుర్కొంటోంది. తెలంగాణాలో రైతులు బావులు, బోర్లు తవ్వుకుని , దీర్ఘకాలిక, స్వల్పకాలిక అప్పుల తీసుకుని అప్పుల పాలైనారు. సహకార రంగం ఈరోజు నిర్వీర్యమైన పరిస్థితిలో వుంది. రైతులు అప్పుల ఊబిలో కూరుకపోయారు. ఇప్పుడు సెక్షన్- 71 క్రింద నోటీసులు ఇచ్చారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయనే సాకుతో సహకార రంగ అధికారులు రైతులకు నోటీసులు ఇచ్చి వారి మీద పడి వాళ్ల దర్వాజాలు, వారికున్న ఆస్తులను జప్తు చేస్తున్న పరిస్థితి వుంది. సహకార రంగంలో వన్ టైము సెటిల్‌మెంటు తీసుకరావడానికి ఆలోచిస్తే మంచిదనే సూచన చేశాను. లేని పక్షంలో రెండు నెలల్లో రైతాంగం తీవ్రమైన ఆందో

ళన చేయవచ్చు . ఇప్పటికైనా ఈ విషయంలో ఆలోచన చేస్తారా? అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వుంటే బాగుండేది.

వ్యవసాయానికి సంబంధించి జయతీఘోష్ చేసిన సిఫారసులను అమలు చేయాలని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. ఈ వ్యవసాయ రంగానికి ఫిగర్స్ అయితే పెరిగాయి గాని పర్సంటేజీ తగ్గింది, 2005-06 లో 3.1 శాతం వుంటే ఇప్పుడు అది 2.85 శాతనికి తగ్గింది, అంటే వ్యవసాయ రంగానికి కేటాయింపులు తగ్గినట్లుగా కనబడుతోంది. విద్యకు సంబంధించి 2005-06లో 10.30 శాతం వుంటే 2006-07లో 9.33 శాతానికి తగ్గింది. ఇది నిజమా కాదా తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే 2006 డిఎస్‌సి వస్తుందని విన్నాం . నిజానికి విద్యా వాలంటీర్ల ద్వారా విద్యా వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. ప్రభుత్వ విద్య అన్నది పూర్తిగా అభాసుపాలవుతున్న పరిస్థితి వుంది. అందువల్ల విద్యపై దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం వుంది. నిన్న కూడా స్పెసిఫిక్‌గా అడిగాం, ఉన్నత విద్యను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదలేసిన పరిస్థితి వుంది. కనీసం మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల ఉంటే బాగుంటుందని స్పెసిఫిక్‌గా చెప్పాం, దీనిపై ప్రభుత్వ వైఖరేమిటో తెలియజేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మ.12.30

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రెవిన్యూ ఆదాయంలో లోటును ఇతర ఖర్చులు తగ్గించడం ద్వారా భర్తీ చేస్తాము. అంటే ఆఫీసు ఎక్స్‌పెండిచర్ , టిఎ, డిఎలు మొదలైనవి. ఎకానమీని జాగ్రత్తగా చూచి ఖర్చులు తగ్గించుకోవడం ద్వారా చేస్తాము. జల విధానం గురించి అడిగారు. జల విధానం త్వరలో ప్రకటన చేస్తాము. The Government is doing its exercise over "Jalavidhanam". త్వరలో సమగ్రమైన జల విధానం గురించి ప్రకటన చేయడం జరుగుతుంది. ఎక్సైజ్ ద్వారా ఆదాయం పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అది కరెక్టు కాదు. ఎక్సైజ్‌కు ఇప్పుడున్న రావలసిన ఆదాయం పక్కదారి పట్టకుండా దానిని ప్రాపర్ ఛానల్ ద్వారా చేయాలని చూస్తున్నాము. ఇది ఆదాయానికి మార్గం కాదు. బెల్టు షాపుల ను పెంచి ఇంకొకటి కాదు. బెటర్ కంట్రోల్ ద్వారా రావలసిన ఆదాయం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, my first question to the Hon'ble Minister for Finance is that will he clarify as to whether he would fulfill the word of assurance given by the Hon'ble Chief Minister that increase in rates of scholarship to the minority students on par with the BC students since the allocation has been increased to Rs. 20.00 crores in the ensuing budget. The hike is only 0.01%. Why I am saying this is that during the course of the reply given by the Chief Minister on the occasion of Motion of Thanks to the His Excellency the Governor's speech in this august House, he has assured that as far as the scholarships to the minority students is concerned that they would be brought on par with the BC students. If the Hon'ble Leader of the House's word is not honoured by the Government itself, will there be any sanctity to this House? It should be honoured under any circumstances. But, it was not done.

Will the Minister for Finance clarify whether the budgetary allocation has been made for the establishment of hostels for minority students in every district? This also was covered in the speech made by the Chief Minister. But, there is no mention about it in the budget.

The Chief Minister has announced during the course of the Winter Session that there will be an increase of Rs.10.00 crores in the budget for the current year. When will it be released? It is on record.

I would urge upon the Minister for Finance to kindly give the details of the minority beneficiaries under various schemes during the current year. Percentage of land which is allotted to the minority community during recent phase one and two is only one percent. Only 4.5% houses have been allotted to the minority community in the entire state. If I am wrong, I may please be corrected.

As everybody knows when Jagirdhar Abolition Act came in, when Inam Abolition Act came in, when Agricultural Ceiling Act came in and Urban Land Ceiling Act came in, it was the minorities who gave lakhs and lakhs of acres of land. But when the time come for the Government to give land to the minority, they give only one percent land to us.

Whether the A.P. Urdu Academy, State Minority Commission and Wakf Board will be constituted? If yes, when will it be done?

Whether the Government extends the deadline beyond 31st March, 2006 to install capacitors and footballs to the agricultural pump sets of the farmers?

Whether nine hours uninterrupted power supply will be given to the farming sector?

Whether the power situation will be improved during summer to different categories of the consumers in the state?

Whether the Government will come out with necessary measures to save the poultry farmers who are facing sever problems due to bird-flue?

Whether the Government will increase the budgetary allocation to the irrigation projects viz. Bhima, Nettampadu, Kalwakurthy, Godavari, Dummugudem, Yellampally etc, being taken-up in Telangana region?

I request the Government to kindly give the details of funds allocated for implementation of INDIRAMMA programme in rural and urban areas, details of houses and house sites allotted to the minorities. Also the details of allocation of Quli Qutub Shahi Urban Development Authority. Is there any increase in it? We have asked for a special package. Funds being given to the QQSUDA are enough only to meet the salaries of the staff. Same is the case with the SETWIN. There should be increase in the funds being allotted to SETWIN also.

About drinking water to the City of Hyderabad twin cities, land acquisition is also done and it should be completed within the time. But, there is no mention about it in the budget. We need water under any circumstances. After, Singur, Manjira, Himayatsagar, Osmansagar and Krishna Phase-I and Phase-II, still we are short of drinking water. Now the Government is thinking of bringing water from Godavari.

What is the status of mono and metro trains for Hyderabad? When will traffic congestion be eased out? What about separate cell for monitoring the implementation of Urdu as the second official language in 12 districts in the state?

I request the Minister for Finance don't given reply for the sake of reply, but please ask your consciousness. What did the Minorities get after the change of Government in the State? Housing 4.5%, land 1%, jobs 0%. BC students will get Rs. 2700/- per head per year while the minority students will get only Rs. 250/-. The

Government has assured to implement 5% reservations to the minorities in the State. Where are we today?

فائنانس منسٹر صاحب نے جو جواب دیا ہے اس تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ اردو میں ایک اچھا محاورہ ہے شہر حیدرآباد میں اس کو کافی لوگ بولتے ہیں۔ 100 گز واروں ایک گز نہ پھاڑوں ۔ اسکے لئے کپڑا تو دیا گیا ۔ سوال یہ ہیکہ جو کپڑا دیا گیا ہے اس کو ٹوہنگے کیا اور پوچھنگیں کیا ۔

మ. 12.40

Mr. Speaker, Sir, I could able to understand a little bit of his speech. When a singer has satisfied the King with his melodious songs, the King used to offer him various kinds of prizes including land, buildings, money etc. At the end, when the Singer has asked the King about his promises, the King told him that when you have satisfied my ears, I too satisfied your ears, hence where is the question of giving him the valuable things. Here, I am not the King.

MR.SPEAKER: I will add something to it. Here we have the Committee on Assurances for implementing the assurances being given by the Government from time to time.

SRI AKBARUDDIN OWAISI: Sir, but we don't have representation in that Committee.

MR.SPEAKER: It will be looked into it.

SRI K. ROSAIAH: Allocation has gone up from Rs. 46.24 crores in the year 2005-06 to Rs. 66.24 crores for the year 2006-07. Under INDIRAMMA programme, every eligible minority family will get a house site and a pucca house. Apart from budgetary increase, I said there are various other programmes for instance, pension. Yesterday, the Government of India has made an announcement that a monthly pension of Rs. 200/- will be given. Actually, earlier, the Hon'ble Chief Minister has decided to give a pension of Rs. 125/-. Now the Government of India, of course the number of squeezed. They are not prepared to give all the eligible persons. We are doing our exercise. It will be a heavy burden. But still, what we want to do, we will make a statement during the course of the discussion on the Demands pertained to the Minority Welfare etc. Sir, again, బి.సి స్కాలర్‌షిప్స్ రేటుతో ఆన్ పార్ ఇస్తామన్నారు, ఏమయ్యిందని గట్టిగా వారు అడగడం జరిగింది. బి.సిలు మన పాపులేషన్‌లో యాభై శాతం వరకూ ఉన్నారని మన అంచనా. నేను మనవి చేసేది ఏమిటంటే, బి.సి. పాపులేషన్ యాభై శాతం ఉన్నారంటే, యాభై శాతం మందికి 95 కోట్ల రూపాయలు, 100 శాతం రెన్యువల్స్ చేయించి, యాభై అయిదు శాతం ఫ్రెష్ అప్లికేషన్స్‌కి ఇస్తున్నాము. పర్ హెడ్ ఇంత వస్తుందని వారు చెప్పారు. మైనారిటీలకు ఇంత వస్తుంది, తక్కువగా ఉంది on par with BCs రావడం లేదని వారి ఆర్గ్యుమెంట్. Government as a whole, చూచినప్పుడు యాభై శాతం వరకు కాన్స్‌టిట్యూట్ అయినటువంటి బి.సిలకు 95 కోట్లు ఇస్తే, దీనికి సంబంధించినంతవరకు 69 కోట్లు ఇస్తే సరిపోతుంది అనే భావన ఉంది. వారి ఆవేదనను కూడా ఫర్ధర్‌గా ఏగ్జామిన్ చేసి, బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ల మీద చర్చ వచ్చినప్పుడు, ఆ చర్చలో ఇంకా వివరణ రావడానికి అవకాశం ఉంటుంది. ప్రీ మెట్రిక్ మైనారిటీ హాస్టల్స్‌ని పైలెట్ బేసిస్ మీద 12 కట్టడానికి 12 ప్రదేశాలను ఎంపిక చేసాము.

తప్పనిసరిగా త్వరలో టేకప్ చేయడం జరగుతుందని మనవి చేస్తున్నాను. తరువాత Establishment of Hostel for Minorities, the Government is committed for it and for this purpose, a provision is also made in the plan outlay. After the finalisation of the action plan, necessary allocations will be made. I will take personal responsibility in this connection.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) : అధ్యక్షా, నేను నిన్న చెప్పాను. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఉంది. ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో ఒక్క మాట కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. కనీసం ఇప్పుడైనా చెప్పండి. హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి మున్సిపాలిటీలు ఉన్నాయి. అక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. యాభై ఏళ్లుగా అక్కడ పేదవాళ్లు ఉంటున్నారు. ఈ మధ్య అక్కడ రోడ్లు వేస్తున్నారు. యాభై గజాల కంటే స్థలం ఎక్కువ ఉండకూడదు, మీరు డబ్బై గజాలలో ఉంటున్నారు, ఎనభై గజాలలో ఉంటున్నారని ఇళ్లు తీయించివేస్తున్నారు. ఈ విధంగా హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి మున్సిపాలిటీ ఏరియాలలో చాలా ఇబ్బంది అవుతుంది. కాబట్టి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్, రెవెన్యూ మినిస్టరు ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేసి, ఈ సమస్యకు పరిష్కారాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. అదే విధంగా గ్రేటర్ హైదరాబాద్ అని పెట్టడం జరిగింది. విశాఖపట్నాన్ని

గ్రేటర్ విశాఖపట్నం చేసారు. మూడు అసెంబ్లీ కాన్స్‌టిట్యుయెన్సీలుంటే ఇంకొక అసెంబ్లీ కాన్స్‌టిట్యుయెన్సీని యాడ్ చేసి గ్రేటర్ విశాఖపట్నం అని చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో పదమూడు నియోజకవర్గాలున్నాయి. చుట్టుప్రక్కల పది మున్సిపాలిటీలున్నాయి. అక్కడ ఎలక్షన్స్ పెట్టడం లేదు. దయచేసి ఎలక్షన్ పెట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మ 12.50

ప్రజా ప్రతినిధులు ఉంటే అక్కడ ఇంతకు ముందు మంచిగా పనులు జరుగుతుండె. ఇప్పుడు పని కాకుండా పోయింది. దానిని గురించి చెప్పాలి. మెట్రో ట్రైన్ విషయంలో నిన్న చిదంబరం గారు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది అని చెప్పి ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. పేపర్లలో చూశాము. చాలా సంతోషం. మెట్రో ట్రైన్ హైదరాబాదుకు ఈ సంవత్సరం కాదు. గత సంవత్సరంలోనే హైదరాబాదు సిటీకి, బెంగుళూరు సిటీకి, అహ్మదాబాద్‌కు, ట్రివేండ్రమ్‌కు, బాంబేకు బడ్జెట్‌లో రు.5 వేల కోట్లు కేటాయించడం జరిగింది. కానీ వేరే రాష్ట్రాలో తీసుకు రావడం జరిగింది. క్యాపిటల్ సిటీ మన దగ్గర తీసుకు రాలేదు. ఎమ్ఎమ్‌టి లు పెట్టారు. దానిలో టెక్నికల్ ఏజెన్సీని అపాయింట్ చేయకుండా వేరే వారిని టెండర్స్ పిలవడం జరిగింది. టెక్నికల్ ఏజెన్సీ లేకుండా మెట్రో ట్రైన్స్ చేయబోతున్నారు అది బాగాలేదు. ఢిల్లీలో 9 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు. అక్కడ ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయింది. నా కాన్స్టిట్యుయన్సీలో కానీ, దిల్‌షుక్‌నగర్ కానీ, మెహిదీపట్నం, ఉప్పల్ గానీ పోవాలంటే అది కష్టం అవుతోంది. హైదరాబాదు సిటీలో ట్రాఫిక్ సమస్యచాలా ఉంది. కాబట్టి మీ ద్వారా మనవి చేసేది ఏమంటే ఢిల్లీలో మాదిరిగా అండర్‌గ్రౌండ్ ట్రైన్‌ల గురించి నేను అడగడం లేదు. కానీ మీరు ఏ విధంగా చేస్తారో తెలియదు కానీ ఏదో విధంగా ఈ సమస్య పరిష్కారం చేస్తే బాగుంటుంది. వైడనింగ్ అని దుకాణాలు కూలగొట్టడం, ఇళ్లు కూలగొట్టడం జరిగింది. ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు వచ్చినందువల్ల రోడ్లు క్రాస్ చేయడానికి పనికి వస్తుంది కానీ వేరే దానికి పనికి రాదు. మెట్రో ట్రైన్స్ ఇమీడియట్‌గా తీసుకు రావాలని మీతో కోరుతున్నాను. హైదరాబాదులో కల్లు దుకాణాలు ఉండేవి. కల్లు గీత కార్మికులు ఉన్నారు. 760 జి.ఓ తీసినందువల్ల గీత కార్మికులు రోడ్ల పాలయ్యి, చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ 760 జిఓ ఎత్తివేయాలి. తెలంగాణా ప్రాంతంలో కల్లు వ్యాపారం ఎక్కువగా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు. గీత కార్మికులు ఆత్మహత్యలకు గురవుతున్నారు. వారికి రక్షణ కల్పించాలి.

అంతే కాకుండా ఈ రోజు పెద్ద పెద్ద బిల్డింగ్స్ వస్తున్నాయి. అటువంటి బిల్డింగ్స్ కన్‌స్ట్రక్ట్ చేసే వారికి మేస్త్రీలకు ఇన్స్యూరెన్స్ లేక ఇబ్బందుల పాలవుతున్నారు. రిక్షా కార్మికులు కానీ, ఆటో కార్మికులు కానీ వీరికి ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయి. వీరికి ఏదైనా ఇన్స్యూరెన్స్ స్కీమ్ పెట్టాలి.

అంతేకాకుండా మైనారిటీల గురించి ఇప్పుడే చెప్పడం జరిగింది. అయిదు శాతం రిజర్వేషన్ పెట్టడం జరిగింది. కానీ అది అమలు కాలేదు. కోర్టులో ఉంది. నేను మనవి చేసేదేమంటే మైనారిటీలకు స్కాలర్‌షిప్స్‌లో డిఫరెన్స్ కనిపిస్తున్నదని అక్బరుద్దీన్ గారు చెప్పారు. అటువంటిది లేకుండా హిందువులైనా, ముస్లిమ్స్ అయినా, క్రిస్టియన్స్ అయినా, బిసిలైనా, ఎస్‌సి లైనా హైదరాబాదు సిటీలో బతకాలంటే కష్టమైన పని. అందుకని ఒక్కొక్కరికి ఒక్కో స్కాలర్‌షిప్ అని కాకుండా అందరికీ సరిసమానంగా స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. మొన్న పంజగుట్ట సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ జేమ్స్ దివాకర్ అని రాత్రి పూట హైదరాబాద్ సెంట్రల్‌లో జి.ఎస్. గుప్త అనే ఆయన విథవుట్ పర్మిషన్ కన్స్‌ట్రక్షన్ చేస్తే తరువాత పర్మిషన్ ఎట్లా వచ్చిందో ఏమో తెలియదు గాని, ఆవిషయాలలోకి పోను గాని అక్కడ 12 గంటల తరువాత బార్ షాప్ ఓపెన్ పెడితే దానిని క్లోజ్

చెయ్యమని చెప్పి వస్తుంటే ఒక మోటర్ సైకిల్ అతనిని యాక్సిడెంట్ చేస్తే, అతని తలకు బాగా గాయాలు అయ్యాయి. ముఖ్యమంత్రి గారు, మేము కూడా యశోద హాస్పిటల్‌కి వెళ్లాము. యాక్సిడెంట్ జరగగానే, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ని నిమ్స్‌కి తీసుకు వెళ్లారు. అక్కడ C.T. Scan మిషన్ లేదని వాపసు పంపితే అతనిని యశోద హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగింది. ఆ సమయంలోనే యశోద హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి ఉంటే ఇన్స్‌పెక్టర్ బ్రతికి బయట పడేవాడేమో! నేను మనవి చేసేదేమిటంటే, ఇటువంటి విషయాల పైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఒక ఇన్స్పక్టర్‌కి ట్రీట్‌మెంట్ లేకపోతే సామాన్యులకు ఏ విధంగా ఉంటుందో ఆలోచన చెయ్యండి. గాంధి హాస్పిటల్ కూడా అలాగే ఉంది. కార్పొరేట్ హాస్పిటల్స్ విషయం వచ్చినప్పుడు చనిపోయిన మనిషిని బ్రతికించాలంటే అయిదారు రోజులైనా వెంటిలేటర్స్ పెట్టి రోజుకి ఇరవై అయిదు వేలు తీసుకుంటున్నారు. నాకు బాగా అనుభవం ఉంది. ఒక ఆస్పత్రి పేరు చెబితే బాగుండదు కాని ఒకతనికి బ్రెయిన్ హెమరేజ్ వచ్చినప్పుడు అతనిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేస్తే రెండు లక్షల యాభై వేలు కట్టారు. అక్కడ అతనిని రక్షించలేకపోయారు. చనిపోయిన వ్యక్తికి ఇంకా లక్షా డెబ్బై వేలరూపాయలు కట్టాలి, దానిని కట్టలేదని కట్టేంతవరకు డెడ్ బాడీ ఇవ్వము అని చెప్పారు. అటువంటి పరిస్థితులు కార్పొరేట్ హాస్పటల్స్‌లో ఉన్నాయి. ఎవరైనా ప్రాణానికి ప్రాముఖ్యం ఇస్తారు. చిన్న వ్యక్తి అయిన, బీద వ్యక్తి అయిన ఇల్లు అమ్ముకునైనా తాను బ్రతకాలని ప్రయత్నం చేస్తారు. అటువంటి వ్యక్తులకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఏ విధంగా ఉంటుందో ఆలోచించండి. ఒక చట్టం తీసుకొచ్చి తద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్‌ను కంట్రోల్ చెయ్యండి. స్టెంట్స్ విషయంలో కూడా మితిమీరిన ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల అరవై వేలు, కొన్ని చోట్ల లక్ష రూపాయలు, కొన్ని చోట్ల ఇరవై వేలు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీనివల్ల చాలా ఇబ్బంది అవుతుంది. కార్పొరేట్ స్కూల్స్, కాలేజీల గురించి చెప్పాను. దాని మీద కూడా చర్య తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

హైదరాబాదులో ప్రాపర్టీ టాక్స్ గతంలో అంటే 2004-05 కంటే ముందు మున్సిపల్ కార్పొరేషన్స్‌కి ఇరవై కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయిస్తున్నారు. ప్రొఫెషనల్ టాక్స్ యాభై కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. అటువంటిది, 2004-05, 2005 - 06 లో వీటిని చిన్న చూపు చూడడం జరిగింది. రోశయ్య గారికి రిప్రజెంట్ చేసాను. మున్సిపల్ కార్పొరేషన్‌కి ఇచ్చే టాక్సులు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

కృష్ణా జలాల గురించి గాని గోదావరి జలాల గురించి గాని పర్మినెంట్ సొల్యూషన్ ఉండాలి. తెలంగాణా ప్రాంతానికి గాని ఆంధ్ర ప్రాంతానికి గాని, రాయలసీమ ప్రాంతానికి గాని ఒక్కో ఎక్స్‌పర్ట్ రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీరును పెట్టినట్లయితే మూడు ప్రాంతాలకు కృష్ణా వాటర్, గోదావరి వాటర్ ఎవరి వాటా ఎంత, ఏ ప్రాంతానికి ఎంత వాటా రావాలో నిర్ణయిస్తారు. ఆ కమిటీలో దానికి ఛైర్మన్ గా మన రాష్ట్రానికి సంబంధం ఉన్న వ్యక్తి కాకుండా నార్త్ ఇండియన్‌ను సెంట్రల్ వాటర్ కమీషన్ నుండి రిటైర్డ్ అయిన సి.ఇని పెట్టినట్లయితే ఆ ముగ్గురూ argue చేస్తారు. సెంట్రల్ వాటర్ కమీషన్ ఆర్గ్యుమెంట్ విని ఏ డెసిషన్ తీసుకుంటారో దానికి కట్టుబడి ఉంటారని మనవి చేస్తున్నాను. రోజురోజుకు ప్రాంతీయ తగాదాలు వస్తున్నాయి. దాని పైన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

వస్త్ర వ్యాపారం గురించి. చిన్న వారైనా పెద్ద వారైనా వస్త్ర వ్యాపారం చేసుకుంటున్నారు. దాని పైన వారికి ఇతర రాష్ట్రాలలో వ్యాట్ లేదు. మన రాష్ట్రంలోనే పెట్టడం జరిగింది. వ్యాట్ సెంట్రల్ గవర్నమెంట్ అమలు చేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా వేరే రాష్ట్రాలలో ఏ విధంగా అయితే పెట్టకుండా ఉన్నారో అలాగే మనకు కూడా అమలు చెయ్యాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ జనార్ధన రెడ్డి గారు నిన్న మాట్లాడినప్పుడు కూడా ఇవన్నీ ప్రస్తావన చేసారు. డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి కొన్ని మేజర్ ఇష్యూస్, పాలసీస్ ఉన్నాయి. వాటర్‌కి సంబంధించి జంట నగరాల దాహార్తి తీర్చాలనే దానిలో అందరి అభిప్రాయం ఒక్కటే. కృష్ణా జలాల ద్వారా ఫేజ్.2 కాకుండా, ఫేజ్.3 కావాలా, లేదా గోదవరా! అన్న దాని మీద ఎక్స్‌పర్ట్స్‌ను వేసి స్టడీ చేసి చేయించాలి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: హైదరాబాద్ అని కాకుండా నేను రాష్ట్రం మొత్తం గురించి అడిగాను.

శ్రీ కె. రోశయ్య: ఇరిగేషన్‌కి సంబంధించి కొన్ని విషయాలు చెప్పారు. ఇరిగేషన్ పద్దుల పైన రేపు లక్ష్మయ్య గారు చెబుతారు. యాక్చువల్‌గా సార్, as a Finance Minister అన్ని డిపార్ట్‌మెంటుల మీద పాసింగ్ రిమార్క్స్‌గా చెప్పగలను గాని డీటెయిల్డ్‌గా చెప్పగలిగేది కాదు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంతవరకు హైదరాబాదును గ్రేటర్ హైద్రాబాదు అని, 12 అసెంబ్లీ సిగ్మెంట్స్ ఉన్న దానిని ఒకటి చేస్తున్నారు కాబట్టి విశాఖపట్నంలో మూడు ఉన్నా, గ్రేటర్ విశాఖపట్నం అని పేరు పెట్టారు అని అన్నారు. దీని వల్ల ఇటీవల కేంద్రప్రభుత్వం పెద్ద పెద్ద మహానగరాలకు కొంత సహాయం చేసే ప్రోగ్రాం మొదలుపెట్టారు. ఆ ప్రోగ్రాం పాపులేషన్‌వైజ్ చేస్తున్నారు. మన రాష్ట్రానికి ఏది ప్రయోజనకరంగా ఉంటుంది, లాభదాయకంగా ఉంటుంది అన్నదాని మీద నేను మున్సిపల్ మినిస్టర్ రంగారావు గారికి సభ నుండి మనవి చేస్తున్నాను. జనార్ధన రెడ్డి గారిని, ఇతర సిటీ ఎం.ఎల్.ఏలను పిలిచి, వారి సలహాలను తీసుకొని రాష్ట్రానికి మనం ఇంకా గ్రేటర్ హైదరాబాద్ అంటే ప్రోగ్రెస్ ఉంటుందా, లాభదాయకంగా ఉంటుందా అన్నది ఆలోచన చెయ్యండి. దీనికి సెంట్రల్ గ్రాంట్స్ వస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ వల్ల ఉపయోగంగా ఉంటుందా అనేది సిటీ ఎం.ఎల్.ఏలతో డిస్కస్ చెయ్యండి. మెట్రో రైల్వేకి సంబంధించినంతవరకూ ముఖ్యమంత్రి గారు ఆఖరి క్షణంలో వారి జోక్యం వల్ల దానిని ఇంక్లూడ్ చేసి బడ్జెట్‌లో నిన్న ప్రసంగంలో చిదంబరం గారు చెప్పారు. మన రాష్ట్రం తరపున చిదంబరం గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2005-06 లోనే ఈ ప్రోగ్రామ్ ఉంది అని అన్నారు. అది ఎట్లా మిస్ అయ్యిందో నాకు తెలియదు.
మ 1.00

తప్పకుండా ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారి చొరవతో యిన్‌క్లూడ్ చేసినట్లుగా వారు చెప్పారు కాబట్టి తప్పకుండా We will take maximum advantage of it. హాస్పిటల్స్ గురించి కూడా ఒక మాట చెప్పాలి. హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ అటానమస్ బాడీ. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు సంబంధించి 2006-07 సంవత్సరంలో ఆ రెండింటికి రు. 18 కోట్లు హై కాస్ట్ ఎక్విప్‌మెంట్ కోసం ఏర్పాటు చేశాము. కార్పొరేట్ హాస్పిటల్స్‌ను కంట్రోల్ చేయడం కోసం 2002లో చట్టం వచ్చింది. కానీ సంబంధిత రూల్స్ యింతవరకు ఫ్రేమ్ కాలేదు. We are at it. అతి త్వరలో ఆ రూల్స్‌ను ఫ్రేమ్ చేసి కార్పొరేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్‌ను మౌలికంగా కొంత కంట్రోల్ చేయడం జరుగుతుంది. కంట్రోల్ చేయడం అంటే వాటి గ్రోత్ ను అరికట్టడం కాదు. రెగ్యులర్‌గా నడవడం కోసం కావలసిన రీతిలో చట్టం చేశారు. చట్టానికి అనుగుణంగా నిబంధనలను త్వరలో జారీ చేయిస్తాము. నిన్న నిమ్స్‌కు వారు పేషెంట్‌ను తీసుకువెడితే ఎక్విప్‌మెంట్ లేదని బయటకు పంపినట్లుగా చెప్పారు. I am sorry. నిమ్స్‌లో హై కాస్ట్ ఎక్విప్‌మెంట్ ను యిన్‌స్టాల్ చేయడం కోసం రెండు, మూడు రకాలుగా ఆలోచిస్తున్నాము. త్వరలో అదనపు సౌకర్యాలు కలుగబోతున్నాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: నేను C.T. Scan గురించి అడిగాను. గీత కార్మికులు ఆకలి చావులకు గురియగుచున్నారు. ఆ విషయం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: డిమాండ్స్ సందర్భంగా చెబుతారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, హైదరాబాదు సిటీకి సంబంధించి, రాష్ట్ర జనాభాలో 15 శాతం హైదరాబాదు సిటీలో నివశిస్తున్నారు. బడ్జెట్‌లో హైదరాబాదు సిటీకి ఎంత కేటాయించారో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదులో వున్న జనాభానే కాకుండా యింకా వస్తూ, పోతూ వుంటారు. వ్యవసాయ కూలీలు పనులు లేక పెద్ద ఎత్తున హైదరాబాదుకు వలస వస్తున్నారు. హైదరాబాదులో 2500 పైచిలుకు మురికివాడలు వున్నాయి. 2004-05, 2005-06 సంవత్సరం బడ్జెట్‌లో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు రావలసిన బకాయిల విషయం ఏమిటి? ఎందుకు హైదరాబాదు కార్పొరేషన్‌కు ఆ బకాయిలు యివ్వలేదు? అన్నీ కలిపి రెండు సంవత్సరాలలో రు. 180 కోట్లు స్టేట్ గవర్నమెంట్ నుండి మునిసిపల్ కార్పొరేషన్‌కు రావలసి వున్నది. మెట్రో ట్రెయిన్స్ విషయంలో లాస్ట్ మూమెంట్ వరకు ఎందుకు ఆగారు?

వాటర్ వర్క్స్ విషయంలో సబర్బన్ మునిసిపాలిటీస్‌కు సంబంధించి రు. 200 కోట్ల ప్రతిపాదనలు వున్నాయి. వాటి విషయం ఏమిటి? పేరుకు మాత్రమే గ్రేటర్ హైదరాబాదా, లేక నిధులు ఏమయినా యిస్తారా? కృష్ణా థర్డ్ ఫేజ్ విషయం యింతవరకు చెప్పలేదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితిని గురించి చెప్పవలసి వస్తే ముందుగా హైదరాబాదులోని ప్రభుత్వ పాఠశాలలను గురించి చెప్పవలసి వుంటుంది. ఆ విషయం మంత్రిగారు చెప్పాలి. యంసిహెచ్‌లో, వాటర్ వర్క్స్‌లో సిబ్బంది కొరత వుంది. హైదరాబాదును అభివృద్ధి చేయాలని, యింటర్‌నేషనల్ లెవెల్‌లో ప్రాముఖ్యత కల్పించాలని అనుకుంటున్నాము. ప్రాథమిక స్థాయిలో సిబ్బంది లేదు. ట్రాఫిక్ , సంక్షేమ కార్యక్రమాలు, వాటర్ వర్క్స్, నీటి విషయంలో అభివృద్ధి ఎలా జరుగుతుంది? ఈనాడు విద్యుత్తుకు సంబంధించి రు. 195 కోట్లు సబ్సిడీని తగ్గించారు. మరొకవైపు మంత్రిగారు మాట్లాడుతూ ఈనాడు రాష్ట్రంలో మున్నెన్నడూ లేనంత డిమాండ్ విద్యుత్తుకు వుందని అన్నారు. అదే విషయం ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. విద్యుత్తును రైతులు పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారు. పెద్ద ఎత్తున రైతాంగం విద్యుత్తును ఉపయోగిస్తున్నప్పుడు సబ్సిడీని తగ్గించి వారికి ఏవిధంగా న్యాయం చేస్తారో మంత్రిగారు చెప్పాలి. రాష్ట్రంలో మున్నెన్నడూ ఉపయోగించనంత పెద్ద ఎత్తున రికార్డు స్థాయిలో రైతులు విద్యుత్తును ఉపయోగిస్తున్నారని చెబుతూ సబ్సిడీని ఎలా తగ్గించారు? నేను మొన్న ఈమధ్య నల్గొండ వెళ్లాను. విద్యుత్ టైమింగ్స్ సరిగా లేవు. దీనివల్ల కుటుంబాలు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. కొత్తగా వివాహం చేసుకున్న రైతు యువకుడు అర్ధరాత్రి 11 గంటలకు కరెంట్ వస్తుందని బయటకు పోయి తెల్లవారు జామున నాలుగు గంటలకు తిరిగి రావడం జరుగుతోంది. రోజూ రాత్రి 11 గంటలకు పోవడం, తెల్లవారు జామున 4 గంటలకు రావడం . పొలం దగ్గరకు పోతున్నాడో మరెక్కడికి పోతున్నాడో అని భార్యకు అనుమానం . మంత్రిగారు ఈ విషయం ఆలోచన చేయాలి. అదే విధంగా ఈనాడు మద్యపానాన్ని సమర్థించడం జరుగుతోంది. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టినప్పుడు ఆలోచన లేదా? గుజరాత్ అనుభవం కొత్తగా వచ్చిందా? మీకు పాత అనుభవాలు లేవా? ' మద్యపాన నిషేధం ' అనే పదం ఎందుకు పెట్టారు? ఆ పదం పెట్టినప్పుడు మద్యపాన నిషేధ ప్రచారానికి , దశలవారీ యింప్లిమెంటేషన్ కోసం , ప్రజలను చైతన్యవంతులను చేయడం కోసం బడ్జెట్ ప్రొవిజన్ పెడతామని అన్నారు. మద్యపాన నిషేధ డిపార్ట్‌మెంట్ మద్యపాన విస్తరణ డిపార్ట్‌మెంట్‌గా మారుతే మాకు అభ్యంతరం లేదు. మద్యపాన నిషేధ కమిటీ పెట్టడం వల్ల ఉపయోగం లేకుండా పోయింది. ఖాయిలా పడిన పరిశ్రమల విషయంలో గతంలో చర్చ జరిగింది. ఖాయిలా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్‌లో ఎలకేషన్ లేదు. ఈ విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. ' వ్యాట్ ' గురించి మంత్రిగారు చెప్పారు. గాంధీ గారిని గురించి, గుజరాత్ గురించి చెప్పి ఉప్పు మీద నాలుగు శాతం పన్ను వేస్తున్నారు. గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ వారు, బ్రిటిష్ వారు ఉప్పు మీద ట్యాక్స్ వేస్తే దండి సత్యాగ్రహం చేశారు. దండియాత్ర జరిగి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మన ముఖ్యమంత్రిగారు దండి యాత్రకు వెళ్లి వచ్చారు. ఉప్పు పైన వేసిన 4 శాతం ట్యాక్స్ తగ్గించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. డ్వాక్రా మహిళలు తయారు చేసే వస్త్రాల మీద వ్యాట్ ట్యాక్స్ వేశారు. కొత్త జీవో తెచ్చారు. దానిపై సమ్మె జరుగుతోంది. డ్వాక్రా మహిళలు తయారు చేసే వస్త్రాలను వ్యాట్ పరిధి నుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను. బిసి స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి గత రెండుసంవత్సరాలుగా బకాయిలు వున్నాయి. ఆ బకాయిలను చెల్లిస్తారా, లేదా? ఆ విషయం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. మీరు యిచ్చంపల్లి ప్రాజెక్టును చేపడతారా, లేదా? ప్రభుత్వం స్టాండ్ ఏమిటి? యిచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలి. తెలంగాణా ప్రజలు ఎదురు చూస్తున్న పెద్ద ప్రాజెక్టు యిది. కేంద్రంలో యన్‌డిఏ ప్రభుత్వం వున్నప్పుడు, ఇక్కడ అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను, తెలంగాణా నీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. తెలంగాణా ప్రాజెక్టులను ఏమాత్రం పట్టించుకోలేదు. మేము తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షంగా వుండి

కూడా వారికి వ్యతిరేకంగా ఉద్యమం చేశాము. మీరైనా ఆ ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదులో రేషన్ కార్డులను యివ్వడం కోసం డిపియల్ సెంటర్స్‌ను కొన్నింటిని మొదలుపెట్టారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో 7 సెంటర్స్ పెట్టవలసి వుండగా 5 మాత్రమే పెట్టారు. మిగతావి పెట్టడానికి డబ్బు లేదని చెబుతున్నారు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు డబ్బు యివ్వకపోవడం వాస్తవం . డిపియల్ సెంటర్స్ ఒక బస్తీలో యిస్తే, మరొక బస్తీలో యివ్వడంలేదు. ఇది అన్యాయం . ఈనాడు బడ్జెట్‌లో ఎక్కడ చూసినా రాజీవ్, ఇందిరాగాంధీ పేర్లే కనబడుతున్నాయి.

మ.1.10

నేను ఈ సందర్భంగా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మీరు రాజీవ్‌గాంధీ పేరుతో, ఇందిరా గాంధీ పేరుతో ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. ఆ పథకాల పేర్లన్నీ రోశయ్యగారు గాని, ముఖ్యమంత్రిగారు కాని చెప్పగల్గుతారా? నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఆ పథకాల పేర్లన్నీ చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్స్ అడిగేటప్పుడు ఓవరాల్‌గా గవర్నమెంట్ పాలసీ గురించి అడిగితే బాగుంటుంది. కాని అందరి మినిస్టర్స్ సంబంధించి అడిగి, దీనిని క్వశ్చన్ అవర్‌గా మారిస్తే, it will be very difficult for the Finance Minister to reply. అందుకొరకు బ్రాడ్‌గా పాలసీ మీద మాట్లాడండి. రేపటి నుండి డిమాండ్స్ మీద చర్చ ఉంటుంది, అందులో మీకు వివరణ వస్తుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెం ప్రాజెక్టుకు రాజీవ్ సాగర్ అని నామకరణ చేసి, గౌ.ముఖ్యమంత్రిగారు డిసెంబరు 31, 2005 వ తేదీన శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో రాజీవ్ సాగర్ ప్రాజెక్టుకు ఎంత కేటాయించారు? దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : ఇరిగేషన్ డిమాండ్స్ మీద వెంకటేశ్వర్లుగారు అడిగితే, పొన్నాల లక్ష్మయ్యగారు చెప్పడానికి వీలుంటుంది. Readily I do not have the information.

కిషన్‌రెడ్డిగారు రెండు మూడు మాటలు చెప్పారు. మద్యపాన నిషేధాన్ని వెంటనే అమలు చేస్తామని మేము అనలేదు. లేదా గుజరాత్ టైప్‌లో చేస్తున్నామని అంత కంటే చెప్పలేదు. నేను చెప్పింది ఒక్కటే అంచలంచెలుగా ప్రజల్లో ప్రచారం చేసి, మద్యపాన నిషేధం లక్ష్యానికి చేరకోవడానికి ప్రయత్నం చేస్తామని అన్నాము. ఆ ప్రయత్నంలో లోపం లేదు. ఆ ప్రయతాన్ని విరమించలేదు. ఆ ప్రయత్నం సాగిస్తున్నాము. నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నాం. తాగుడు మంచిది కాదని మీరూ చెపుతూరు, మేము చెపుతాము. కాని మార్పు వచ్చినపుడే మద్యపాన నిషేధాన్ని పెట్టగలము గాని, మార్పు లేకుండానే as it is గా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మనకు మనం మోసం చేసుకోవడం మంచిది కాదు. ఇకపోతే వైట్‌కార్డ్స్ గురించి అడిగారు. ఏప్రిల్ చివరినాటికల్లా తప్పనిసరిగా ఆ కార్యక్రమం పూర్తవుతుంది.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు భారతదేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఇంత రైతు రంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి

బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాము. అయితే అదే సందర్భంగా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. కొత్తగా పవర్ జనరేషన్ చేసేందుకుగాను బడ్జెట్‌లో ఎక్కువగా నిధులు కేటాయించలేదు. దాని గురించి క్లారిఫై చేయాలి. రాష్ట్రంలో 52 శాతం మహిళలు ఉన్నారు. కాబట్టి మహిళలకు ప్రత్యేకంగా కొత్తగా డిగ్రీ కళాశాలల్ని ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉందా? భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో 13657 చెరువులు, కుంటలు ఉన్నాయి. కాబట్టి వాటి నిర్వహణ కొరకు తెలంగాణ ట్యాంక్స్ డెవలప్‌మెంట్ బోర్డును ఏమైనా ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? దాదాపుగా ఒకటి కాదు, రెండు సంవత్సరాలు కాదు, 28 సంవత్సరాలుగా మా కడుపులు ఎండబెట్టుకుని, మా పొలాల్ని ఎండబెట్టుకుని మంజీర జలాల్ని సింగూరు ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌కు తాగునీటి కొరకు తరలిస్తున్నాము. కాబట్టి హైదరాబాద్‌కు ఇతరత్రా తాగునీటి ఇచ్చి, మంజీరా జలాల్ని పూర్తిగా మా జిల్లాకు ఎప్పటిలోగా తరలిస్తారు ?

శ్రీ ఇ.రాజేందర్ (కమలాపూర్) : అధ్యక్షా, 610 జి.ఓ. దాదాపు 21 సంవత్సరాల తర్వాత ఆచరణకు నోచుకోబోతున్నట్లుగా చెపుతున్నారు. మంత్రివర్గం ఆమోదించింది కాబట్టి ఎప్పటిలోగా ఆ జి.ఓ.ను అమలు చేస్తారు? రెండవది, మీకు తెలుసు తెలంగాణ ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వెనుకబడిన ప్రాంతం. దాని మీద చర్చ కూడా జరిగింది. రెండు యూనివర్సిటీలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఓరల్‌గా అన్నారు. కాబట్టి వాటిని ఎప్పటిలోగా ఇస్తారు? మూడవది, ఈనాడు పౌల్ట్రీ ఇండస్ట్రీ లాస్‌లో పడిపోయింది. మంత్రి రోశయ్యగారు కాని, ముఖ్యమంత్రి గాని ఈ ఇండస్ట్రీకు ఇప్పుడు ఎంతగా మోరల్ సపోర్టు ఇస్తున్నారో మీకు తెలుసు. నెలకు 20,30 లక్షల రూ.ల నష్టాన్ని రైతులు భరించవలసి వస్తోంది. ఈనాడు మొత్తం ఇండస్ట్రీ కొలాప్స్ అయి, రైతులు కళ్లనీరు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. కాబట్టి ఈ ఇండస్ట్రీకి మోరల్‌గా గానే కాకుండా, ఆర్థికపరమైన మద్ధతు ఇచ్చే ఆస్కారం ఉందా? నాలుగవది, తెలంగాణ ప్రాంతంలో అనేక మంది నిరుద్యోగులు ఉన్నారు. ఉద్యోగాలు లేక వారు సంఘ విద్రోహకశక్తులుగా, నక్సలైట్లుగా మారుతున్నారని మనమే చెప్పుకుంటున్నాము. అలాంటి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాజీవ్ యువశక్తి ప్రోగ్రామ్ తెచ్చారు. అయితే ఈ పథకానికి గత సంవత్సరం 600 కోట్ల రూ.లు కేటాయించారు కాని, ఆ పథకం failure అయిందని, ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ కావడం లేదని కేటాయింపులు తగ్గించారు. కాని రూల్స్ మాత్రం అలాగే ఉంచారు. ఈ పథకం ఇంకా మరింతగా ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ కావాలంటే, కేటాయింపులు పెంచాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక స్కాలర్‌షిప్పుల విషయానికి వస్తే, ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాము. అయితే బి.సి., ఇ.బి.సి. వర్గాలకు చెందిన పిల్లల్లో కూడా చాలా మంది చదువుకోకపోవడం వల్ల ఈ అనర్థాలన్నీ వస్తున్నాయి. చదువుకోకపోవడం వల్ల వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడలేకపోతున్నారు. దీనికి అంకెలు చెప్పవలసిన అవసరం లేదు. విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది, కాని దానికి తగినట్లుగా నిధుల కేటాయింపు లేదు. డెవల్యూషన్ ఆఫ్ మనీ అనే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. 10, 20 కోట్ల రూ.లు పెంచామని కాకుండా, అవసరాలకు తగినట్లుగా హాస్టల్‌లో చదువుకునే ప్రతి బి.సి., ఇ.బి.సి. విద్యార్థికి స్కాలర్‌షిప్‌తోపాటు, ప్యాకెట్ మనీ మరియు మెస్ ఛార్జీలు తప్పకుండా చెల్లించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

చివరగా, పోలవరం విషయానికి వస్తే, గిరిజనుల ఆస్థి కేవలం అడవి తల్లి మాత్రమే. వారికి ఇతరత్రా ఆస్థులుండవు. వారికి పూర్తి compensation ఇవ్వలేము. నేను ఒక ప్రాంతానికి వ్యతిరేకం కాదు, ఒక ప్రాంతమే అభివృద్ధి చెందాలని అనుకునేవాడిని కాదు. పోలవరం ప్రాజెక్టు వల్ల 2 లక్షల మంది గిరిజనులు రోడ్డున పడటమే కాకుండా, అనేక వందల ఎకరాల భూమి ముంపుకు గురవుతుంది. కాబట్టి పోలవరానికి ప్రత్యామ్నాయంగా మరో ప్రణాళిక ఏదైనా చేపట్టి, దానికి కేటాయించిన రూ.1570 కోట్లు వేరే పథకాలకు డైవర్ట్ చేస్తారా?

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు) : సార్ నేను కొన్ని సజేషన్స్ మాత్రమే గవర్నమెంట్‌కు చేయదలచుకున్నాను. గత ప్రభుత్వ హయాంలో కొన్ని డిపార్టుమెంట్లు కంట్రాక్టు పద్ధతిలో ఎంప్లాయిస్‌ను తీసుకున్నాయి. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత కూడా వారు కంటిన్యూ చేయబడుతున్నారు. వారికి జీతాలు అన్నీ ఇస్తున్నారు, కాని వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం లేదు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ ప్రతి దానికి కొర్రీ వేస్తున్నందు వల్ల మేము ఏమి చేయలేకపోతున్నామని చాలా డిపార్టుమెంట్లు చెపుతున్నాయి. రెగ్యులరైజ్ చేయడం వల్ల అడిషనల్‌గా ఫైనాన్షియల్ బర్డన్ ఉండదు. కాబట్టి ఒక పాలసీగా వారి సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేస్తారా లేదా?

రెండవది అధ్యక్షా, అంగన్‌వాడీ వర్కర్స్‌కు సంబంధించి ఈ గవర్నమెంట్‌కు బాగా తెలుసు వారి కష్టాలు, వారి బాధలు. ఎందుకంటే వారి ఉద్యమంలో వీరు కూడా పార్టిసిపేట్ చేశారు. ఆ రోజున ప్రామిస్ చేశారు వాళ్లకు వేతనాలు పెంచుతామని. అయితే, రూ.200 లు పెంచి, మూడు గంటలు అదనంగా వారితో పని చేయించుకుంటున్నారు. వేరే రాష్ట్రాల్లో అదనంగా పని చేయించుకుంటున్న దానికి అదనపు వేతనాలు చెల్లిస్తున్నారు. మన దగ్గర ఆ విధానం లేదు. కాబట్టి అదనపు పనికి గాను అదనపు వేతనం ఇచ్చే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారా అని అడుగుతున్నాను.

ఇందాకే జనార్దనరెడ్డిగారు చెప్పారు అన్ని రాష్ట్రాలు అసంఘటిత కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. దీని వల్ల ప్రభుత్వం మీద పెద్దగా బర్డన్ ఉండదు. ఆ విధంగా చేసినట్లయితే వారికి సాంఘిక భద్రత ఉంటుంది. ఆ విధానం మన రాష్ట్రంలో లేదు. కాబట్టి అసంఘటిత కార్మికుల సంక్షేమానికి గాను లేబర్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన బడ్జెట్ అలొకేషన్స్ పెంచడం ద్వారా వెల్ఫేర్ స్కీమ్స్ అమలు చేస్తారా లేదా?

అదే విధంగా చాలా మండలాల్లో జూనియర్ కాలేజీలు లేవు. మీరు ప్రయివేట్ వాళ్లకు ఇస్తామంటున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పెట్టడానికి వారు ముందుకు రావడం లేదు. ఎక్కడయితే లాభసాటిగా ఉంటుందో ముఖ్యంగా అర్బన్ ఏరియాల్లో పెడుతున్నారు. కాబట్టి ఎక్కడయితే వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో, అక్కడ గవర్నమెంట్ తరఫున జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తారా?

చాలా చోట్ల 15, 20 సంవత్సరాల నుండి పార్ట్ టైమ్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. కాలేజీల్లో రిటైర్ అయిన వారు వెళ్లిపోతున్నారు, ఖాళీలు ఏర్పడుతున్నాయి కాని, ఈ పార్ట్ టైమ్ లెక్చరర్లను పర్మినెంట్ చేయడం లేదు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ దీనికి కూడా కొర్రీ పెడుతోంది. విద్యాశాఖకు కేటాయించిన నిధుల్ని వాడుకుని, ఫిల్ అప్ చేయడానికి కూడా ఫైనాన్స్ డిపార్టుమెంట్ కొర్రీ వేస్తోంది. కాబట్టి విద్యాశాఖకు కేటాయించిన

నిధులతో వీరిని రిక్రూట్ చేసుకోవడానికి పర్మిషన్ ఇస్తారా లేదా? కొత్త ప్రాంతాల్లో కాలేజీలు పెడతారా లేదా తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మైనార్టీ వెల్ఫేర్ విషయానికి సంబంధించి గౌ. ఆర్థిక శాఖ మంత్రిగారు గత సంవత్సరపు బడ్జెట్ సందర్భంగా ఇదే సమాధానం చెప్పారు, Revised Estimates అప్పుడు నేను చూస్తాను అన్నారు.
మ.1.20

చేసింది ఏమీ లేదు. నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను అధ్యక్షా. పోయిన సంవత్సరం ఆర్థిక శాఖా మంత్రి గారు మైనారిటీ ఎలొకేషన్సుకు సంబంధించి ఇదే సభలో చెప్పారు, రికార్డ్సు ఉన్నాయి, పరిశీలిస్తామన్నారు. కాని పరిశీలించలేదు. ఇప్పుడూ అదే మాట చెబుతున్నారు. మరి దానికి విలువ ఉందా? బడ్జెటు పెంచలేదు. టోటల్ క్వాంటమ్ ఆఫ్ బడ్జెట్‌తో పోల్చుకున్నపుడు ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చుకున్నపుడు మీరు ఇప్పుడు పెంచింది పెరుగుదల కాదు. దయచేసి వాల్యూబుల్ ప్రాపర్టీస్ ఉన్నాయి. వెల్ఫేర్‌కి ఇవ్వకపోయినా ఫరవాలేదు. వక్ఫ్ ప్రాపర్టీస్‌ను కాపాడటం మీ బాధ్యత. టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేయడానికి డబ్బు లేదు. మెయింటెనెన్సుకు డబ్బులు ఇవ్వండి. మసీదులకు ఇవ్వడానికి 2 సంవత్సరాలు అయిపోయింది. కొత్తగా శాంక్షన్సు ఇవ్వడం లేదు. మైనారిటీ వెల్ఫేర్‌ని నెగ్లెక్టు చేస్తున్నారు. దయచేసి, మైనారిటీ వెల్ఫేర్‌కు ఎలొకేషన్సును పెంచండి. మీ గౌరవం నిలబెట్టుకోండి.

ఖర్చు కూడా లేనిది చెబుతాను. రిజర్వేషన్సు అమలు చేయలేకపోయారు. కోర్టులు అడ్డం పెట్టాయనుకోండి. గ్రూప్ వన్ సర్వీసులలో రిక్రూట్‌మెంటు జరుగుతోంది. ఇందిరా గాంధీ గారు చెప్పిన 15 పాయింట్ ప్రోగ్రాములో కూడా రిక్రూట్‌మెంటు ఉంటే మైనారిటీ మెంబరు ఉండాలి. సర్వీస్ కమిషనులో ఒక ఖాళీ ఉంది. మేము అడుగుతున్నాం. మీ వాడినే వేసుకోండి. అధైనా చేయండి. ఎపిపిఎస్‌సిలో మైనారిటీ మెంబరును వేస్తారా లేదా? మైనారిటీ కమిషన్ కానిస్టిట్యూట్ చేస్తారా లేదా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మరల మనవి చేస్తున్నాను. అన్నిటికీ నేను జవాబు చెప్పగలిగే పరిస్థితి ఉండదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో మైనారిటీ మెంబరు గురించి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తప్పకుండా తీసుకువెడతాను. ఫిలప్ చేసేటప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు, ఫలానా మనిషిని వేయమని వారు చెప్పలేదు. ఒక మైనారిటీ మెంబరు ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి గారికి కమ్యూనికేట్ చేస్తాను. మైనారిటీ వెల్ఫేర్ గురించి ఎష్యూర్ చేశారన్నారు. ఎష్యూర్ చేసిన మాటకి అనుగుణంగానే during the course of year ఒకటి రెండు సందర్భాలలో అదనపు తోడ్పాటు ఇవ్వడం జరిగింది.

అంగన్‌వాడీకి సంబంధించి, గత సంవత్సరం రూ.200 పెంచాము. సంవత్సరం సంవత్సరం పెంచాలనే ఉంది. అంగన్‌వాడీ వర్కర్సు పట్ల వారికి ఉన్నటువంటి ప్రేమే మాకు కూడా ఉంది. తక్కువ ఇస్తున్నారు అనే భావన తోనే ఆర్థిక భారం ఉన్నప్పటికీ రూ.200 పెంచాము. ఇంకా పెంచాలని ఉన్నప్పటికీ మిగిలిన ప్రయారిటీస్‌ని కూడా ఆలోచించుకోవాలి. మనసు ఉదారంగానే ఉంది. తక్కువ లేదు. ఉండాల్సిన చోట డబ్బు తక్కువ ఉంది. ఎక్స్‌ట్రా పని చేసిన వారికి ఎక్స్‌ట్రా కొంత ఇవ్వవచ్చని అన్నారు. That has to be examined.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్) : అధ్యక్షా, ప్రభుత్వం పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు చేపట్టింది. ప్రాజెక్టుల కింద భూసేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది. భూమితోబాటు రైతులు పంటలను కూడా పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ముఖ్యంగా హార్టీకల్చర్ పెట్టుకున్న రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారు. నష్ట పరిహారాన్ని 1992లో నిర్ణయించడం జరిగింది. 14 సంవత్సరాలు అయింది. మరి ఈ రోజున ప్రస్తుతం ఉన్న ఖర్చు ఏ విధంగా ఒక తోట పెంపకానికి గాని, చెట్టుకు గాని ఖర్చు ఎంత అవుతోంది? దీనిని గుర్తించి, నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా?

విద్యుత్ గురించి. మహబూబ్‌నగర్ వెనుకబడిన జిల్లా. రైతులు అధికంగా బోర్ల మీద ఆధారపడి ఉన్నారు. ఈ నెలాఖరుకు పంటలు చేతికి వచ్చే అవకాశం ఉంది. రైతుకు 7 గంటలు కరెంటు ఉన్నా ఎండలకు వాడిపోతున్నాయి. రైతులు ఆందోళన చెందుతున్నారు. నేను కోరేది, అవసరం ఉన్న చోట ఒకటి రెండు గంటలు ఎక్కువగా ఇచ్చే ఆలోచన చేస్తుందా ప్రభుత్వం?

అధ్యక్షా, ఉన్నత విద్య గురించి. కొత్తగా గవర్నమెంటు కాలేజీలు ముఖ్యంగా విమెన్ జూనియర్ కాలేజీలు గాని, డిగ్రీ కాలేజీలు గాని ప్రభుత్వం ఇచ్చే ఆలోచనలో ఉందా?

అధ్యక్షా, చేనేత రంగం నష్టాలలో కూరుకుపోయింది. గత ఎన్నో సంవత్సరాలు నిర్లక్ష్యం చేయబడిన కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చేనేత రంగం పైన 4 శాతం వ్యాట్ వెయ్యడం జరిగింది. ఆ వ్యాట్‌ను తీసివేసే అవకాశం ఉందా? పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి ) : అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. నక్సల్స్ సమస్యను ప్రభుత్వం శాంతిభద్రతల సమస్యగా కాకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యగా చూస్తామని చెప్పారు. గవర్నరు ప్రసంగంలో చూశాము, ఇప్పుడు రోశయ్య గారి ప్రసంగం చూశాము. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలను ఏ విధంగా డెవలప్ చేస్తారు? ఎందుకు నక్సలైట్లు ఉండాల్సి వచ్చింది? చాలా మంది చనిపోతున్నారు. వీరికి స్పెషల్ ప్యాకేజీ ఉందా? గతంలో మా జిల్లా మంత్రి గారు ప్రకటించారు. కోట్లాది రూపాయలు ఎక్కడికి పోయాయి? ఏ విధంగా దీనిని పరిష్కరిస్తారు? స్పెషల్ ప్యాకేజీ ఉంటే ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయాలి.

جناب سید احمد پاشاہ قادری (Mr. Syed Ahmed Pasha Quadri) ۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کو کم سے کم 100 کروڑ روپئے جاری کئے جائیں۔ حیدرآباد کو گریٹر حیدرآباد بنانے کیلئے کہا جارہا ہے' اس کو فوری ختم کر دیا جائے۔ البتہ شہر حیدرآباد کو اے۔ون سٹی بنایا جائے ۔ اس کیلئے ایک ریزولیشن پاس کر کے دہلی بھیجا جائے ۔ ایم۔ایل۔ایز کو حلقہ کی ترقی دینے کیلئے 50 لاکھ روپئے دینے کا وعدہ کیا گیا لیکن اب تک صرف 25 لاکھ روپئے جاری کئے گئے باقی 25 لاکھ روپئے جاری نہیں ہوئے ۔ ایم۔ایل۔ایز حلقہ کی ترقی کیلئے کم سے کم 2 کروڑ روپئے جاری کئے جائیں ۔ شہر حیدرآباد کے ایک ایک کونسلر حلقہ کیلئے 40 لاکھ روپئے جاری کئے جاتے ہیں یہ کوئی خیرات نہیں دی جارہی ہے۔ 25 لاکھ روپئے 12 لاکھ روپئے جاری کرنا غلط طریقہ ہے۔ اس تعلق سے میں نے فائنانس منسٹر صاحب کو ایک لیٹر بھی لکھا تھا۔ موسم گرما آرہا ہے بورویلوں کی درستگی کیلئے فوری بجٹ دیا جائے ۔ شمس آباد میں جو انٹر نیشنل ایر پورٹ بنایا جارہا ہے اسمیں جامعہ نظامیہ یونیورسٹی کی 200 ایکڑ زمین ایر پورٹ میں چلی گئی ہے ۔ حکومت کو چاہیئے کہ اس کا معاوضہ فوری جامعہ نظامیہ کو دیا جائے ۔

శ్రీ నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : అధ్యక్షా, హైదరాబాదు సిటీలో రేషను కార్డులు ఇస్తున్నారు. తెల్ల కార్డులను రూ.24 వేలు సంవత్సర ఆదాయం ఉంటే ఇవ్వడం లేదు. హైదరాబాదులో రోజు కూలీ చేసుకునే వారికి రోజుకి రూ.80 నుంచి 100 వరకూ అడ్డా మీద వారికి వస్తోంది. వారికి ఇన్‌కం వస్తోంది అని వారికి రేషను కార్డు ఇవ్వడం లేదు. కాబట్టి ఈ సీలింగును రూ.3600 చేయాలని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. హైదరాబాదు సిటీకి స్పెషల్ కన్సెషన్ ఇవ్వాలి. తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. ముఖ్యమంత్రి గారున్నారు. ఆలోచించమని కోరుతున్నాను.

అదే విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎత్తి వేస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో కాంగ్రెసు పార్టీ పెట్టారు. 2 సంవత్సరాలు అయింది గాని, ఇంతవరకూ ఎత్తివేయలేదు.

మ . 1 . 30

అది ఎప్పుడు ఎత్తివేస్తారో చెప్పాలని కోరుతున్నాను . లేబర్ డిపార్ట్‌మెంట్ గురించి ప్రస్తుతం బడ్జెట్‌లో రాలేదు . ఇది అన్యాయం . లక్షలాది మంది కార్మికులను రాష్ట్రంలో విస్మరించి రాష్ట్రం పరిపాలించే పరిస్థితి ఇంకా రాలేదు . లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కార్మికులకు న్యాయం చేయడానికి, అలాగే ఎడ్యుకేషన్ లో ప్రతి 100 కాలేజ్‌లకు ఒక యూనివర్సిటీ ఇస్తామని అన్నారు . తెలంగాణా ఇప్పటికే అన్యాయం అయింది . ఎన్ని యూనివర్సిటీలు తెలంగాణాకు ఇస్తారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఇ ప్రతాప రెడ్డి (ఆత్మకూరు) ః అధ్యక్షా, మన ప్రభుత్వం జల యజ్ఞం పేరు మీద ప్రాజెక్టులు కట్టాలని చూస్తున్నది . కానీ 20 సంవత్సరాల క్రితం ప్రాజెక్టుల క్రింద భూమి కోల్పోయి నిర్వాసితులైన వారికి ఇంకా డబ్బు రాలేదు . వారు కోర్టుకు వెళ్లి ప్రభుత్వ ఆస్థులపై డిక్రీ తెచ్చారు . గవర్నమెంట్ వారికి ఈ బడ్జెట్‌లో ఎంత ప్రొవిజన్ పెట్టారు ? ఎప్పటిలోపల ఈ డబ్బు పే చేస్తారు ? ఫర్దర్‌గా కోర్టుకు పోకుండా వెంటనే ఏమన్నా స్టేట్‌మెంట్ చేస్తారా ? The first charge will be on the Consolidated Fund. వెలుగోడు ప్రాజెక్టు తీసుకుంటే రు . 20 కోట్లు రైతులకు రావాలి . వారు చాలా కష్టాలలో వున్నారు పిల్లల పెండ్లిండ్లు, చదువులు చెప్పించుకోడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు . శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్ మీ ఏరియాలో కూడా ఇంకా చాలామందికి రాలేదు . ప్రభుత్వం గత 20 సంవత్సరాల నాడు భూములు కోల్పోయిన వారికి పెద్దమనసుతో కాంపెన్సేషన్ ఇవ్వాలి . వారికి వడ్డీ కలుపుకుంటే రు . 75, 76 వేల కంటె మించి రావడంలేదు .

మిస్టర్ స్పీకర్ ః నష్ట పరిహారం చెల్లించాలి అని చెబుతున్నారు .

శ్రీమతి వి సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) ః అధ్యక్షా, గ్రామాలలో చెరువులు, కుంటలలో నీళ్లు ఎండిపోవడం వలన దోభీలు బట్టలు ఉతకడం కష్టం అవుతున్నది . ఇందిరమ్మ గ్రామాలలో అనేక కార్యక్రమాలు చేస్తునారు కాబట్టి ఈ దోభీఘాట్లను నిర్మించేట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వదృష్టికి తస్తున్నాను . నిన్న మాట్లాడుతూ చెప్పారు ఖండసారి యూనిట్లకు 4 శాతం పన్ను వేస్తున్నారు . దీనివలన రైతులకు పరోక్షంగా నష్టం జరుగుతుంది కాబట్టి దీనిపై వ్యాట్‌ను తీసివేసే చర్యలు తీసుకుంటారా ? నర్సాపూర్‌లో రెండు ఉర్దూ మీడియం కాలేజ్‌లు ఉన్నాయి . రాష్ట్రం మొత్తం మీద

రెండు ఉర్దూ కాలేజ్‌లు ఉంటే 99 లో ఇచ్చినా ఇంతవరకు లెక్చరర్ పోస్టులు ఇవ్వలేదు . దానికి ఫైనాన్స్ క్లియరెన్స్ ఈ సారయినా ఇస్తే లెక్చరర్లను అపాయింట్ చేసుకోడానికి అవకాశం ఉంటుంది . ప్రభుత్వం రైతులకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నది . కరంటు సప్లయిలో కొంత శ్రద్ధ వహించాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . అధికారులు సరైన సప్లయి ఇవ్వకపోవడం వలన రైతుల పంటలకు నష్టం జరిగే పరిస్థితి ఉంది . 7 గంటలు కరంటు నిరంతరాయంగా సప్లయి చేయాలి . రాత్రిపూట కాకుండా ఉదయం వేళలలో ఇస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఎందుకంటే రాత్రిపూట కరంటు ఇవ్వడం వలన పగలు, వైరుధ్యాలు ఉన్నవారిని హత్యచేస్తున్నారు . మా నర్సాపూర్‌లో ఈ వారంలో రెండు మర్డర్లు జరిగాయి . ఒకరు కరంటు షాక్‌తో చనిపోయారు . అందువలన కరంటు సప్లయి విషయంలో శ్రద్ధ వహించాలని కోరుతున్నాను .

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల ) ః సార్, నేను అరగంట నుండి చేయి ఎత్తి ఉన్నాను . నాకు ఎందుకు ఆవ్వడంలేదో వేరే విషయం . నేను ఉపన్యాసం ఇవ్వడంలేదు . క్లారిఫికేషన్‌కు, అవసరం లేకుండా ఎప్పుడూ మాట్లాడలేదు . చేయి ఎత్తినపుడు సీనియర్ సభ్యులను గౌరవించండి .

MR.SPEAKER: Let me clarify. With no disrespect to you, it could have been an oversight. But there is nothing to ignore you or for that matter any other member.

SRI GADE VENKAT REDDY: Thank you very much Sir for giving me an opportunity to speak. నేను మనవి చేసుకునేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వృద్ధ కళాకారులు చాలామంది వున్నారు . వారి జీవితాలు చాలా దుర్భరమైన పరిస్థితిలో వున్నాయి . దానిననుసరించి ముఖ్యమంత్రిగారు పోయిన బడ్జెట్‌లో ఈ వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇస్తామని ప్రకటించారు . చాలా సంతోషమైన విషయం కానీ ఇంతవరకు ఇవ్వలేదు అనే వాదన వస్తున్నది . దీనిని తొలగించవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి పైన, ఫైనాన్స్ మినిస్టరుగారిపైన ఉన్నందున బడ్జెట్ స్పీచ్‌లో దీని విషయం ఆలోచించాలని కోరుతున్నాను . రెండవది కేంద్రప్రభుత్వం రు . 200 లు వృద్ధాప్య పింఛనులకు, రు . 400 వితంతు పించనులకు ఇస్తున్నారు . ఇందిరమ్మ పథకంలో వారు ఇచ్చిన డైరెక్షన్స్ ప్రకారం సాలుకు రు . 1800 లోపల ఆదాయం ఉండాలని ఉందని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . I think nobody will get. That is why I have already represented it to the Hon'ble Chief Minister and had a discussion with the District Collectors. They said very clearly that they received instructions. I had also discussed the matter with the Special Secretary to Chief Minister, Dr.P.Subramaniyam. ఆయన ఏమన్నారు, జివోలో ఒరిజినల్‌గా ఉన్న మాట వాస్తవం . Then we have to get it clarified. We have to give instructions to the concerned Departments. దీనికి క్లారిఫికేషన్ కావాలని అడుగుతున్నాను . మూడవది రాష్ట్రంలో వృద్ధాప్య పింఛనులు పి . వి నరసింహా రావుగారి టైంలో రు . 30 ఉన్న దానిని 1993లో రు . 75 లకు చేశాము . అవి రావడంలేదని అంటున్నారు . మనం ఇందిరమ్మ పథకంలో రు . 125 వృద్ధాప్య పింఛనుగా ఇస్తున్నాము . రు . 200 ఇవ్వడానికి వీలుంటుందా అనే విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది . దీనిని చెప్పాలి . వృద్ధాప్య పింఛను రు . 400 కేంద్రప్రభుత్వం ఇచ్చిన గ్రాంటుకు సడలింపు చేసి ఇందిరమ్మ గ్రామాలలో డబ్బులు ఇస్తున్నాము కాబట్టి వారికి పెంచాలని నా భావన . These are the three points which I would like to bring to the notice of the Hon'ble Chief Minister.

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించి ఇంతవరకు కోర్టు తీర్పు ఉందని చెప్పారు . కోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం సర్దుబాటు చేయాలి తప్ప లేకపోతే వీలులేదు . చేస్తాము . ఈ సంవత్సరం బడ్జెట్‌లో ల్యాండ్ ఎక్విజిషన్‌కు సుమారు రు . 500 కోట్లు పెట్టాము . అవసరమైతే దానినుండి సర్దుబాటు చేస్తాము . కోర్టు తీర్పు ప్రకారం అదనంగా ఉంటే సర్దుతాము . గాదె వెంకట రెడ్డిగారు వృద్ధ కళాకారుల గురించి చెప్పారు . పాత బకాయలు రు . 4 కోట్ల 17 లక్షలు ఉంటే ఈ గవర్నమెంట్ వచ్చిన కొద్దిరోజుకే వృద్ధ కళాకారులకు ఇవ్వాల్సిన బకాయిలు 2004 లో రిలీజ్ చేశాము . ఈ సంవత్సరం ఇస్తున్నాము . కళాకారుడు రాలేని పరిస్థితిలో ఉన్నా కన్సిడర్ చేస్తాము . విడో పెన్షన్ల గురించి ఎనామలీస్ ఉంది . We will look into it and we will try to sort it out. అరుణగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు ఇద్దరు సోదరీమణులు ఒక మాట చెప్పారు . పవర్‌మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నవారికి వ్యవసాయాన్ని బట్టి ఇంకా రెండుగంటలు ఇస్తే మంచిది అన్నారు . ఇదివరలో ముఖ్యమంత్రిగారు చెప్పారు . మొన్న కూడా పవర్ పైన ప్రత్యేకమైన డిస్కషన్ జరిగింది . ఎండిపోయిన బావులు వర్షాల వలన నీళ్లు వచ్చాయి . ఇదివరకు పనిచేయని మోటార్లు పనిచేస్తున్నాయి . వీటి అన్నింటికీ కావాలంటే 167 . 5 మిలియన్ల వరకు లోడ్ పెరుగుతుంది . దానిని సర్దుబాటు చేసుకోవాలి . అయినా, ఎక్కడయినా పంట ఎండిపోయి, రైతు నష్టపోయే ప్రమాదం ఉంటే ఎస్ . ఇ దానిని ప్రత్యేకంగా చూచి సర్దుబాటు చేసి మిగిలిన వారికి కొంత అవసరాలలో కోత విధించి స్టాగర్‌గా రైతులకు ప్రయారిటీ ఇవ్వాలని చెప్పారు . 7 గంటల ఉచిత కరంటు ప్రభుత్వం కమిట్‌మెంట్ . దానిని పూర్తిగా చేస్తాము .

మ.1.40

ఇక అదనంగా ఇవ్వడమనేది, అది కమిట్‌మెంట్ కాదు. ఆ ప్రాంతంలో వున్న కన్‌వీనియన్స్ ప్రకారం చూడమని చెప్పాము. రెండోది ఏమిటంటే, రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌కు సంబంధించినంత వరకూ మన రాష్ట్రంలో ప్రస్తుతం అమలు జరుగుతున్నది ' ది బెస్ట్ ఇన్ ది క ంట్రీ ' . వాటిలో పండ్ల తోటలకు సంబంధించి ఇదివరలో వున్న లోపాలను గురించి చర్చించి రివైజ్ చేసి జి.ఒ.ను ఇవ్వడం జరిగింది. పండ్లతోటలలో కొన్ని రకాలైన వాటికి ఇదివరకు జి.ఒ.లో లేవు. అందుచేత వాటిని గురించి చర్చించి జి.ఒ.ను ఇవ్వడం జరిగింది, జి.ఒ. జారీ కాకపోయినట్లయితే ఇప్పుడు జారీ చేస్తాము, దానిని ఆమోదించడం జరిగింది. కాని ఒకటి. పండ్ల తోటల పేరుతో సోమశేఖర కమిషన్ కథ అందరికీ గుర్తుండే వుంటుంది, అందువల్ల కొంచం జాగ్రత్తగా వుండవలసిన అవసరం వుంది. లేనట్లయితే కొంచం ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది.

అదే విధంగా నోముల నర్సింహయ్య గారు, ఇంకా ఒకరిద్దరు సభ్యులు మెన్షన్ చేసారు, హాండ్‌లూమ్స్ మీద ' వ్యాట్ ' వేస్తున్నారని. కాని మన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఏమిటంటే, 'హాండ్‌లూమ్స్ మీద ' వ్యాట్ ' లేదు. కాని అదర్‌దాన్ హాండ్‌లూమ్స్, పవర్‌లూమ్స్ నుంచి వస్తున్నాయి. హాండ్‌లూమ్స్ బట్టలకు కొంత వరకూ ఎంబ్రాయిడరీ చేయడం, అలంకారాలు చేయడం, స్టిచ్ చేయడం వంటివి చేస్తుంటే కొందరు అధికారులు వాటి మీద టాక్స్ వేయడానికి ప్రయత్నిస్తున్నారు. హాండ్‌లూమ్స్‌కూ, పవర్‌లూమ్స్‌కూ వున్న తేడాను మనం స్ట్రెయిట్ అవే చెప్పగలిగేది కాదు. కాని ఆఫీసర్స్, ఇది ఎక్కడ నుంచి వస్తున్నది, అక్కడ హాండ్‌లూమ్ వుందా లేదా అనేది వెరిఫై చేస్తున్నారు.

అయినా దానిని కొంచం వెరిఫికేషన్ చేసి క్రింది అధికారులకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ వారు సర్క్యులర్లు ఇవ్వడం జరిగింది. 1-4-2006 నుంచి దేశం మొత్తం మీద టెక్స్‌టైల్స్‌ను కూడా వ్యాట్ లోకి తీసుకొస్తే మన రాష్ట్రం కూడా అందులో భాగమవుతుంది కాబట్టి మనం చేసేదేమీ లేదు. హాండ్‌లూమ్స్ వీవర్స్‌ను కాని, ట్రేడర్స్‌ను కాని హెరాస్ చేయవద్దని అధికారులకు మిత్రులు, కమర్షియల్ టాక్స్ మినిస్టర్ రామకృష్ణ గారు ఆదేశాలు ఇస్తారు.

వైట్ కార్డులు పొందేందుకు వుండాల్సిన ఆదాయ పరిమితిని ఇంకా పెంచాలని మిత్రులు కొంత మంది చెప్పారు. నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు కాని, ఇప్పుడున్న వైట్ కార్డ్ హోల్డర్స్ మొత్తం సంఖ్య తీసుకుని, పెర్ ఫామిలీ 5 గురు చొప్పున లెక్క వేసుకుంటే ఈ రాష్ట్ర జనాభా దాటిపోతుంది. నాకు కాని, ముఖ్యమంత్రి గారికి కాని మినహాయింపు లేదు. అందరికీ కార్డులున్నాయి. దీంట్లో జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం వుంది. అర్హులైన వారికి కార్డులు ఇవ్వకుండా వుండాలనేది మన ఉద్దేశ్యం కాదు. అర్హులైన పేద వారికి ప్రతి ఒక్కరికీ వైట్ కార్డ్ ఇచ్చి తీరాలి. కొన్ని చోట్ల కార్డుల పంపిణీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని మిత్రులు కిషన్ రెడ్డి గారు చెప్పారు. ఏప్రిల్ లోపల పూర్తి చేయమని చెప్పాము.

హైదరాబాదులో ప్రత్యేకమైన పరిస్థితి వున్నా కూడా మినహాయింపు ఇవ్వడం చట్టంలో సాధ్యం కాదు. ఇక్కడ ఒక రకమైన ఆదాయం, మరొక చోట మరొక రకమైన ఆదాయాన్ని పెట్టడం సాధ్యం కాదు. అర్హులైన వారికి వైట్ కార్డులు ఇప్పిద్దాము. కాని కట్టలకు కట్టలు వైట్ కార్డులు డీలర్ల దగ్గర చేరుతూ వుంటే అది మంచిది కాదు, అట్లా కాకుండా మీరూ జాగ్రత్త పడాలి, మేమూ జాగ్రత్త పడాలి. లేనట్లయితే రాష్ట్ర జనాభాకు మించి వైట్ కార్డ్‌హోల్డర్స్ తయారవుతూ వుంటే, దానిని ఏమనాలో అర్థం చేసుకోవాలి.

తరువాత, అన్‌ఆర్గనైజ్డ్ లేబర్ గురించి గఫూర్ గారూ, జనార్ధన రెడ్డి గారూ చెప్పారు. వారికి ఇన్‌సూరెన్స్ పెట్టమని చెప్పారు. ఒక మంచి స్కీమ్ ఎవాల్వ్ చేయమని చెప్పారు. ఇక్కడ కార్మిక నాయకులు జనార్ధన రెడ్డి గారూ, నాయని నర్సింహారెడ్డి గారూ, గఫూర్ గారూ వున్నారు. దానిని గురించి వారు కార్మిక శాఖ మంత్రి వినోద్ గారితో కూర్చుని మాట్లాడితే బాగుంటుంది. ఉదాహరణకు హెల్త్ ఇన్‌సూరెన్స్ స్కీమ్ గురించి ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. హెల్త్ ఇన్‌సూరెన్స్ పెట్టాలని మేము డీప్‌గా స్టడీ చేస్తున్నాము. అస్సాం రాష్ట్రంలో వున్నప్పటికీ, అది చిక్కులలో వుంది. కేరళ రాష్ట్రంలో వున్న దానిని గురించి కూడా స్టడీ చేస్తున్నాము, మొన్న కూడా దాని గురించి మాట్లాడాము. హెల్త్ ఇన్‌సూరెన్స్‌ను అమలు చేయాలని మేము గట్టిగా ఆలోచిస్తున్నప్పటికీ కూడా అందులో పెర్‌ఫెక్షన్ రావడం లేదు.

అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వున్న వేజ్ వర్కర్స్‌కు సంబంధించిన సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వారు కార్మిక శాఖా మంత్రి వినోద్ గారితో మాట్లాడినట్లయితే, బాగుంటుంది, మీ సలహాలూ, సూచనలూ తీసుకోమని చెబుతాను.

మరొక మాట, కొత్త యూనివర్సిటీల ఏర్పాటు గురించి చెప్పారు. 100 కళాశాలలకు ఒక యూనివర్సిటీ వుంటే మంచిది, ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్ పెరుగుతాయి. కాని, అంతమాత్రం చేత వున్న కళాశాలలను 100 చేత భాగించి, అన్ని యూనివర్సిటీలనూ ఏర్పాటు చేసెయ్యడం సాధ్యమయ్యే పని కాదు. ఈ సంవత్సరం 3 యూనివర్సిటీలను ప్రారంభిస్తున్నాము. నాకు గుర్తున్నంత వరకూ కూడా ఒక ఆర్థిక

సంవత్సరంలో 3 యూనివర్సిటీలను ఎప్పుడూ ప్రారంభించలేదు. కాని 3 రీజియన్లకూ 3 యూనివర్సిటీలను ఈ సంవత్సరం ఏర్పాటు చేసుకుంటున్నాము. వచ్చే సంవత్సరం నాటికి అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలను తీసుకుందాము.

తరువాత కండసారి మీద వ్యాట్ లేకుండా చూడాలని సోదరి మాట్లాడుతూ చెప్పారు. మామూలుగా ఖాదీ మీద లేదు, హాండ్‌లూమ్స్ మీద లేదు. ఈ కండసారికి సంబంధించి జాతీయ స్థాయిలో ఒక ఎంపవర్డ్ కమిటీ వుంది, దానికి చైర్మన్ హసిందాస్ గుప్తా. ఆ కమిటి మొన్న 17వ తారీఖునే మీట్ కావలసి వుంది. మొన్న ఆర్థిక మంత్రి చిదంబరం గారు తన ప్రసంగంలో ఈ ఎంపవర్డ్ కమిటీ మీట్ అయి డెసిషన్స్ తీసుకోవాలని చెప్పారు. ఇక ఉర్దూ పోస్టులు ఖాళీగా వున్నాయి, వాటిని భర్తీ చేయాలని చెప్పారు, మైనారిటీ వెల్ఫేర్ మినిస్టర్ గారు నోట్ చేసుకుని చూస్తారు.

( ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః చాలా వివరంగా చర్చ జరిగింది. This is not the end of Budget Session. It has just started. ఇంకా రేపటి నుంచి డిమాండ్స్ వుంటాయి, అప్పుడు కూడా మీరు మాట్లాడవచ్చు. On each and every demand you can speak.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 2nd March, 2006.

(The House adjourned at 1.47 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 2nd March, 2006)